వైదిక ధర్మసంజీవినీ గ్రంథమాల. 2.

భారతీసాంప్రదాయము

శృంగగిరి శ్రీవిరూపాక్ష శ్రీవిద్యాశంకర పదమూలేశ
ప్రకాశిత



జగద్గురు
శ్రీకల్యాణానంద భారతీ
మహంతాచార్యస్వామి
వారిచే
విరచితము.



ప్రకాశకుడు:
శ్రీ పరిమి నారాయణ శర్మ
శ్రీ పీఠ కార్యదర్శి, తెనాలి.
1929
మూల్యము ౧—౮—౦
టైటిల్ పేజి లలితా ముద్రాక్షరశాలయందు ముద్రితము.

వైదిక ధర్మసంజీవినీ గ్రంథమాల. 2.

భారతీసాంప్రదాయము

శృంగగిరి శ్రీవిరూపాక్ష శ్రీవిద్యాశంకర పదమావేశ

ప్రకాశిత



జగద్గురు

శ్రీకల్యాణానంద భారతీ

మహంతాచార్యస్వామి

వారిచే

విరచితము.



ప్రకాశకుడు:

శ్రీ పరిమి నారాయణశర్మ

శ్రీ పీఠకార్యదర్శి, తెనాలి.

1929

మూల్యము ౧—౪—౦

టైటిల్ పేజి లలితా ముద్రాక్షరశాలయందు ముద్రితము.

శ్రీ భారతీసాంప్రదాయము.

"నారాయణ సమారంభాంవిద్యా శంకర మధ్యమాం ।
శ్రీబోధా నందపర్యంతాం వందేగురు పరంపరామ్ ॥"

శ్రుతి స్మృతి సదాచార ప్రమాణ బద్ధులగుఁ జాతుర్వర్ణ్యములవారలకను నాచంద్రతారకమగు గౌరవమునొసంగు విద్యావంశము భారతీ సాంప్రదాయముగావున స్వీయవిద్యావంశమును గుర్తెరుంగదలచిన భారతీయుల కెల్లరకును భారతీసాంప్రదాయ స్వరూపజ్ఞాన మావశ్యకము. అట్టిజ్ఞానమును వైదికధర్మానుయాయులకు సుకరంబుగ గలుగుటకుగాను భారతీసాంప్రదాయ [illegible] నొకింత సంక్షేపంబుగ బ్రదర్శింపు చున్నారము. భారతీసాంప్రదాయము దశవిధ పరమహంస పరివ్రాజకాచార్య సాంప్రదాయములలో [illegible] జేసి యగ్రగణ్యము. దానంజేసి యీసాంప్రదాయము జగద్గురు సాంప్రదాయమను నతిశయముతో నలరారుచున్నయది. ఈసాంప్రదాయము వేదవిహిత ధర్మముయొక్క నిరతిశయఫలమును గమ్యస్థానము నగుటంజేసి వైదికధర్మానుయాయులందఱకును దృష్టిపథముననుండి తీఱవలయును. అందు బ్రాహ్మణులకు నత్యావసరము. ఈసాంప్రదాయము దృష్టిపథముననుండనిచో వైదికధర్మమహాఫలమునుఁ బడయుటకుఁగల నియతకారణత్రయంబున ముఖ్యకారణంబగునాచార్యుడు దూరమగును. ఆచార్యుడు దూరమైన విద్యావంశము దూరమగును. విద్యావంశమునకు దూరమైనచో నిహపరనిశ్శ్రేయసముల మూడిటికి దూరమగుగావున నాచార్య సాంప్రదాయమగు భారతీసాంప్రదాయ జ్ఞానమత్యావసర విషయమని వేఱవచింప నక్కఱలేదు.

భారతీసాంప్రదాయము దశవిధపరమహంస పరివ్రాజకాచార్య సాంప్రదాయములలో నగ్రగణ్యమగుటచే నద్దానితత్త్వమునుఁ గుర్తెరుంగుటకు మున్ముందుఁ బరమహంస పరివ్రాజకాచార్య తత్త్వజ్ఞాన మావశ్యకముగావున నద్దాని నొకింత నిరూపించెదము.

పరిషదనుజ్ఞ:— ఇహజన్మమునఁగాని లేకజన్మాంతరమునఁగాని శ్రుతిస్మృతి

సదాచార సిద్ధంబులగు నిత్యనైమిత్తిక కర్మంబుల నాచరించుటచే దురితక్షయముగాఁ జిత్తశుద్ధిగల్గి సాధన చతుష్టయసంపద నందినపురుషుఁడు బ్రహ్మచర్యము నుండికాని గార్హస్థ్యమునుండికాని లేదా వానప్రస్థమునుండికాని సన్న్యాసమునుఁ జేకొనవలయును. అట్లు సన్న్యాసమునుఁ జేకొనఁదలంచిన పురుషుఁడు పరమహంస పరివ్రాజకాచార్యుఁడగు నొకగురువు నాశ్రయించి యాతనియనుగ్రహము వడసి సన్న్యాసమునుఁ జేకొనుటకుఁ బరిషదనుజ్ఞనుఁ బ్రార్థింపవలయును. సన్న్యాసము సేకొనఁదలచినవానికిఁ బరిషదనుజ్ఞవలని ప్రయోజనమెద్దియన వైరాగ్యవంతులైనను సన్న్యాసమునం దిచ్ఛజనించినను సన్న్యాసమునుఁ జేకొనుటకు శాస్త్రముచే నిషేధింపఁ బడినవారలు సన్న్యాసమునుఁ జేకొనగూడదు. సన్న్యాసమునకు శాస్త్రీయయోగ్యతగల వారలే సన్యసింపవలయును. అట్టియోగ్యత లేనివారలెంతవైరాగ్యవంతులైనను సన్యసింప వీలులేదు. అట్టి యోగ్యతాయోగ్యతా విచారము పరిషదధీనము గావున సన్యసింపదలచిన వారలకుఁ బరిషదనుజ్ఞ యత్యవసరము సన్న్యాసము నిషేధింపఁబడినవారలను శ్రుతిస్మృతులిట్లు నిరూపించుచున్నవి. "అథ షండః పతితోఽంగవికలః స్త్రైణః బధిరోఽర్భకో మూకః పాషండశ్చ క్రీలింగీకుష్టీవైఖానసహరద్విజౌ । భృతకాధ్యాపకశ్శిపివిష్టోఽనగ్నికో నాస్తికో వైరాగ్యసహితోఽప్యేతే సన్న్యాసానర్హాస్సన్న్యస్తాయద్యపిమహావాక్యోపదేశేనాధికారిణః ॥ ఆరూఢపతితాపత్యం కునఖీశ్యావదంతకః । క్షయీతథాంగ వికలో నైవసన్న్యస్తుమర్హతి ॥ సంప్రత్యవసితానాంచమహాపాతకినాంతథా । వ్రాత్యానామభిశస్తానాం సన్న్యాసంనైవకారయేత్ ॥ పతితానాం లక్షణమాహ"—"అసిజీవీ మసిజీవీ దేవలో గ్రామ్యయాజకః ధావకః పాచకశ్చైవ షడేతే పతితాద్విజాః ॥" ఇఁక దశవిధ బ్రాహ్మణులలో దేవమునిద్విజులను మూఁడుతరగతుల వారలకుఁదక్క నితరులకు సన్న్యాసార్హత లేదు. "దేవో మునిర్ద్విజో రాజా వైశ్యః శూద్రో నిషాదకః। పశుర్మ్లేచ్ఛోఽథ చాండాలో విప్రా దశ విధాస్స్మృతాః ॥ అని యత్రిదశవిధ బ్రాహ్మణుల నిరూపించియున్నాఁడు. పరిషదనుజ్ఞయొక్క యావశ్యకతను "యథోక్తాచారిణం భిక్షుంగురుమేకం పరిగ్రహేత్ । యతిబృందైరనుజ్ఞాతో మోక్షాశ్రమము పాశ్రయేత్" "అనుబహ్వృచపరిశిష్ట వాక్యము విధింపుచున్నది. దానంజేసి పరిషదనుజ్ఞవడయనివాని సన్న్యాసము వేషమాత్రమునఁ బర్యవసానమునొంది శిష్టజనపూజ్యతనుఁ బడయనేరదు. గావున

సన్యాసము సేకొనువానికిఁ బరిషదనుజ్ఞ ప్రథమకృత్యముగాఁ దలంచఁబడుచున్నది.

ప్రాయశ్చిత్తము:—పరిషదనుజ్ఞవడసినపిదప కృచ్ఛ్రప్రాయశ్చిత్తము నాచరింప వలయునని "కుర్యాత్కృచ్ఛ్రాణి చత్వారిసన్యసేప్సుర నాశ్రమీ। ఆశ్రమీకృచ్ఛ్రమేకంతు కృత్వాసన్యాసమర్హతి" యనుకాత్యాయ నవాక్యము విధించుచున్నది. పిమ్మట గాయత్రీపురశ్చరణముఁ గావింపవలయు.

అష్టశ్రాద్ధములు:—పిమ్మట "దైవమార్షం తతోదివ్యం మానుష్యం భౌతికం తతః। పిత్ర్యాణాం దివ్యమాతృణా మాత్మనోవృద్ధితత్పరమ్ । అనుస్మృత్యుక్తములగు నష్టశ్రాద్ధముల నాచరింపవలయును.

సావిత్రీ ప్రవేశనాదికము"— శ్రాద్ధముల ముగించిన మరుసటి దినమున వపనముసేసికొని యథావిధి స్నానముసేసి హోమాదిద్రవ్యములను దండాదులను సమకూర్చుకొని దేవాయతనమున నోజల సమీపముననోయుండి సావిత్రీ ప్రవేశన బ్రహ్మాన్వాధాన సాయంతనకృత్యముల ముగించి రాత్రియందు జాగరముసేయవలయును ఏతద్విషయమున శౌనకవిధి యిట్లుఁబరగుచున్నది. "పూర్వేద్యుర్నాందీముఖం కృత్వా బ్రాహ్మణా న్భోజయిత్వా పుణ్యాహం వాచయిత్వా కేశశ్మశ్రులోమనఖానివాపయిత్వా యథావిధి స్నాత్వాహోమాది ద్రవ్యజాత వ్యతిరిక్తం ద్రవ్యం పుత్రాదిభ్యోదత్వాదం డాదీన్సన్నిధాయ దేవాయతనే గ్రామేవా పులినేవారణ్యే వాస్థిత్వా బ్రహ్మాంజలింకృత్వా మానసంజపిత్వా ఉపస్పృశ్య దర్భాంజలిం కృత్వా వేదాదీన్జపిత్వా సక్తుముష్టిం ప్రాశ్యాచమ్య సావిత్రీ ప్రవేశనం కృత్వా పురస్తాదాదిత్యస్యా స్తమయాత్పూర్ణాహుతిం హుత్వాసాయమగ్ని కార్యంకృత్వా గృహ్యోత్తరదేశే దర్భేషుపాత్రాణిసాదయిత్వాగ్ని దక్షిణదేశేదర్భాన్సం స్తీర్యకృష్ణాజినంచాంతర్ధాయ ఏతస్యాం రాత్ర్యాంజాగరంకృత్వేతి" అత్రపూర్ణాహుతావధికారిభేదేనభేదోపివ్యవస్థాపితః బోధాయనేన" తతోస్తమయాత్పూర్వ మాహితాగ్నిశ్చే దాహవనీయే ఏకాగ్నిశ్చేదౌ పాసనాగ్నౌ బ్రహ్మచారీచే ల్లౌకికేఽగ్నౌ విధురశ్చేత్పూర్వోక్తే నవృష్టోదివివిధానేనో త్పాదితేతేగ్నౌ" ఇతి:—

అగ్నిసమారోపణము:—"పిమ్మట బ్రాహ్మీముహూర్తమున లేచియథావిధి స్నానముసేసి ప్రాతరగ్నికార్యమొనర్చి యాహితాగ్నియైనచోఁ ప్రాజాపత్యేష్టిని గాని, ఆగ్నేయేష్టినిగాని, ఏకాగ్నియైనచో నాగ్నేయస్థాలీపాకమునుఁజేసి తదనం

తర మగ్నిసమారోపణము సేయవలయును. ఏతద్విషయమున "ప్రాజాపత్యాం నిరూప్యేష్టిం సర్వవేద సదక్షిణామ్. ఆత్మన్యగ్నీన్సమారోప్య బ్రాహ్మణః ప్రవ జేద్గృహాత్" అని మనువునిర్వచించి యున్నారలు.

జలాశయకృత్యము:—పిమ్మట జలాశయమునకుఁ బోయి పుత్రాదులకు సంతసమునుఁ గలుగఁజేసి సంకల్పముగావించి ప్రైషోచ్చారణా భయదానంబుల గావించి యజ్ఞోపవీతము జలమున హోమముసేసి శిఖార్థమై యుంచఁబడిన కేశముల నూడఁబెరికి జలమునఁ గాని భూమిపైనఁగాని విడచిపెట్టి విష్ణుప్రార్థ నముగావించి జలాశయమునుండి దిగంబరుడై వెలుపలికివచ్చియుత్తరదిశనుఁగూర్చి కొంచెము నడచి తిరుగ వెనుకకుమలి యథాధికారము యథావిధి కటిసూత్ర కౌపీన కాషాయాంబరముల ధరించి దండమును గ్రహింపవలయును. ఏతద్విషయ మైవాక్యములు "సాగ్నికస్తూక్తేన విధినాగ్నిసమారోపం విధాయజలాశయం గచ్ఛేత్ తతఃపుత్రందృష్ట్వాత్వం బ్రహ్మేత్యాదివాక్యత్రయం జపేత్ | తతఆశ్రమాత్సన్యాసం గచ్ఛామీతి సంకల్పయేత్ | తతోఽప్స్వోదకాహుతిద్వయం హుత్వాయజ్ఞోప వీతం విసృజ్యాద్భిః సంస్పృశ్యాప్సుజుహోతి వేదాంతేతి | తతశ్శిఖార్థం రక్షితా న్కేశానుత్పాట్య భూస్స్వాహేతి భూమావప్సువానిక్షిపేత్ | సన్యస్తం మయా సన్యస్తం మయాసన్యస్తం మయేతి త్రిరుక్త్వాభయం సర్వభూతేభ్యః మత్తస్సర్వం ప్రవర్తతే సఖామాగోపాయా జస్సఖాయోసీం ద్రస్యవజ్రోసీత్యనేన మంత్రేణ కృత్వోర్ధ్వం వైణవందండంకౌపీనం పరిగ్రహేదితి:—

సన్యాసస్వరూపము:—సన్యాసమున సర్వమును విడచిసంకల్పపూర్వకముగ ప్రైషోచ్చారణా భయదానముల గావించి శిఖాయజ్ఞోపవీతముల త్యజించి కటి సూత్రకౌపీన కాషాయాంబరముల ధరియించి దండమునుగ్రహించుట నాందీము ఖము మొదలు దండగ్రహణాంత క్రియాకలాపమీ సన్యాసమునకంగరూపము.

గురూపసదము:—పైనఁజెప్పఁబడిన క్రమమున సన్యాసమునుఁజేసి యాత్మ జ్ఞానముకొఱకు గురుసమీపమునకుబో వలయునని "పరీక్ష్యలోకాన్కర్మ చితాన్ బ్రాహ్మణో నిర్వేద మాయాన్నాస్త్యకృతః కృతేన తద్విజ్ఞానార్థం సగురుమేవాభిగచ్ఛేత్స మిత్పాణిశ్శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్॥ అను శ్రుతి శాసింపు చున్నది.

ప్రణవమహావాక్యోపదేశము:— గురువును సమీపించి పాదగ్రహణము సేసి యథావిధి యాతనివలనఁ బ్రణవమహావాక్యోపదేశమునుఁ బడయవలయును.

గురులక్షణము:- "తురీయాతీతావధూతయోర్మహావాక్యోపదేశికారః|పరమహంసస్యాపి" "యను శ్రుతి శాసనమునను సరించి తురీయాతీతునో యవధూతనో పరమహంసనో గురువుగ గ్రహింపవలయును. వీరలలక్షణము మున్ముందువివరింపఁబడును.

దీక్షావిధి:—గురువన్ననో దీక్ష సేసి యథావిధి ప్రణవమహావాక్యోపదేశముగావించి తనశిష్యునకు నామకరణము గావింపవలయును. అట్టినామము తత్త్వంపదార్థముల యైక్యమును బోధింపునదిగానుండవలయునని సాంప్రదాయవిదులు వల్కుచున్నారలు. "తత్త్వంపదార్థయోరైక్యం యత్పదంప్రతిపాదయేత్ తన్నామయతయే కుర్యాద్వాక్యనామ తదిష్యతే" ఇతి. అట్టివిషయమున ఖ్యాతి గాంచిన పూర్వాచార్యుల నామముల నెంతమాత్రమునుంచగూడదు. పిమ్మటగురువు శిష్యునకు నుపనిషదంతర్గతంబులగుఁ బరమహంసధర్మముల నుపదేశింపవలయును.

దీక్షానంతరకృత్యము:— దీక్షనుఁబడసిన పిమ్మట నీతడు పరమహంసపరివ్రాజకనామముచే వ్యవహరింప నర్హతనుఁ బడయును. ఇట్టి పరమహంస పరివ్రాజకుడు వివిదిషువైనచో దీక్షానంతరము గురుసన్నిధియందున పరోక్షాత్మజ్ఞానమునుఁ బొందువఱకు శ్రవణాదికమునుఁ జేసియు, విద్వాంసుడైనచో నచిరకాలములోనఁ గృతకృత్యుడయ్యు గుర్వనుగ్రహమునుఁ బడసియు యోగపట్టాభిషిక్తుడు గావలయును. యోగపట్టవిధి సాంప్రదాయ విదులచే నిట్లునిర్వచింపఁ బడి యున్నది. "అధీతవిద్యః సభ్యశ్చేద్దద్యాద్యోగ పట్టంగురుః। పాదౌమృదా త్రిఃప్రక్షాల్య పాదుకాభ్యాంగృహం వ్రజేత్ ద్విగుణం కటిసూత్రంచ బధ్వావాసోఽవగుంఠ్యచ। ఉచ్చాసనంప్రకల్ప్యైవ విశేత్తత్రాజ్ఞయాగురోః। సభ్యాదిష్టముపన్యస్య వేదాంతేకించిదేవతు। గురుణావిధివన్న్యాసపూర్వం శంఖాభిషేచనం। వాసః మాల్యాదికందత్వా గురుణాయతిభిస్సహ। నమస్కృత్య ప్రపూజ్యాథ స్తోత్రాణిచపఠేత్తథా। వస్త్రంచోపరిసంధార్యబంధుభిర్యతిభిస్సహ। గీతాధ్యాయంవిశ్వరూపం భుంక్త్వారాద్యంతమేవచ। తతోనామప్రకర్తవ్యం గురుణాసర్వసమ్మతం। తీర్థాశ్రమవనారణ్య గిరిపర్వతసాగరాః। సరస్వతీ భారతీ చపురీనామానివైదశ। శ్రీపాదసంజ్ఞయావాచ్యం నామతస్యయథాతథమ్। అద్యారభ్యత్వ యాకార్యం

దీక్షావ్యాఖ్యాదికం సదా । యోగపట్టోపిదాతవ్యః శిష్యేసమ్యక్పరీక్షితే । ఇత్యాజ్ఞాంగురుణాదత్తాం గృహీత్వాశిరసాస్వయమ్। ఉత్థాయచతతస్సమ్యక్కుర్యాత్పాదగ్రహాన్వితమ్ । సదోరకంనమస్కుర్యాద్గురుం జ్యేష్ఠయతీంస్తథా" ఇతి. ఇట్టియోగపట్టాభిషేకమును బొందినమహనీయుడు పరమహంస పరివ్రాజకాచార్యుడనుసార్థకతనుఁ బడయును. ఇట్టిపరమహంస పరివ్రాజకాచార్యునే విద్వత్పర మహంసయనిగూడ బుధులువక్కాణింపుదురు. ఇట్టిపరమహంస పరివ్రాజకాచార్యుడే యితరులకు వ్యాఖ్యానోపదేశములఁ జేయుటకును లెస్సగా శిష్యునిఁ బరిశీలించి యోగపట్టము నిచ్చుటకును అనన్యాచార్యత్వము నొకరికినిచ్చుటకును స్వాతంత్ర్యము గలిగి యుండుటచే నధికారముగలవాడు. తదితర సన్యాసులెంత మాత్రము స్వాములు గారు. శ్రీవిద్యాశంకర భగవత్పాదాచార్యాది మహనీయుల చరిత్రములిచట నిరూపింపఁబడిన సన్యాసవిధికి లక్ష్యములు:— విద్వత్సన్యాసము:— సన్యాసము శాస్త్రదృష్టిననుసరించి వివిదిషా సన్యాసము విద్వత్సన్యాసమని రెండువిధములు. అందువివిదిషాసన్యాసము కుటీచకబహూదక హంసపరమ హంసలను నాలుగువిధములఁ బరగుచున్నది. విద్వత్సన్యాసమన్ననో పరమహంసతురీయాతీతావధూతలను మూడు విధములఁ బరగుచున్నది. అందు వివిదిషాసన్యాసాంతర్గత పరమహంస సన్యాసము వివిదిషాపరమహంస సన్యాసమనియు విద్వత్సన్యాసాంతర్గత పరమహంస సన్యాసము విద్వత్పరమహంస సన్యాసమనియును బుధులచే నెన్నఁబడుచున్నది. దానంజేసిపరమహంస సన్యాసము వివిదిషా విద్వద్భేధముల చేద్వివిధమని తెలియవచ్చెడిని సన్యాసులు వివిదిషావస్థయందుఁ దీవ్రేచ్ఛచే విద్వదవస్థనుఁ బొందగురుసన్నిధి యందు యథావిధిశ్రవణాదికమునుఁజేసి తీఱవలయును. విద్వదవస్థయందు లోకసంగ్రహమునకై వ్యాఖ్యానోపదేశాదికమును యథావిధిచేయుచు సాంప్రదాయము నభివృద్ధిసేయవలయును. విద్వత్సన్యాసులకు శాస్త్రమువిధించు మర్యాదలనొకింత సంక్షేపంబున నిరూపింపఁబడును:-విద్వత్త్వమునుఁ బడసెడి కుటీచకాదుల నుద్దేశించి శ్రుతియిట్లు వక్కాణింపుచున్నది:- "సోయమాదౌతావత్క్రమేణ కుటీచకోబహూదకత్వం ప్రాప్యబహూదకోహం సత్వమనలంబ్యహంసః పరమహంసోభూత్వా స్వరూపానుసంధానేనసర్వ ప్రపంచం విదిత్వాదండకమండలు కటిసూత్రకౌపీనాచ్ఛాదనస్వవిధ్యుక్తక్రియాదికం సర్వమప్సుసన్యస్యేతి ॥ తురీయాతీతావధూతోపనిషత్"

"యదాలం బుద్ధిర్భవేత్తదా కుటీచకో వా బహూదకో వా హంసో వా పరమహంసో వా తత్తన్మంత్ర పూర్వకం కటిసూత్రం కౌపీనం దండం కమండలుం సర్వమప్సు విసృజ్యాథ జాతరూప ధరశ్చరేత్" ఇతిపరమహంస పరివ్రాజకోపనిషత్.

అలంబుద్ధి యనగ్నకృతకృత్యత, అపరోక్షాత్మజ్ఞానము, విద్వదవస్థ యని గ్రహింపునది. అద్దానికి నిదర్శనము యోగపట్టాభిషేకము, యోగపట్టాభిషేకమునుఁ బడసిన తరువాత వివిదిషాచిహ్నంబులగు దండాదుల యథావిధిత్యజించి సాంబరుడై కాని దిగంబరుడై కాని చరింపుచు లోకసంగ్రహమును నిజేచ్ఛచుఁ జేయునది. ఏతద్విషయమై శ్రుతియిట్లు వక్కాణింపుచున్నది. "నతస్యవిద్యతే కార్యం నలింగం వావిపశ్చితః। నిర్మమోనిర్భయశ్శాంతో నిర్ద్వంద్వోవర్ణభోజనః। మునిః కౌపీనవాసాస్స్యాన్నగ్నోవాధ్యానతత్పరః। ఏవంధ్యానపరోయోగీ బ్రహ్మభూయాయకల్పతే" ఇతి నారద పరివ్రాజకోపనిషత్" ఆ తీరుననే "జీర్ణకౌపీనవాసాస్స్యాన్ముండీనగ్నోథవా భవేదితి".

"దండహీనోయతిశ్శీఘ్రం యతిత్వాద్ధీయతేధ్రువమ్" ఇత్యాది వాక్యములచే దండత్యాగము ప్రత్యవాయహేతువుగాఁ దలంచఁబడుచుండ దండత్యాగమునుఁ జేసినవార లుపదేశార్హు లెట్టులగుదురనిన నట్టి నిషేధము విద్వదవస్థనుఁ జెందక నజ్ఞతచే దండత్యాగము సేసెడువాని విషయముగాని వేరొండు కాదనియు నట్లుఁ దలంచుటచే సకల శ్రుతివ్యాకోపము మహాదోషము ఘటిల్లు గావున నట్టియభిప్రాయమునుఁ బ్రాజ్ఞులు దలపెట్టఁగూడదు. విద్వదవస్థనుఁ జెంది దండాదికమునుఁ ద్యజించి లోకసంగ్రహమునకై చరింపు మహాపురుషులనుఁ బరమహంస పరివ్రాజకాచార్యులనియు విద్వత్పరమహంసలనియుఁ దురీయాతీతులనియు నవధూతలనియు బుధులు శాస్త్రదృష్టిచే బహుభంగుల వర్ణింపుచున్నారలు, అవధూతయను మహాపురుషు డొడలెఱుగకయుఁ బ్రపంచమునుఁ దెలియకయు గ్రాహ్యత్యాజ్యాదికమట్లుఁ బడియుండ వలసిన విషయమున నాతఁడు వ్యాఖ్యానోపదేశాదికము నెట్లు జేయఁగలుగుననినచో నయ్యది దురభిప్రాయమనియు నవధూతయొక్క పరిస్థితులనుఁ గూర్చి యవధూతోపనిషద్వాక్యములఁ దిలకించిన యథార్థము దేటపడుననియు నవ్వాని నుదహరింపుచున్నారము:—అథవా కృతకృత్యోఽపి లోకానుగ్రహకామ్యయా శాస్త్రీయేణైవ మార్గేణ వర్తేఽహం మమకా క్షతిః దేవార్చనస్నాన శౌచాదౌ వర్తతాంవపుః తారం

జపతువా క్తతద్వాత్పరత్వామ్నాయమస్తకం విష్ణుంధ్యాయతుధీర్యద్వా బ్రహ్మనందేవిలీయతామ్। సాక్ష్యహంకించిదప్యత్రనకుర్వేనాపికారయే। కృతకృత్యతయాపునరితి॥

ఇట్టి విద్వత్సన్యాసులే సాంప్రదాయ ప్రవర్తకాచార్యులుగ బుధులచేఁ దలంచఁబడుదురు. యోగపట్టాభిషేకముచేఁ బరమహంసకు సాంప్రదాయము లభించును. అట్టి సాంప్రదాయములు శ్రీవిద్యాశంకర భగవత్పాదాచార్యులవారిచే దశవిధములుగ వ్యవస్థసేయఁబడినట్లు సకలలోక విదితము.

ఇంతవఱకుఁ గుటీచకాదులు విద్వత్త్వము నెందననుసరింపవలసిన విధినిరూపింపఁబడెను, ఇఁక జన్మాంతర పుణ్యపుంజ పరిపాకవశమున బ్రహ్మచారికిఁగాని గృహస్థునకుఁగాని వనప్రస్థునకుఁగాని విద్వత్త్వము లభించినచో నట్టివాఁడేమి చేయవలయునను విషయము నొకింత నిరూపించెదము, నారదపరివ్రాజకోపనిషత్తునందు "స్వపుత్రమిత్రకళత్రాప్త బంధ్వాదీన్స్వాధ్యాయంచ సర్వకర్మాణిచ సన్యస్యాయం బ్రహ్మాండంచ హిత్వాసర్వం కౌపీనదండ మాచ్ఛాదనం చత్యక్త్వా" ఇతి పరమహంస పరివ్రాజకోపనిషత్తునందు "బ్రహ్మాహమస్మీతి తత్త్వమస్యాది వాక్యార్థస్వరూపసంధానంకుర్వన్ ఉదీచీదిశంగచ్ఛేజ్జాతరూపధరశ్చరే దేషసన్యాసస్తదధికారీభవేద్యది గృహస్థఃప్రార్థనాపూర్వకమభయం సర్వభూతేభ్యోమత్తస్సర్వం ప్రవర్తతే। సఖామాగోపాయోజ ఇత్యనేనమంత్రేణ ప్రణవపూర్వకం సలక్షణం వైణవందండంకటిసూత్రం కౌపీనం కమండలుంవివర్ణవస్త్రమేకం పరిగృహ్యసద్గురుముపగమ్య నత్వాగురుముఖాత్తత్త్వమసీతివాక్యం ప్రణవపూర్వకముపలభ్య" ఇతి గృహస్థుఁడట్టిసన్యాసార్హుఁడయ్యు నాందీముఖాది దండగ్రహణాంత కర్మరూపమగు సన్యాసమునాచరించి సద్గురుముఖమున నుపదేశముఁబడసి తీరవలయును. అట్లుగానిచో నధఃపతనము నెందును. సాంప్రదాయసిద్ధిలేమిచే గురుపంక్తి విహీనుఁడగును, "గురుపంక్తివిహీనస్తుభవేత్పంక్తివర్జితః" యను నీశ్వర శాసనముచే నట్టివాఁడు పంక్తిబాహ్యుఁడగుచున్నాఁడు, విద్వత్సన్యాసియగు గృహస్థు దండగ్రహణాదికము లేక యేయుపదేశాదికమును బడయఁగూడదా యనిన నుపదేశమునకై గురుసమీపమునకు బోవలయుఁగదా, గురుసమీపమునకు బోవుటకుఁగాను దండాదికము కర్మాంగముగనే సిద్ధమగుచుండ నయ్యది లేకుండ గురుసన్నిధికిఁ జేరుటెట్టులో కర్మస్వరూపజ్ఞానకుశలులు యోజింపవలసిన విషయము. గృహస్థెంతటి విద్వాంసుఁడైనను నాందీముఖాద్యగ్ని సమారోపణాంత కర్మకలాపము

నాచరించితీరవలయును(గదా. పిమ్మటగదా జలాశయకృత్యము. అగ్నిసమారోపణమునకు బూర్వకృత్యమగు ప్రాజాపత్యేష్టియందుగాని, వైశ్వానరీయేష్టియందుగాని లేదాస్థాలీపాకమందుగాని పాత్రాసాదనంబున దండాదికమునాసాదనసేసి యచ్చట నాసాదింపఁబడిన దండాదికమునుజలాశయమునుండి దిగంబరుఁడైవచ్చిన పిదప ధరించి గురుసన్నిధికి బోవలయునని తేటపడుచున్నది. కేవల దిగంబర భావముతో జలాశయమునుండి వెడలివచ్చిన వాడంతటనె గురుసన్నిధికి బోవుటయు అట్టివానికెట్టి దీక్షావిధానములేకుండ దిగంబరిగ నుపదేశముసేయుటయు అద్దానిచే సాంప్రదాయసిద్ధిగల్గునని తలంచుటయు నేటికెచ్చటను వినరాదు. విద్వత్సన్న్యాసమును బడసిన శుకాదులు దండాదులఁద్యజించినట్లు సర్వవిధముల వినబడుచున్నది. "తత్రపరమహంసానామ సంవర్తకారుణి శ్వేతకేతు దూర్వాసఋభునిదాఘదత్తాత్రేయ శుకవామదేవ హారీతక ప్రభృతయోఽవ్యక్తలింగావ్యక్తాచారా అనున్మత్తాఉన్మత్తవదాచరంతః పురపరాబ్బుఖా త్రిదండంకమండలుం భుక్తపాత్రంజలపవిత్రం శిఖాంయజ్ఞోపవీతంచ బహిరంతశ్చేత్యేతత్సర్వం భూస్స్వాహేత్యప్సు పరిత్యజ్యాత్మానమన్విచ్ఛేద" తియాజ్ఞవల్క్యోపనిషత్"

ఇచ్చట నుదహరింపఁబడినవారలే బ్రహ్మవిద్యాసంప్రదాయ ప్రవర్తకాచార్యులగు పరమహంస పరివ్రాజకాచార్యులని ముల్లోకమునెరిగిన విషయమే॥ దానంజేసి విద్వాంసునిచేఁ జేయఁబడుదండాదిత్యాగము శ్రుతిస్మృతి సదాచారసిద్ధమై సకలలోకపూజ్యమైయొప్పుచున్నయది. ఇట్టిసకలలోక పూజ్యతను పరమహంస పరివ్రాజకోపనిషత్తిట్లు వర్ణించుచున్నది. "ససర్వాన్ కృత్స్న బ్రాహ్మణస్స బ్రహ్మనిష్ఠాపరస్స దేవస్స ఋషిస్సతపస్విస్సశ్రేష్ఠస్సఏవసర్వ జ్యేష్ఠస్సఏవ జగద్గురు స్సఏవాహంవిద్ధి। లోకే పరమహంస పరివ్రాజకోదుర్లభతరో యద్యేకోఽస్తిసఏవనిత్యపూతస్సఏవ వేదపురుషోమహాపురుషోయచ్చిత్తం మయ్యేవావతిష్ఠతే। అహంచతస్మిన్నేవా వస్థిత" ఇతి॥

ఇట్టిపరమహంస పరివ్రాజకునేయ వధూతోపనిషత్తు వధూతగావర్ణించుచున్నది. "యోయమవధూత మార్గస్థో లోకేదుర్లభతరోనతు బాహుళ్యో యద్యేకో భవతిసఏవనిత్య పూతస్సఏవ వైరాగ్య ముర్తిస్సఏవ జ్ఞానాకారస్సఏవ వేదపురుష ఇతిజ్ఞానినోమన్యంతే। మహాపురుషోయచ్చిత్తంమయ్యేవావతిష్ఠతే। అహంచతస్మిన్నేవావస్థిత "ఇతి॥ ఇట్టిపరమహంస పరివ్రాజకాచార్యుని శ్రుతిజగద్గురువను గౌరవముతోఁగొని యాడుచున్నది.

భారతీసాంప్రదాయపు టతిశయము :—పరమహంస పరివ్రాజకాచార్యుడు జగద్గురువని పరమహంస పరివ్రాజకోపనిషత్తు వర్ణించుచున్నది. దానంజేసి పరమహంస పరివ్రాజకాచార్యుడు దశవిధ సాంప్రదాయములలో నేసాంప్రదాయమునకు జెందినను జగద్గురువుగావచ్చును. దశవిధసాంప్రదాయములును జగద్గురు సాంప్రదాయములేయని చెప్పఁబడవచ్చునట్టి స్థితిలో భారతీసాంప్రదాయమే జగద్గురు సాంప్రదాయమనుటకుఁగల ప్రమాణమెద్దియన రేణుకాతంత్రమని తెలిసికొనవలయును. రేణుకాతంత్రమున దశవిధసాంప్రదాయములలో నొక్క-తీర్థాశ్రమ సరస్వతీభారతీ సాంప్రదాయములు మాత్రము బ్రాహ్మణులందుఁ బరగుచున్నవనియును దదితరములితరులయందు బరగుచున్నవనియును నిరూపించియట్టి నాలుగు సాంప్రదాయముల గూర్చి వివరింపఁబడిన విశేషముల నొకింత పరిశీలించినచో భారతీసాంప్రదాయపు టతిశయము దేటపడుగావున నద్దాని నుదహరించుచున్నారము :— విద్యారణ్యాః॥ "ఇతరేషుచ వర్ణేషు షడ్భేదాః ప్రకీర్తితా" ఇతి॥ కించ :— "ఏకత్రభిక్షా తీర్థానాం నిద్రాచాన్యత్రనిత్యశః। స్వశాఖోపనిషన్నిష్ఠానం। విష్ణోర్నామసహస్రకం। శ్రీరుద్రప్రణవంచైవ నిత్యమావర్తయేద్యతిః॥ దివాకరసహస్రాఖ్య సంఖ్యయా ప్రణవంజపేత్। ఏకత్రపంచదివసాన్నాత్రమో భైక్షమాచరేత్। నిద్రాత్రైవకర్తవ్యాం తతోన్యత్రవ్రజేద్ద్రుతం। గీతాపాఠాదికంసర్వం సముమన్యత్పురాయథా। సప్తరాత్రం సరస్వత్యాభిక్షానిద్రాదికం స్మృతం। భారతీయాతయస్సర్వే యతీనాం గురవస్స్మృతాః। ద్విమాసంవాత్రిమాసంవాగ్రామేగ్రామే స్థితిస్స్మృతా। గీతాదిపాఠస్సర్వేషాంసముపోదితస్సదా। భారతీనాంవిశేషస్తు సర్వమంత్రజపస్సదా। ఆదిత్యాదిషుభక్తిశ్చతత్పూజాతన్నివేదనం। ఏవంవిధానికర్మాణి యతీనాం విహితానిహి॥ "ఇతి" "మహాలక్ష్మ్యాశ్చ బాలాదిపాదుకాంతానాంమంత్రాణాముత్తమంజపం భారతీయతిభిః కార్యం నిత్యమేవ నసంశయః। ఓంకారజపమాత్రం త్వన్యేషాంతువిధీయతే। ప్రణవాదస్య మంత్రాణామనుష్ఠానంతునాచరేత్। ఆచారేద్యదిమూఢాత్మా రౌరవం నరకంవ్రజేత్। భారతీనాంయతీశానాంధర్మఉక్తస్సనాతనః॥ "ఇతి" అన్యచ్చ॥— మూర్ధాభిషిక్తాస్త్రివిధాః తథా సింహాసనంత్రిధా। రాజ్యసింహాసనంచైవ భాష్యసింహాసనంతథా। మంత్రసింహాసనంచేతిత్రివిధం నిర్మితంపురా। కృతరాజ్యాభిషేకశ్చ కృతసూత్రాభిషేచనం। పాదుకాంతాభిషేకశ్చత్రిధాతేకథితాభువి। భాష్యసింహాసనేచైవ మంత్రసింహాసనేతథా। సూత్రేతు పాదుకాయాంచగురుభిస్త్వంత్వభిషేచితః॥

అతో౽మూర్ధాభిషిక్తస్త్వం గజారోహణమాచర । యానారూఢం యతిం దృష్ట్వా సచేలస్నానమాచరేదిత్యాది శాస్త్రసంసిద్ధదోషోనాస్తిహినాస్తితే॥ తద్దోషస్తుయతిశ్రేష్ఠత్వాదన్యాశ్రమిణాం స్మృతఇతి॥—పై నుదహరింపఁబడిన వాక్యములచే భారతీసాంప్రదాయపు టతిశయము సుస్పష్టముగఁ దెలియనగును. ఇంతియ కాదు. ఈ భారతీసాంప్రదాయమునకు మూలపురుషుడు శ్రీమదాదినారాయణుండు. వివర్ధనుండు శ్రీకృష్ణద్వైపాయన వేదవ్యాసులు. సంస్థాపకులు శ్రీ విద్యాశంకర భగవత్పాదులును, శ్రీవిద్యారణ్యులును, ఏతావన్మాత్ర మీ సాంప్రదాయపు టతిశయమును నిరూపించుటకుఁ జాలును.

ప్రతాప భారతీపీఠసంస్థాపనము.—శ్రీ పీఠము॥— కలి ద్వాపరసంధియందు వేదవ్యాసులు ధర్మసంగ్రహము సేయునపుడు ధర్మస్వరూపములగు సన్యాస సాంప్రదాయములుగూడ వ్యవస్థ సేయబడెననుటకు సందియముండదు. అట్టి తరుణమున నుండు సన్యాస సాంప్రదాయములఁగూడ వ్యవస్థసేసి స్వీయ సాంప్రదాయమగు భారతీసాంప్రదాయము నభివృద్ధిచేసినటుల శ్రీకృష్ణద్వైపాయనులకుగల "భారతీవంశ వివర్ధనుడను సార్థకనామముచేఁ బ్రాజ్ఞులు గ్రహింపఁగలరు. వేదవ్యాస శిష్యులనఁ బ్రఖ్యాతిగాంచిన పైల వైశంపాయన జైమిని సుమంతులు నలువురును భారతీ సాంప్రదాయపు పరమహంస పరివ్రాజకాచార్యులే. వేదవ్యాసులన్ననో పరమహంస పరివ్రాజకాచార్యవర్యులు. ఇట్లు భారతీసాంప్రదాయము వేదవ్యాసులచేఁ జక్కఁగ నెలకొలుపబడినప్పటికిని కలిప్రాబల్యవశమునఁ గ్రమక్రమముగా సత్సాంప్రదాయములు సెడి బౌద్ధాది దుష్టపరివ్రాజకులు బయలువెడలుటచే సన్యాసము సీకాకు సెంది యంతరించునంతటి విపద్దశలో మునిగియుండ లోకశంకరుండగు శ్రీవిద్యాశంకర భగవత్పాదులు గలియుగము రెండువేల యైదువందల తొంబదిమూడవ సంవత్సరమున వైశాఖశుద్ధ పంచమీభానువారమున నవతరించిరి. ఈవత్సరమే శాంకరశకాదిగ నిచటఁ బరిగణింపఁబడి తన్మూలకముగ భారతీసాంప్రదాయ చారిత్రమంతయు నిరూపింపఁబడును.

ఐదవ సంవత్సరమున శ్రీశంకర భగవత్పాదు లుపనయనము సేయఁబడి యెనిమిదవవత్సరమునకు నాలుగువేదములను సాంగముగను సరహస్యముగ నధ్యయనము సేసి సర్వకర్మ సన్యాసమును యథావిధిగావించి నర్మదాతీరంబున నమలేశ్వర

క్షేత్రంబున విశ్రమించియున్న గోవిందభగవత్పాదులవలనఁ బ్రణవ మహావాక్యోపదేశాదికమును యథావిధి గ్రహించి నాలుగువత్సరములు శ్రవణాదికముఁ దత్సన్నిధిని యొనరిచి పండ్రెండవ వత్సరమున యోగపట్టాభిషిక్తులై వారాణశీ పురముసేరి యచట వ్యాఖ్యానోపదేశాదికముసేయుచు పదునారవవత్సరమునకు భాష్యంబుల రచించి వేదవ్యాసానుగ్రహమునకుఁ బాత్రులై శ్రీవిశ్వేశ్వరప్రసాదమునుం బొంది దిగ్విజయముగావించి వైదికధర్మ రక్షణమునకై భారతభూమియందు నలుదెసల నాలుగుపీఠముల స్థాపించి యందుఁ దమశిష్యులలో నగ్రగణ్యుల నాపీఠములకు నధిపతులుగ నియమించిరి. అద్దాని వివరంబెట్టులనిన॥—

౧. పదునెనిమిదవ సంవత్సరమున మాఘ శుక్ల సప్తమియందు ద్వారకా క్షేత్రమున శారదాపీఠమును నెలకొలిపి యచట హస్తామలకాచార్యుల బ్రతినిధిగ నిర్దేశించిరి. ౨. ఇరువదిమూడవ వత్సరమునఁ బుష్య పూర్ణిమయందు బదరికాశ్రమమున జ్యోతిర్మఠమునుఁ బ్రతిష్ఠించి యచట త్రోటకాచార్యులఁ బ్రతినిధిగ నియోగించె. ౩. ఇరువదినాలవవత్సరమున వైశాఖశుక్ల దశమియందు జగన్నాథ క్షేత్రమున గోవర్ధన మఠమును స్థాపించి యందు పద్మపాదాచార్యులఁ బ్రతినిధిగ శాసించిరి. ౪. ఇరువదియైదవ వత్సరమున శృంగగిరిక్షేత్రమున పుష్యపూర్ణిమ యందు శ్రీపీఠమునుఁ బ్రతిష్ఠించి యచట సురేశ్వరాచార్యులఁ బ్రతినిధిగ శాసించె. ముప్పదిరెండవవత్సరమునఁ గాశ్మీర దేశంబున సర్వజ్ఞపీఠాధిరోహణంబుసేసి చైత్ర శుక్ల పూర్ణిమయందు కైలాసగమనము గావించినట్టుల సకలలోకవిదితము.

శ్రీవిద్యాశంకర భగవత్పాదుల మహదాశయము:—శ్రీవిద్యాశంకర భగవత్పాదులీ మఠములఁ బ్రతిష్ఠించుట యందలి మహదాశయమెద్దియన:— వైదికధర్మ శిరోవతంసమగు భారతీసాంప్రదాయమును విపులముగ నభివృద్ధిసేసి తన్మూలకముగ భారతభూమియందు వైదికధర్మమును శ్రుతిస్మృతి సదాచారసరణి పరిపాలించుటయు. అదెట్టులన నంతఃకరణ పరిపాకవశంబున సాధన చతుష్టయసంపదనొంది సన్న్యాసము సేకొనఁదలంచిన యుత్తమపురుషుల నాయాసముగ భారతీసాంప్రదాయమును గుర్తెరింగి తాము దరించియు నితరులనుఁ దరింపఁజేయు సమర్థతనుఁ బడయుటకుగాను భారతీసాంప్రదాయపు పరమహంస పరివ్రాజకాచార్యులు సుప్రసిద్ధమగుఁ దావులందు నిలచియుండుటయు నందు ముఖ్యులచే నియమింపఁబడి యితరులు ధర్మసంగ్రహ

కార్యముల నెఱవేర్పుటయు, ఇట్లు భారతీ సాంప్రదాయము సుప్రసిద్ధస్థలంబులనెల్ల అకును దెలియఁబడియుండుటకుమారుగ నిటునటు చెదరియుండినచో నుత్తములితర సాంప్రదాయములలోఁ దగిలి తాము సెడుటయకాక నితరులఁగూడఁ జెరచుటతటస్థమగును. అట్టి విప్రతిపత్తులనుఁదొలగించి స్వీయసాంప్రదాయము నభివృద్ధిసేయుటకీ మఠంబుల నేర్పాటుసేసి చేసినశాసనంబులెవ్వియన:— సన్యాసమునుఁ జేకొనఁదలంచినవారలు యథేచ్ఛఁజరింపక పీఠసన్నిధికిఁబోయి యచ్చట యథాధికారముఁ దమ తమ యభీష్టంబుల నెఱవేర్చుకొనుటయు; పీఠాధిపతుల యనుజ్ఞలేకుండ నిజేచ్ఛ సన్యాసములఁ జేకొనినవారలచే లోకము మోసపుచ్చఁబడకుండఁ గాపాడుటయు వేయేల శ్రుతిస్మృతి సదాచార సంప్రదాయపు సన్యాసులకునుఁ దదితరులకునుఁ గల భేదమును సకలజనులు తెన్నగఁ దెలిసికొని యందువలనఁ గలుగు లాభాలాభములనుఁ దెలిసికొని వ్యవహరింపుటయ ముఖ్యాశయము. ఇదియట్లులుండ శ్రుతిస్మృతి సదాచార సిద్ధంబులగు వర్ణాశ్రమధర్మంబులు సెడకుండఁ గాపాడుట రెండవవిషయము. ఇతరవిషయములన్నియు నిందుదహరింపఁబడిన యభిప్రాయద్వయమును నెఱవేర్చుటకుఁ దగుకార్యములుదక్క వేరొండు గాఁగూడదు:—ఇట్టి మహదాశయముతో పైనుదహరింపఁబడిన నాలుగు మఠములును భారతభూమియందు మహమ్మదీయ పరిపాలనము స్థిరతవహించువఱకు నకలంకముగ వైదికధర్మ పరిపాలనము గావించినవి. అందు శృంగగిరిపీఠము మహదతిశయమునుఁగనుటచే నాస్థలగౌరవము నేటివఱకును దిగంత విశ్రాంతకీర్తిని వహించియున్నదని యెల్లఱకునుఁ దెలిసినవిషయమే. శృంగగిరియందుఁ బ్రతిష్ఠింపఁబడిన పీఠము ప్రతాప భారతీపీఠమను పేరఁ బరగుచున్నదని రేణుకాతంత్రమువలనఁ దెలియవచ్చుచున్నయది, "పురామండనమిశ్రాఖ్యం ద్విజం బ్రహ్మాంశసంభవమ్ । శాస్త్రవాదైర్వినిర్జిత్య సన్యాసంస్థాప్యభూతలే । తత్పత్నీం సరసాంవాణీం భారత్యంశసముద్భవామ్ । వనదుర్గామహామంత్ర బలాదాకృష్య భూతలే । శ్రీమచ్ఛృంగగిరిక్షేత్రే పురాణ్యాపవిత్రితే । తుంగభద్రాతీరగతే శంకరోయతిశేఖరః । ఆకల్పంస్థాపయామాస స్థిరాభవఇతీరయన్ । ప్రతాపభారతీపీఠం యోగపీఠంచతద్భవేత్ ॥ ఇతి॥

ఇఁక మహమ్మదీయప్రభుత్వము భారతభూమియందు స్థిరతగాంచగ దేశీయ ప్రభువులకు శక్తిలోపంబులు గలుగుటయు పీఠాధిపుల శాసనానుకూలముగ పరిపా

లించుటకు మహమ్మదీయులు పేక్ష సేయుటకు మారుగ విఘాతమునుఁ గలుగఁజేయువారలగుటచేఁ బీఠంబులు గొంతవఱకు బలమును గోలుపోయినవి. అట్టితరుణమున శాంకరశకము ౧౮౭౦ వ వత్సరమున విద్యారణ్యులనుఁ బ్రసిద్ధిగాంచిన మహనీయులు శృంగగిరి పీఠమున కభిషిక్తము సేయఁబడిరి. విద్యారణ్యులనునది వీరికిఁబౌరుష నామము. దీక్షానామము శ్రీవిద్యాశంకరులు వీర లపరశంకరు ౦నియే సకల విబుధ జనాభిప్రాయము. వీరలు ౧౮౭౪ వ వత్సరమునఁ దుంగభద్రాతీరమున శ్రీవిరూపాక్ష క్షేత్రమున శ్రీవిద్యానగరమునుఁ బ్రతిష్ఠించి యచట బుక్కగోపాలుని భూపాలునిగఁ బట్టభద్రునిఁజేసి యాతనిచే వైదికధర్మమునుఁ బరిపాలింపఁజేయుటకుఁ గాను రేణుకాదేవి యాజ్ఞాప్రకారము విరూపాక్ష క్షేత్రమున నొకపీఠమును నిర్మించిరి.

అద్దానింగూర్చి రేణుకాతంత్రమిట్లుఁ బ్రశంసింపుచున్నది.— "ప్రతాపభారతీ పీఠం నిర్మాయయతిశేఖర । విరూపాక్షప్రదేశేఽస్మిన్ కురుష్వమదాజ్ఞయా! శృంగేరీ భట్టవిప్రేంద్రం రేణుకాం స్థాపయాద్య చ।ప్రతాపభారతీపీఠం యోగపీఠంచ భాసురం । శృంగేరీభట్టవిప్రేంద్రో నిత్యంరక్షతి వైధృవమ్". ఇతి॥ అన్యచ్చతత్రైవ॥ - "ఉపాయంతవవక్ష్యామి తథాకురుమహామతే ! అస్మిన్కలి యుగేఘోరేప్రాప్తే బ్రాహ్మణాభిన్నమార్గగాః । శ్రుత్యాచారంపరిత్యజ్య మిథ్యాచారం సమాశ్రితాః । నానామతానాస్తికాశ్చపాషండా శ్రుతిభేదకాః । అతస్తేషాంతు రక్షార్థం బ్రాహ్మణ్యస్థాపనాయచ।పీఠంకురుమహాబుద్ధే సప్తసోపానమండితం।మూలాధారసహస్రారపర్యంతాఖ్యం కురూత్తమమ్ ! మూలాధారేమహాదేవీం త్రిపురాంచనివేశయ । స్వాధిష్ఠానేగురూంత్సర్వాంత్సశిష్యాంత్సన్నివేశయ । మణిపూరేగణపతీ నష్టౌతాన్సన్నివేశయ॥ అనాహతేహరేర్బ్రహ్మా నవతారాన్నివేశయ । విశుద్ధాఖ్యే మహాచక్రే సూర్యాద్యాన్దశ వేశయ । ఆజ్ఞాచక్రేమాతృకాణాం గణంతస్మిన్నివేశయ । సహస్రారేచంద్రమౌళించ తస్మిన్సన్నివేశయ। నిర్మాయైవంపీఠరాజ్యం తస్యపూజాం సదాకురు"— ఇతి॥ —కించాన్యత్॥— "మచ్చక్రమండితం పీఠమాచార్య త్వాయకల్పితం । యతేరన్యోనాధితిష్ఠేన్న చాప్యారాధయేత్సుత । అనుశాధిగురోః పీఠేయతేరేవాధికార్యతామ్ । యతిస్తేసంప్రదాయస్థః ప్రాప్నుయాన్నాన్యమస్కరీ" తేసంప్రదాయస్థః అనుచో భారతీ సాంప్రదాయస్థుడని యర్థము॥—

శ్రీవిద్యాశంకర భగవత్పాద ప్రతిష్ఠితంబైన ప్రతాపభారతీ పీఠమునుసుస్థిరంబుగ

నుండ మఱల విరూపాక్ష క్షేత్రమున మఱియొక భారతీపీఠము నేలఁ బ్రతిష్ఠింపవలయు ననిన నిందొక ధర్మసూక్ష్మముగలదు. పీఠసన్నిధియందుదక్క వేరొక స్థలమున నెట్టికార్యమును లౌకికముగాని వైదికముగాని యాచరింపఁగూడదు. శృంగగిరి యందలి పీఠము ధృవపీఠము. అక్కడ పీఠాధిపతులు స్థిరముగ నిలిచియుండి యితర స్థలములందలి కార్యములను శిష్యులద్వారా చేయించుచుండెడివారలు. విద్యారణ్యు లన్నచో శృంగగిరియందుండుటకు వీలులేకపోవుటచేతను విరూపాక్షముననే యుండ వలసి వచ్చుటచేతను గార్యావసరములచే నిటునటుఁ బర్యటనముసేసి కార్యనిర్వా హకము సేయవలసివచ్చుటచేతను సందుల కుపయుక్తమగునటులఁ జరపీఠము నొక దాని విరూపాక్ష క్షేత్రమున నిర్మింపవలసిన కారణము గల్గెనని ప్రాజ్ఞులు గ్రహింపఁ గలరు. శ్రీవిద్యానగరము రాజధానియగుటచే శ్రీవిరూపాక్ష పీఠస్థులు మహా రాజ గురువులుగ నుండవలసివచ్చుటచే శృంగగిరి పీఠాధ్యక్షులగు శ్రీవిద్యారణ్యులు విరూపాక్షమునకుఁ దమ రాజధానిని నేర్పుకొనుటచేతను శృంగగిరియందలి కార్య ములను దమ శిష్యుడగు చంద్రశేఖర భారతిచే జరపించుటచేతను నాటంగోలె విరూ పాక్షము ముఖ్యపీఠముగను శృంగగిరి యువపీఠముగను నలరారుచుండెను.

ఇదిట్టులుండ నీవిరూపాక్ష పీఠప్రతిష్ఠనుగూర్చియు శ్రీవిద్యానగర ప్రతిష్ఠను గూర్చియు నొక యద్భుతవిశేషము సాంప్రదాయాను ప్రాణితమై పరగుచున్నయది. అదెద్దియన:—శ్రీవిద్యారణ్యులవారు శ్రీవిద్యానగరపు శంకుస్థాపనమునకును దమ పీఠాధీశ్వరియొక్క శ్రీచక్రరాజమునుఁ మూసఁబోయుటకు నొకయుషఃకాలమున నన బ్రాహ్మీముహూర్తమున ముహూర్తము నిశ్చయముసేసి యారెండుకార్యముల సకా లమునఁజేయుటకు శిష్యుల నియోగించి తన్ముహూర్త సూచకంబుగా నొక శంఖధ్వనిసేసెదమని యానతిచ్చిరట. అట్టియానతి ననుసరించి శిష్యులు వేచి యుండ నొకశంఖధ్వని వినవచ్చెనట. వెంటనే శిష్యులు శంకును స్థాపనముసేయు టయు మూసఁబోయుటయుఁ జేసిరట పిమ్మట నొకశంఖధ్వని వినవచ్చెనట. అద్దా నికివగచి శంకునూడ బెఱికి తిరిగి ప్రతిష్ఠనొనరించిరట. పిమ్మట శ్రీవిద్యారణ్యులవారు గలయగ నీరెండు శంఖధ్వనుల వృత్తాంతమునుఁ దెలుప వారలందులకుఁ గడు విషా దము నెంది మూసనుఁ దెఱచిచూడ శ్రీచక్రరాజమునందలి కూర్మమునందొకింత భాగ ములోహము ప్రసరింపక నిలచియుండెను. శ్రీచక్రరాజమంతయు యథావిధిరూప్య

నాగేభసంయుతమై దివ్యతమంబుగ నొప్పుచుండె. ముహూర్తప్రమాదమునకును గూర్మ్రభేదమునకునుఁ జాంచల్యమునుఁజెంది ఖిన్నులైయుండ వేదవ్యాస భగవానులు దర్శనమిచ్చి నీయొక్క యాస గలికాల విరుద్ధము. కాలమునకు ననువుగ ముహూర్తము లభించినది. నీయొక్క కార్యముల జరపుటయందు నిరుత్సాహము సెందవలదు. ఈనగరము రెండువందల ముప్పది వత్సరములు మహావైభవమును బొందును. పిమ్మట ఖిలము గాఁగలదు. తదనుగుణంబుగ నీపీఠప్రభ గూడ తగ్గుచు నొకదివ్యవర్షమునకు నన మూఁడు వందలయఱువది మానుషవత్సరములకు దిరుగ వైభవమునుఁ బొందగలదని యభయమిచ్చి యంతర్ధానమైరట. అంతట ధైర్యము తెచ్చుకొని పీఠనిర్మాణమును గావించి నగరనిర్మాణముసేసి బుక్కగోపాలునా నగరమున భూపాలునిగ బట్టభద్రుగావించిరి. శ్రీవిద్యాస్వరూపము శ్రీ పీఠము. అట్టిపీఠము ప్రధానముగా గల్గిన నగరమగుటచే నగరము శ్రీవిద్యానగరమను సార్థకనామమునుఁ బడసినది. అయ్యదియు కాలక్రమమున విజయనగరమను వ్యవహారమునుఁబడసి తుంగభద్రాతీరమున నలరారుచుండెడిది. శ్రీవిద్యానగర ప్రతిష్ఠాదివసము మార్గశీర్ష పూర్ణిమయని సుప్రసిద్ధవ్యవహారముఁ బరగుచున్నది. ఇయ్యది ప్రసంగాను ప్రసక్తిచే వివరింపఁబడిన విషయము.

శ్రీవిద్యారణ్యులన్నవో విరూపాక్షక్షేత్రమునఁ బీఠరాజమును బ్రతిష్ఠించి బుక్కభూపాలునిచే ధర్మసమ్మతముగఁ బరిపాలనము సేయించుచు వైదికధర్మమునుఁ జక్కగ నెలకొలిపి శాంకరశకము 1889 వ వత్సరమున విరూపాక్షపీఠమున నప్రతిహతతేజముగల శ్రీనృసింహభారతుల బట్టభద్రుసేసి వైశాఖ శుక్లతృతీయయందు గైలాసమున కేగిరి. పిమ్మట భారతీసాంప్రదాయము విరూపాక్షము, శృంగగిరి యను రెండు పీఠము లాలవాలముగాఁగల్గి యభివృద్ధిసెంద నారంభించెను. అందు విరూపాక్ష పీఠాధీశ్వరులగు శ్రీనృసింహభారతులు సకలపీఠ శాసకులగుటచేతను శృంగగిరిపీఠ ముపపీఠముగఁ బరిపాలింపఁబడుటచేతను విరూపాక్ష పీఠాధీశు లుభయపీఠాధిపతులుగ వ్యవహరింపుచుండుటచేతను వీరలకు ఋష్యశృంగపుర వరాధీశ్వర, విరూపాక్షాధీశ్వర యను బిరుదములు వ్యవహారమునుఁ గనుచున్నవి.

శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీపీఠము:—పైనుదహరింపఁబడిన రెండుపీఠములలో శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠము జగద్గురు పీఠముగ నలరారుటం జేసి యద్దాని చారిత్రము నొకింత ముమ్ముందు నిరూపించుట యుచితము. శ్రీవిద్యారణ్య విద్యాశంకర

భారతులచే శ్రీనృసింహభారతులు శ్రీపీఠమున నభిషిక్తము సేయఁబడినట్లు వక్కాణింపఁబడియె. వీరలు శ్రీవిద్యారణ్యులకు రెండవవారలు (2) శ్రీనృసింహభారతుల యనంతరము సురేంద్రభారతులు (3) తదనంతరము శంకరభారతులు (4) పిమ్మట నృసింహభారతులు (5) పిమ్మట సచ్చిదానందభారతులు (6) పిమ్మట శంకరభారతులు (7) పిమ్మట విద్యారణ్యభారతులు (8) పిమ్మట నృసింహభారతులు (9) పిమ్మట శంకరభారతులు (10) పిమ్మట సచ్చిదానందభారతులు (11) పిమ్మట విద్యారణ్యభారతులు (12) పిమ్మట శంకరభారతులు (13) పిమ్మట సచ్చిదానందభారతులు (14) పిమ్మట సదానందభారతులు (15) పిమ్మట విద్యాశంకరభారతులు (16) నుఁ గ్రమముగా నీ శ్రీపీఠమునుఁ బరిపాలించిరి. శ్రీవిద్యారణ్య విద్యాశంకరులవారికి బదునాఱవ పురుషులగు శ్రీవిద్యాశంకరభారతులవారి కాలమున శాం॥ శ॥ 2074 (క్రీ. శ. 1565) వ వత్సరమున శ్రీవిద్యానగరము మహమ్మదీయులచేఁ గొల్లపెట్టఁబడి నిర్మూలము గావింపఁబడియె. మహమ్మదీయుల దాడులస్వభావమును గుర్తెఱిఁగిన వారలకు శ్రీపీఠాధీశ్వరులత్తఱిణాయునఁ దమ పీఠరాజమును గాపాడుకొనుటకుఁ బడిన శ్రమదమాదము లూహింప నవకాశముండును. ఏది యెట్టులైననుఁ బీఠరాజము పవిత్రతమంబగుటఁజేసి యద్దాని నెట్టులో సంరక్షించుకొని తమ శిష్యులగు నృసింహభారతులను, విద్యానృసింహభారతులను వెంటబెట్టుకొని ప్రచ్ఛన్నముగఁ గోటకొండ కొప్పట్రాళ్ళ యను పల్లెనుఁజేరి శ్రీపీఠరాజసేవా తత్పరులగుచు నచ్చట నొక పదిమాసములు గాలమును వెళ్ళించిరి. అట్లుండ నచట శ్రీవిద్యాశంకరభారతులకు నిర్యాణకాల మాసన్నమయ్యెను. అప్పుడు నృసింహభారతులకు (17) శ్రీపీఠాధిపత్యము నప్పగించి విద్యానృసింహభారతులనుఁ బుష్పగిరి మఠమునందుండి సేవాద్రవ్యమును శ్రీపీఠరాజమున కంపునట్లు నియమించి శ్రీవిద్యాశంకరభారతులు నిర్యాణము నొందిరి. పిమ్మట మహమ్మదీయులు సేయవలసిన కృత్యముల నన్నిటినిఁజేసి వెడలిపోవ శ్రీనృసింహభారతులు శ్రీపీఠరాజ సహితంబుగ విరూపాక్షక్షేత్రముం జేరిరి. విద్యానృసింహభారతులు పుష్పగిరిమఠము సేరెను. అప్పటికి పీఠస్థానమగు విరూపాక్షక్షేత్రపుస్థితి భగవంతుఁడెఱుఁగుగాక! గ్రంథరాజములన్నియును మంటలోను మట్టిలోను గలిసియుండెను. శ్రీపీఠాధీశ్వరులును శ్రీపీఠరాజమును మాత్రము మిగిలియుండినందులకుఁ బ్రాజ్ఞులెంతయు సంతసిలవలయును.

పుష్పగిరిమఠము:—ప్రకృతమునఁ బుష్పగిరిమఠమన నేమియో యొకింత తెలియదగినది. శ్రీవిద్యారణ్యులవారు ధర్మసంగ్రహమునకై యచ్చటచ్చట నుచిత ప్రదేశములందు గొన్నిమఠములఁగట్టి యవ్వానియందుఁ దమకడ నుత్తీర్ణులైనఁ బరమహంస పరివ్రాజకుల నునిచి ధర్మప్రచారము గావింపుచువచ్చిరి. అట్టి మఠములకు దత్సమీపముననుండు ప్రజలవలన స్వీకరింపఁబడు సుంకములలో నియుక్తద్రవ్యము నుపయోగించి శేషించిన ద్రవ్యమును శ్రీపీఠసన్నిధికిఁ బంపునటుల నేర్పాటులఁగావించిరి. ఇయ్యది మఠములయొక్క యార్థికవిషయము. అట్లేర్పరుపఁబడిన మఠములలో నొక్కటి పుష్పగిరిమఠము. శ్రీవిద్యారణ్యులవారి కాలము మొదలు సుమారు నాలుగువందల సంవత్సరములవరకు నెవ్వరో యొక పరమహంస పరివ్రాజకులు శ్రీపీఠసన్నిధినుండి పుష్పగిరిమఠమున కధిపతిగఁ బంపఁబడువాడుక యుండెడిది. ఆతీరుననె శ్రీవిద్యానృసింహభారతులు శ్రీవిద్యారణ్యులవారికిఁ బదునారవ పురుషులగు శ్రీవిద్యాశంకర భారతులచే శాఁ॥ శ 2075 (క్రీ. వె. 1566) వ వత్సరమునఁ బుష్పగిరి మఠమునకు నియమింపఁబడి పంపఁబడెను. ఇట్టియాచారమును ధృవపరచు నిదర్శనములు పెక్కులుగలవు.

విరూపాక్షమున శ్రీనృసింహభారతుల యనంతరము శ్రీవిద్యారణ్య భారతులు (18) శ్రీపీఠమునధిష్ఠించిరి. పిమ్మట విద్యానృసింహభారతులు (19) పిమ్మట సచ్చిదానందభారతులు (20) పిమ్మట శంకరభారతులు (21) పిమ్మట విద్యాభినవ శంకరభారతులు (22) పిమ్మట నుద్దండ నృసింహభారతులు (23) పిమ్మట విద్యాశంకరభారతులు (24) క్రమముగ విరూపాక్ష శ్రీపీఠమునలంకరించిరి. ఈవిద్యాశంకరభారతులకాలమున నొకవిశేషము జరిగెను. అక్కాలమునఁ బుష్పగిరి మఠమున నుండు స్వామి దనయొక్క స్థానబలాతిశయమున నొకింత గర్వమునెంది శ్రీపీఠాధీశ్వరులను ధిక్కరించి సేవాద్రవ్యమునుఁ బంపమానెను. అప్పుడు శ్రీపీఠాధీశ్వరులాతనియొక్క దర్పమునడంచి యాతనివలననొక యొడంబడిక నపేక్షించిరి. అందులకు నప్పుడు పుష్పగిరియందుండిన శ్రీవిద్యానృసింహ భారతులను నాతడు "కడప సుబాలోని చెన్నూరు, కమలాపూరుపరగణా, మామిలాబాదు, కేరల్, మూదూరు నెమ్మల్లమడుగు, సిరువేల్, నాందేల్, అత్తంకూరు, భోందా, తంకూరు, ఖమ్నూల్, అలిపూరు, పెంపలిపుల్లి, పెందక, ఖదిరి, రాచవీడు అను పదునారుతాలూకాలును

రాజువారి దేశమును, నెల్లూరు ప్రదేశము అనుస్థలమందు బీరప్రయుక్తాధికారముతో సంచారముచేసికొనుచుం బ్రతివత్సరమును శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠమునకు నాలుగువేల వరహాలు సెల్లించునట్లును, అట్లు జెల్లింపనినాడు పుష్పగిరిమఠమును శ్రీపీఠములోం జేర్చుకొనుటకును శృంగేరీ శ్రీవిరూపాక్షపీఠమునకు సర్వాధికారములు గలిగి యుండునట్లు యొడంబడికను వ్రాసి శాం॥ శ॥ 2161 వ సంవత్సరమగు నందనవత్సరంబున శ్రీపీఠాధీశ్వరులకు సమర్పించి సుఖంబునసుండె—ఈ యొడంబడికకు బొంబాయి హైకోర్టువారు చేసినట్టి యింగ్లీషుతర్జుమా యిట్లుం బరగుచున్నది.

Exhibit B in original suit No 127 of 1912.

(Translation of an agreement in Marathi written in the Modi-charecter)

40. Shri Vidyasankar. Seal.

The Names of persons and of places mentioned herein being quite strange to the translator could not be properly deciphered (IL D) P. T. K. Translator.

To Swami Vidya Shankar Bharati, the chief of Sringeri Shri Virupaksha Pitha, this writing is passed by Vidya Nrusimha Bharati the occupant of the Pitha (i. e. the seat of the head Acharya) of Shri Sringeri, Shri Virupaksha, Shri Alipur (and) Shri Pushpagiri who passes this writing as follows:—On the 7th of Karteek Shud in the Cyclical Year Nandana (i. e. 30th October 1832) in the presence of Takudpant Asenar Deshpande (and) Gumastah Bhalapa Shankarpant, a dispute having arisen between you and me I have considered (acepted) you as my Guru Pitha (lit: in the place of my Guru) I asked you as to my going on a tour over the country. As to that you decided (to allow me to go on tours) in (the following) places namely, in Chennoor in the Subha of Kadapa, Kamalapur pargana Mamilabad veral, Mudur, Nemalmadugu, Siruval, Nandel, Attamkur, Bhonda, Tamkur Khadnul, Alepur, Vempalipuli, Vendak, Khadri and Rachved— in these 16 Taluqs and in the country of Rajuvari Desh (and) in the country of Nellore. I am to go on tour in so many countries as above and make an inquiry into the religious observances and conduct of the people at those places and that if I should make a tour in the above mentioned 16 Talukas and the two countries (mentioned above) I am to pay to you per cyclical year 4 four thousand Shivrai Hons (a gold coin worth rupees four) and make an inquiry into the conduct

of the people of the said countries. If as agreed to above I should not pay moneys, I am to restore you possession of the whole of your country. Here after there is no dispute left between you and me. The agreement is thus entered into 1 (One copy) of this document is kept with Bharati Subba Sastri, one with Petnagi Narsambattu Rachkonda Rama Sastry and one with Tadakagrahar Geripedi, Venkata Joshi and one with Nendal parwat Shastri. In this manner this document is given in writing. Therefore I shall live by making (my) tours through the above mentioned places agreebly to your orders. I pass this document in writing as above.

Such is the 'Narayana Smriti'

This is the mode of signature generally adopted by Sanyasins 'Narayan Smriti' literally means 'Remembrance of the deity 'Narayan'

Attestations.(Here follow signatures of attestors in Telugu). Attestation of Rama Shastry an inhabitant of Kodur. In the presence of all the persons present this document is written by Subrao Gumasta of Balappa Shankarpant

Seal:— A true translation. (Sd) P. T. Koppikar.

Translator, High Court Bombay,

(True Copy)

(Sd) R. VEERANUKAYYA.

Supdt.

శ్రీవిద్యాశంకరభారతుల యనంతరము శ్రీనృసింహభారతులు (25) విరూపాక్షపీఠము నలంకరించెను. పిమ్మట విద్యారణ్యభారతులు (26) పిమ్మట నుద్దండ శంకరభారతులు (27) పిమ్మట నృసింహభారతులు (28) పిమ్మట శాం॥ శ॥ 2274 వ వత్సరమున నభినవశంకరభారతులు (29) పిమ్మట నుద్దండ నృసింహభారతులు (30) పిమ్మట విద్యారణ్యభారతులు (31) నుఁ గ్రమముగా విరూపాక్షపీఠము నలంకరించిరి. శ్రీవిద్యారణ్యులవారికి ముప్పదియొకటవ పురుషుడగు శ్రీవిద్యారణ్యభారతులు శాం॥ శ॥ 2303 వ వత్సరమున నుద్దండభారతుల (32) శ్రీపీఠమున కభిషిక్తముసేసి విరమించెను. ఇంతవరకును శ్రీవిరూపాక్ష పీఠాధీశ్వరు లప్రతిహత తేజంబుతో నకలంకముగ శృంగేరీపీఠము, పుష్పగిరిమఠముఁ దమ్ము జగద్గురుపీఠముగఁ గొల్చుచుండ జగద్గురుత్వ సామ్రాజ్యముతో నొప్పుచుండెడివారలు. ఇట్టి తరుణమునఁ బుష్పగిరిపీఠము ననుకరింపుచుఁ గొన్ని కృత్రిమపీఠములు పరివ్రాజక బ్రువులునుఁ బొట్టకూటిదాసులగు శాపదగ్ధ బ్రాహ్మణాధములునుఁ బ్రధానముగాఁగల్గి బయలు వెడలి

నవి. అద్దానిచేఁ బ్రజలకు నొత్తిడిగలుగుట యటుండ సన్యాస సాంప్రదాయము లకు ననర్థముగలిగి ధర్మవిప్లవము గలుగ నారంభించెను.

శ్రీపీఠచలనము:—శ్రీవిద్యారణ్యులవారు శ్రీపీఠమును విరూపాక్షక్షేత్రమునఁ బ్రతిష్ఠించినది మొదలు ఉద్దండభారతులు శ్రీపీఠమున కభిషిక్తము సేయఁబడువరకును సర్వవిధముల నీపీఠము విరూపాక్షక్షేత్రమునం దేయుండి యధికారమునుఁ జేయుచు వచ్చెను. ప్రకృతపు పరిస్థితులనుఁబట్టి కృత్రిమపీఠముల దుర్మార్గముల నడంచి ధర్మ సంస్థాపనము సేయ సమకట్టి యుద్దండభారతులు స్వయముగ దిగ్విజయము సేయ సమకట్టి శ్రీపీఠముతోఁగూడ దక్షిణదేశమునకుఁ బయలు వెడలిరి. ఇట్లుద్దండభారతులు దక్షిణదేశమున నుండుతరి విశ్రాంతి నెందియుండిన శ్రీవిద్యారణ్యభారతులు విరూపాక్షక్షేత్రమున సిద్ధిబొందిరి. అట్టితరి నచటనుండు బ్రాహ్మణాధములు గొందఱు శ్రీపీఠద్రవ్యమునకును అధికారమునకును నాసఁజెంది యొకబ్రహ్మచారికి ముండనము సేయించి కాషాయంబుల గట్టించి యాన్వృద్ధస్వాములవారే యాతనికి సన్యాసమిప్పించి పీఠప్రయుక్తాధికార మిచ్చిరని సత్యేతర ప్రసంగములఁ జాటుచు మఠము నాక్రమించుకొని యధికారమును సాగింప మొదలు వెట్టిరి. ఏతద్విషయమంతయు విరూపాక్షప్రాంతమునం గల విబుధలోకముచే నుద్దండభారతులకుఁ దెలియపరచఁబడెను. అప్పటికే నుద్దండభారతులు కుంభకోణప్రాంతమున దిగ్విజయము సేయుచున్నటులఁ దెలియవచ్చెడిని. పిమ్మట నుద్దండభారతులు దక్షిణదేశమునందలి దండగముల వారించి శృంగగిరిపీఠమువారిని స్వతంత్రముగ వ్యవహారింప దేశవిభాగము సేసి యధికారమిచ్చి విరూపాక్షమునకు జేరువఱకు రెండు సంవత్సరములాయెను. విరూపాక్షమునకు వచ్చినతోడనే మఠద్రోహులగు నాకృత్రిమ పరివ్రాజకుని వాని యనుచరులను మఠమునుండి వెడలగొట్టిరి. పిమ్మట నచటనుండు విబుధలోకము చేతను రఘోబాపీష్వాగారి ప్రతినిధిచేతను ప్రార్థింపఁబడి పిమ్మట యాకృత్రిమసన్యాసిని బ్రాహ్మణులను పీఠప్రయుక్తాధికారము లేకుండ నైజాము రాష్ట్రమునందలి తెలాంగనాయందు సంచారము సేసి పొట్టపోషించుకొను నట్లానతిచ్చిరి. ఏతద్విషయమంతయు నుద్దండభారతులచే తుల్జాపూరు సభాపతికి వ్రాయించఁబడిన శ్రీముఖము వలన సువ్యక్తమగుచున్నయది. అద్దాని నిచటఁ బొందుపరచుచున్నారము.

Exhibit I D in Os. No. 127 of 1912 (Translation of a Marathi letter written in the Modi charecter)

Sri Vidyasankar. Seal of the swami of Shringeri (In Hindustan corresponding with the 11th of Bahman in the Fasli year 1322 (i. e. A. D. 1913) Plaintiff:-Sachidanand Swami Versus Defendant Bodhanand Swami produced by Balachandra alias Bapu. That is all. Nazim. Zilla Adalat.

From † Shankar Bharati Swami, disciple of + Vidyaranya Bharati Swami. To our dear disciples at a sacred place of Tuljapur, (Viz) all learned men, officers, land lords, Patils, Kulkarnis, Joshis and all such other persons to whom with blessings that would endure for all time this letter is in the name of God written as follows. On the 10th of Bhadrapad Shudh in the cyclical year Kalyukta (ie. 17 th September 1858) from the place Lavhara where I have been residing in full delight being devoted to the worship of the Shri (ie. the diety). Previously I, having finished the Chathurmasya (The four months of the monsoon) at the Shri Kshetra (Sacred place) in the cyclical year Anand (ie. A. D. 1854) and having taken a Vinanti Patra (a letter of request from you all according to Sampradaya (practice or usage) left the place on tour and then went to Miraj and thereafter to the southern country, and then having travelled through the countries of Vidarbhas, Kalinga (s) and such countries as the Andhras, Chol, Malyal and Pandya and Kera and other Dravid countries and having punished at those various places the Telangs disguised as Sanyasins and having obtained occasionally at different places Jayapatras at oral debates and having obtained worship accompanied by all honors at such capitals as Chandavar and at holy places such as Kanchi, Chidambar (and) Kumbhakonam I, now returned to the country. In the Meantime His Holiness had departed this world. At that time, some belly-pampering Telangs who were near him a short time after the demise of His Holiness, put forward a Telanga pretender who went about from place to place devastating the property of the Math. The Swari (a term of respect applied to a great personage) came after two years; afterwards, Bathi (This word Bathi is unintelligible. This word can also be read as Hathi, in which case it would mean 'Elephant') and other articles so many of them as could be found were taken. Then many people requested that some way might be suggested to him thereupon he was given some articles and he was directed that he should tour in some Parganas in the Telangan Country and that he should live there and that he should not come in the Maharashtra Country and that he should not have any authority in respect of the Pitha (ie. the Gadi of the head Acharya) Having obtained papers and documents as above and having there-under put under control each paragana the Swari came via Khed Manoor, Surpur, Aukalkot, Aland Gunjoti and other places. The Swari will be going to the town.

---

† The portion indicated by asterisks contains the several **honorific titles** of the swami of Shringeri.

The object of coming here is to pay a visit to the deity. By way of previous intimation, fruits, rice grains (beasmeared with kumkum powder etc) are sent (to you). Do you therefore be prepared to meet (the Swari) accompanied by all people. Further, if any persons at your several places are privy to the Telanga inwardly, that matter will be set at rest personally. Do you keep in readiness lodgings etc., for the retinue and for the worship of the deity. What more needs be written. Such is the 'Narayan Smriti' (This is the mode of signature generally adopted by Sanyasis, 'Narayan Smriti' literally means "Remembrance of the deity Narayan" Seal. A true translation (Sd) P. T. Koppikar, Translator, High Court. Bombay (True Copy) 4th and last sheet. R. Veeranukayya, Supdt.

పై శ్రీముఖమువలన శృంగేరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠమున కెంత రాష్ట్రముపై నెట్టి యధికారము వ్యవహారమందుండెడినో ప్రాజ్ఞులు గ్రహింపగలరు. అంతియె కాదు. ఉద్దండభారతుల కాలమునందెట్లుఁగొందఱు బ్రాహ్మణాధములు ద్రవ్యాశచే నెంత దుర్మార్గమునకుఁగడంగి యొక బ్రాహ్మణునికిఁ బరివ్రాజక వేషము వేయించి పొట్టఁబోసికొన నెంత విశ్వప్రయత్నములు సేయుచుండిరో యదియుఁగూడ సువ్యక్తమగుచున్నది. ఇంతియ కాదు. దక్షిణదేశమునఁ దత్కాలమున నెట్లుఁగొన్ని కృత్రిమపీఠములు వెడలెనో యాతెరంగుఁగూడ సువ్యక్తమయ్యెడిని. ప్రకృతమున సుప్రసిద్ధ వ్యవహారమునఁ గనుచున్న కుంభకోణమఠమునకుగాని, ఆమని శివగంగలోనుగాగల మఠములకుగాని, యత్కాలంబున నెట్టియూరునుఁ బేరునుఁగూడ వినవచ్చినట్లుఁ దెలియరాదు. ఇంచుమించుగా నీకాలమే భారతభూమియందు కృత్రిమ పీఠములు బయలువెడలిన కాలమని నిస్సందేహముగఁ జెప్పనగును.

ఇయ్యది ప్రసంగానుప్రసక్తిగ నిరూపింపఁబడిన విషయము.

అంతనుద్దండ భారతులచేఁ గనికరపురస్సరంబుగఁ దెలాంగానాయందుఁ బొట్టఁబోసికొన నవకాశమీయఁబడిన దుండగీడులంతట నొక కృత్రిమపీఠమునుఁ గల్పించుకొని యాసన్న్యాసిని ముందుఁబెట్టుకొని తెలాంగానాయందు నిజేచ్ఛ వ్యవహరింపుటయే కాక జగద్గురు పీఠమును నిర్మూలము సేయ నానోపాయంబులకుఁ గడంగిరి.

☞ నాటంగోలె నీకృత్రిమపీఠము హంపిపీఠమనియు హంపివిరూపాక్ష పీఠమనియు నొక కృత్రిమ నామంబుతో దిరుగనారంభించి నేటికిని నైజామురాష్ట్రమున నట్టిదుష్టస్థితులతోడనే నిలచియున్నది.

ఇదియట్లుండఁ బ్రాగ్దేశమున ననుత్తరసర్కారులందును మహారాష్ట్రదేశమునందునుఁ గలవరములు బయలు వెడలినవి. అవ్వాని వారించుటకు నుద్దండభారతులు మహారాష్ట్రదేశమున దిగ్విజయము సలిపి ప్రాగ్దేశమున యాత్రసేయుచుండెను. అట్టి తరుణమునఁ గృత్రిమపీఠప్రవర్తకులకు సంబంధించిన విరూపాక్షశాస్త్రియను నొక బ్రాహ్మణుడుద్దండభారతుల సన్నిధినిఁ జేరి తన నిజస్వరూప స్వభావంబులఁ గప్పిపుచ్చి శ్రీవారికొలువునఁ జేరిన కొలదిరోజులలో నుద్దండభారతులకు మంత్రియయ్యెను. పిమ్మట దనకిష్టులగుఁ దొమ్మండ్రుగురు బ్రాహ్మణుల శ్రీపీఠసన్నిధి గ్రమక్రమముగఁ బరిచారకులుగఁ జేర్చి తనకార్యక్రమమును సాగింపనారంభించెను. అదెట్లనిన:— తెలంగాణాలో సంచారముసేసికొనుటకు ననుజ్ఞ నీయఁబడిన కృత్రిమసన్యాసి నియమోల్లంఘనముసేసి చరింపుచున్నాడనియు నద్దాని పీఠ్వాగారితోఁ జెప్పి మాన్పింపకపోయినచో నెక్కుడనర్థములువాటిల్లుననియుఁ జెప్ప నట్టితరి నుద్దండ భారతులు గడువృద్ధులగుటచేఁ బర్యటనాదికము సేయజాలమి తమశిష్యులలో నుద్దండ నృసింహభారతులను వారిపరముగఁ గావలసిన పత్రముల నన్నిటినిచ్చి విరూపాక్షశాస్త్రిని సాయమిచ్చి పూనాపట్టణమునుఁ గూర్చి పంపించిరి. పిమ్మట నుద్దండభారతులు బందరుపురము సేరిరి. విరూపాక్షశాస్త్రియు నియమింపఁబడిన స్వాములవారును బెజవాడ పురముసేరి కాలయాపనముసేయుచుండిరి. ఇంతలో నుద్దండ భారతులు బందరుపురమున సిద్ధిబొందిరి. ఆవార్తను వినినతోడనే విరూపాక్షశాస్త్రియు నుద్దండ నృసింహభారతులును బందరుపురమునకు బోయిరి. పిమ్మట నుద్దండ నృసింహభారతులు శ్రీపీఠాధీశ్వరులుగ (33) విరూపాక్షశాస్త్రిచేఁ బ్రేరేపణ సేయఁబడి యభిషిక్తము సేయఁబడెను. (32) బందరుపురమునకు సమీపముననున్న శివగంగయను ప్రదేశమున నేటికి నుద్దండభారతుల సమాధి నిలచియున్నది. అట్లుద్దండనృసింహభారతులఁ బట్టభద్రులగావించి విరూపాక్షశాస్త్రి యెప్పటియట్ల మంత్రిపదముననిలచియుండెను. అట్లు విరూపాక్షశాస్త్రి వీరలకడ రెండు సంవత్సరముల మూడుమాసముల పదునైదు దినములు మంత్రిపదమున నిలచియుండె. కాని యాకాలమంతయు శ్రీపీఠాధీశ్వరులువ్యాధిచేఁబీడితులై యవసానకాలమునఁ దమయంతేవాసియగు నభినవ శంకరభారతులకు (34) పీఠమునప్పగించి సిద్ధిఁబొందిరి. ఈయభినవ శంకర భారతీస్వాములవారు విరూపాక్షశాస్త్రియొక్క స్వరూపస్వభావముల బాగుగగుర్తె

రింగినవారలగుటచేఁ బీఠవ్యవహారములు జాగరూకతతోఁ బరిపాలింప మొదలిడి యందుఁ దొలుదొలుత నుద్దండభారతులవలనఁ దమగురుస్వాములవారు గ్రహించిన పత్రములఁ జూడగోరి విరూపాక్షశాస్త్రిని ప్రశ్నింప నాతఁడాపత్రముల నెఱుంగననియెను. ఆపత్రములలో ముఖ్యములు:—౧ బుక్కభూపాలునిచే శ్రీవిద్యారణ్యులవారికీయంబడిన బహుమానపత్రము. ౨ పుష్పగిరి పీఠస్థులు వ్రాసియిచ్చిన యొడంబడిక పత్రము. 3 తెలంగాణా కృత్రిమసన్యాసి వ్రాసియిచ్చిన వినయపత్రిక. అందులకు శ్రీవారాగ్రహముఁ జెంది విరూపాక్షశాస్త్రిని యుద్యోగమునుండి తొలగించిరి. అందులకాతఁడు గనలి తానుఁ బోవుచుఁ దనకుఁ దోడుగ మఱితొమ్మండుగురిని పీఠపరివారమునుండి లేవదీసికొనిపోయి శ్రీవారిపై యాకాలమున సంచారము చేయుచుండిన న్యాయస్థానమున వ్యాజ్యముసేసెను. వ్యాజ్యవిషయమేమన:—సిద్ధిపొందినస్వాములవారికిఁ బీఠమిప్పించినచో వారలుదనకు నిచ్చెదమని వ్రాసియిచ్చిన నూటయిరువదియైదు వరహాలున్ను, సిద్ధిపొందిన స్వాములవారికాలమునఁ దనతోఁ గలసి పదిమందికి నీయవలసిన జీతములు నిప్పించవలయునని. తమపీఠమునకు సంబంధించిన దస్తావేజులన్నిటినిచ్చినచో జీతములిచ్చుటకు నభ్యంతరములేదని స్వాములవారివాదము. ఈవాదప్రతివాదములు న్యాయస్థానమున విచారింపఁబడినవి. నౌకరులు దమనౌకరినిఁ జేసియున్నందున వారివారిజీతములువారలకు నీయవలయుననియు, అక్రమపు కార్యములకు బహుమతులిచ్చెదమను యొడంబడిక యక్రమమగుటచే నట్టి బహుమతులియ్య నక్కరలేదనియును, విరూపాక్షశాస్త్రి యాదస్తావేజుల నపహరించినట్లు సాక్ష్యములేక ఋజువుకానందున నందులకాతఁడు బాధ్యుఁడుగాడనియునుఁ దీర్మానము సేయఁబడెను. ఆవిరూపాక్షశాస్త్రియు నతని యనుచరులునుఁ దమకు రావలసిన పైకమును స్వాములవారికడనుండి దీసికొని యెచ్చటికిఁబోయిరో తెలియరాదు. పత్రములేమాయెనో యంతకంటెనుఁ దెలియలేదు. గాని యవి యెచ్చటికిఁ జేరెను? విరూపాక్షశాస్త్రి యెటనుండివచ్చెనో యచటికే చేరెననుటలో సందియమెంతమాత్రమును లేదు. విరూపాక్షశాస్త్రినిఁ బంపిన హంపిపీఠమను కృత్రిమపీఠముదగ్గరకుఁ జేరెను, ఆపత్రముల నచ్చటనే చేర్చెను. అయ్యవి యిప్పటికి నాకృత్రిమ పీఠముకడనే యున్నవి.

శృంగేరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠమప్పటినుండియు నుత్తరసర్కారులలోన సంచరింపుచువచ్చెను. ఇదియు శ్రీపీఠాతిశయాభిభవకాల ప్రారంభము. అనంతరము

శాం॥ శ॥ 2333 క్రీ. వె. 1824వ వత్సరమున నభినవోద్దండ నృసింహభారతులు(35(విశాఖపట్టణము జిల్లాలోని విజయనగరపురమున సిద్ధిపొందిరి. వీరియొక్క సమాధి నేటివఱకు నక్కడ నిలచియున్నది. అప్పటికి వారిశిష్యులగు నభినవోద్దండ బోధానంద విద్యాశంకరభారతులనువారు గోదావరిజిల్లాలోనుండిరి. గురువుల నిర్యాణానంతరము శ్రీపీఠము విశాఖపట్టణపు కలక్టరుగారి యుత్తరవుప్రకారము విజయనగరపు పోలీసువారి యధీనమునందుండెనని తెలిసికొని విశాఖపట్టణపు కలక్టరుగారిని గలిసికొన వారలాపీఠమును వీరలకప్పగింతపెట్టవలయునని పోలీసు హెడ్కాన్స్టేబిలునకు నుత్తరవుసేయ శ్రీపీఠముస్వాములవారి యధీనముసేయబడి విజయనగర సంస్థానాధీశులగు శ్రీనారాయణ గజపతిరాజు మహారాజావారి పురస్సరముగ విద్వజ్జన మహాజనులచే స్వాములవారు పీఠమునందభిషిక్తముసేయబడిరి. విశాఖపట్నంజిల్లా మేజస్ట్రేటువారి యుత్తరవుపత్ర మిచట పొందికసేయబడుచున్నది.

Sealed విశాఖపట్నంజిల్లా మేజస్ట్రేటువారి ముద్ర—మహారాజశ్రీ రాబర్టు బయార్డు యిస్క్వయరు విశాఖపట్నంజిల్లా కలక్టరు అండ్ మేజస్ట్రేటుదొరగారు.

శ్రీవిరూపాక్షం బోధానంద విద్యాశంకరాచార్యుల స్వాములవారికి వ్రాయించిన వుత్తరం. యీనెల ది ౭ తారీఖున మీరు వ్రాసిపంపించిన అర్జీ ప్రవేశమైనది. శిద్ధినొందిన శంకరాచార్యుని (చిరిగినది) రితా॥ వున్న దేవతార్చన సామగ్రిన్ని సామానుతా॥ ఖరిదిద్రవ్యమున్ను మీకు యిప్పించడంకు అంగీకరించడమయినది. దేవతార్చన సరంజాం మీకు అప్పగింతపెట్టి రసీదుపుచ్చుకునేలాగ్ను విజయనగరం టవునుపోలయిసు గోడే తమ్మయ్యకున్ను సరంజాం అమ్మకంతాలూకుచేరిన రొఖము ద్రవ్యం మీకు యిచ్చేలాగున రాచాబత్తుల రామయ్యకున్ను హుకుములు జారీచేయించడమయినది. గనుక మీరు దేవతార్చనసామానున్ను సరంజాం ఖరిదితా॥ వగయిరామున్ను మీరు సదరు ఆసామీలవల్ల పుచ్చుకుని అందుకువాల్లకు రశీదులు యిప్పించవలెను. వాల్తేరు మేజస్ట్రేటు అఫీసు. ది ౭ యేప్రిల్ ౧౮౨౪ సం॥ పార్ధివ సం॥ చయిత్ర బ॥ ౪ గురువారం స్న ౧౨౩౩ ఫసలీ.

(Signed) Illegible. చిర్గినది (Sd) Illegible. O. S. 127/12 నం॥24కు 31—7—12. Sealed District Munsiff Court, Rajahmandry. Received 31 July 1912. True Copy. Sd. R. Veeranukayya. Supdt.

అభినవోద్దండ బోధానంద విద్యాశంకర భారతులవారిచే నృసింహాశంకర భారతులు (36) శ్రీపీఠమునం దభిషిక్తము సేయఁబడిరి. వీరలకు నుద్దండ శంకరులు, సచ్చిదానందులు, బోధానందులు, అభినవశంకర భారతులను నలువురు శిష్యులు. అభినవశంకరభారతులు శ్రీపీఠమునం దభిషిక్తము సేయఁబడిరి. (37) వీరలకు సచ్చిదానంద భారతులు, నృశింహాశంకర భారతులను శిష్యులిద్దరుండిరి. అందు సచ్చిదానందభారతులు జ్యేష్ఠులుగాన శ్రీపీఠమునందుఁ గనిష్ఠులగు నృసింహాశంకర భారతుల (38) నభిషిక్తముసేసి విజయనగరమున సిద్ధిపొందిరి. వీరియొక్క సమాధి నేటికిని విజయనగర పురమునఁ జూడనగును. పిమ్మట నృసింహాశంకరభారతులు విద్యాశంకర నృసింహభారతులను (39) శ్రీపీఠమునం దభిషిక్తము సేసి విజయనగర పురాధీశులవలన శాశ్వత భిక్షాకట్నమును గ్రహింపుచు విశ్రాంతి చెందిరి. విద్యాశంకర నృసింహభారతులకు నభినవోద్దండభారతులనుఁ బౌరుషనామముగూడ వ్యవహారమునఁ గనుచున్నయది. ఏలనన వీరికాలమున వితంతూద్వాహ ప్రచారము బయలువెడల నట్టి తరుణమునఁ దత్ప్రచారకుల శాం॥ శ॥ 2390. క్రీ. వె. 1881 సంవత్సరమునఁ గొందరి శాశ్వతముగనుఁ గొందరిఁ దాత్కాలికంబుగను బహిష్కారము గావించిరి అందులో నొకడగు నాత్మూరి లక్ష్మీనరసింహమనుఁగోమటి శ్రీవారిపై రాజమండ్రి కలక్టరుగారివద్ద నభియోగమునుఁజేయ నద్దానిని కలక్టరుగారు విచారించి పీఠాధికారులకు నట్టి యధికారముండుటను గుర్తెరింగి యా యభియోగమునుఁ దోసివేసిరి. పిమ్మట నాయభియోగము తిరుగ మదరాసుహైకోర్టులో నిద్దరు న్యాయాధిపతులచే విచారింపఁబడి శ్రీపీఠమునకుఁగల బహిష్కార శాసనాధికారాదికమంతయు నిర్ణయింపఁబడెను. కాని యీ తీర్మానమున మూడు విశేష చమత్కారములు గననగును, ౧ శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీపీఠమను పేరునకు మారుగ నభినవ విరూపాక్షమను నామాంతర మారోపణము సేయఁబడెను. ౨ ఈ పీఠమునకు నుత్తరసర్కారులందు శాసనాధికారమని యుదహరింపఁబడినది. 3 ఈ పీఠము స్మార్తసంఘమునకుఁజేరిన నారుమఠములలో నొక్కటియని యుదహరింపఁబడియున్నది. ఈ మూఁడు విశేషములు న్యాయాధిపతులచే నేకారణముచే నుదహరింపఁబడినవో యట్టి కారణములు దెలియరావు. మిగిలిన యైదు మఠములెవ్వియో యెఱుంగుటకుఁగూడ నవకాశము చాలకున్నది. ఏది యెట్లులైననుఁ బీఠ

స్థులు మాత్రము శాసనాధికారముగలవారని నిర్ధారణ సేయఁబడుటచే నెల్లరును సంతసమునొంది మిన్నకుండిరి. శ్రీపీఠ పరిస్థితులు మరుగుపడియుండుటచే నీ మూఁడు విషయములు యథార్థములని గ్రహింప నవకాశమప్పటికి లేకుండెను. పై నుదహరింపఁబడిన యుద్దండభారతులయొక్క తుల్జాపూరు శ్రీముఖమువలనను ఇంకా యిట్టి పత్రములవలనను పై మూఁడు విశేషములు సత్యేతంములని ప్రాజ్ఞులెల్లరునుఁ దెలిసికొనగలరు. ఏది యెట్లులైనను 6-వ మద్రాసు తీర్పునకును శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీపీఠమునకునుఁ గల సంబంధమునుఁ బ్రదర్శింప నభినవ విరూపాక్షమను నామముగూడ నీ పీఠమునకొక నామముగ నెల్లపుడును స్మృతియందుంచుకొనఁబడవలయును ఇఁక వీరికాలమున నొక విశేషము పుష్కలముగ గమనింపవలసినది యున్నది.—వీరలు 1882 వ వత్సరమున బెజవాడపురమును శ్రీ పీఠముతోఁ జేర నచటికి పుష్పగిరి దుర్మార్గులుగూడఁ దమపీఠముతోఁ జేరి వీరలఁ బలువిధముల హింసింప మొదలుపెట్టిరి. ఇట్టిదుర్మార్గము లోకవిదితముగాగ బందరుపుర వాస్తవ్యులగు విద్వన్మహాజనులు యావన్మందియు శ్రీపీఠమును బందరు పురమునకుఁ గొంపోయి నిజానిజముల లెస్సగ విచారించి యొకవిజ్ఞప్తిని 4-1-1883 వ తేదీని వ్రాసి శ్రీపీఠాధీశ్వరులకు సమర్పించిరి. అందలి విషయమిత్తెఱంగునఁ బరగుచున్నది.

"శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య * * * శ్రీ శృంగగిరి విరూపాక్ష పీఠాధికార శ్రీ మదభినవోద్దండ శ్రీ బోధానంద శంకర భారతీ గురుస్వాములవారు ముఖ్య పూజనీయులనిన్ని పుష్పగిరివారితో మనకు నిమిత్తంలేదనిన్ని మచిలీపట్నం కాపరస్తులయిన అశేషగృహస్థులున్ను సమాఖ్యచేత పెద్ద కోటలో నిశ్చయించుకున్న కాగితము."—౪ వ జనవరి ౧౮౮౩ సం॥ ౪౦॥

పిమ్మట నీయభినవోద్దండబోధానంద భారతీస్వాములవారు పురఫ్ విద్యాశంకర నృసింహభారతీ స్వాములవారు శాం॥ శ॥ 2405 క్రీ. వె. 1896 వ వత్సరమున దమయంతేవాసియగు విద్యానృసింహశంకరభారతీస్వాములవారిని (40) గోదావరి జిల్లా యమలాపుర గ్రామమున శ్రీపీఠమునకుఁ బట్టాభిషేకముసేసి విశ్రాంతిచెందిరి. విద్యానృసింహశంకరభారతీస్వాములవారికాలమున శాం॥ శ॥ 2415 క్రీ. వె. 1906 వత్సరమునఁ జైత్రమాసమున రాజమహేంద్రవరమున దేశిరాజు బాపయ్య, కందుకూరి వీరేశలింగము అను నిద్దరు గవర్నమెంటు కాలేజీ యుపాధ్యాయులు శిఖా

యజ్ఞోపవీతములఁ ద్రెంచికొని బ్రహ్మసమాజప్రవిష్టులైరి. అంత నక్కడి కళాశాల యందలి విద్యార్థులెల్లరును బురజనులలోఁ గొందఱును బైద్వాంధ్యము ననుకరింప సంసిద్ధులైరి. అద్దానికి నాపురపు విద్వజ్జనమహాజనులు వెఱగుఁజెంది శ్రీపీఠాధీశ్వరులఁ దమయాపదనుఁదొలగింపఁ బ్రార్థించి తమపురమునకుఁ గొంపోయిరి. శ్రీవారు దమయావచ్ఛక్తిని వినియోగించిరి. కాని ప్రయోజనము లేకపోవుటయు టుండ నచ్చటి దుండగీడులయొక్క దుర్మార్గముచే శ్రీవారు సన్యాసమందిరమునుండి పాదుకలు చేతఁబట్టుకొని పరుగిడవలసినంతి దురవస్థ దటస్థమయ్యెను. అంత శ్రీవారట్టి దుస్థితినుండి ధర్మమునుఁగాపాడ శ్రీబోధానంద భారతీస్వాములవారు దక్క వేరొకరు సమర్థులుగారని యెంచి వారల నచిరకాలములో రాజమహేంద్రవరము రావలసినదిగా విజయనగరమునకుఁ దంతివార్తనంపిరి.

శ్రీబోధానంద భారతీస్వాములవారు:—ప్రకృతమున నీబోధానంద భారతీ స్వాములవారి యోగ్యతావిశేషము నొకింత నిరూపించుట యనవసరముగాదు. కావున నద్దాని నొకింత నిరూపించుచున్నారము. వీరలకు శ్రీరాజ్ఞీ నృసింహమహాగ్నిచిత్తననది పూర్వాశ్రమ నామము. ఉత్తరసర్కారులందు వీరలను రాణీచయనులుగారను వాడుకతో నెఱుంగని పండితపామరులెవ్వరునుండరు. వీరలు పరమపావనమగు హారిత వంశమున జనించినవారు. పూర్వము జయపురాధీశ్వరుడగు జయసింహునిచే నశ్వమేధయాగమునుఁ జేయించిన యుపాధ్యాయుల కారవపురుషులు. బ్రహ్మచర్యము వేదశాస్త్రాధ్యయనము సేయుటయేకాక బహుపురాణేతిహాసాగమములఁ జదివి యందలి తత్త్వమును లెస్సగ గుర్తెరింగినవారలు. గృహస్థాశ్రమమున మహాక్రతువుల నొనరించి యశమునుఁ గైకొన్నవారలు. స్కంధత్రయాత్మకమగు జ్యోతిషమున నకలంక ప్రజ్ఞనుఁబడసి యపూర్వమగు గణితమార్గములఁ బ్రదర్శించి యితరులకజేయమగు పదవి నధిష్ఠించి దైవజ్ఞసార్వభౌమ సర్వతంత్ర స్వతంత్ర యను బిరుదములఁ బరిషణ్మధ్యమున నందినవారు. సాంగముగను సరహస్యముగను మంత్రశాస్త్రమునుఁ దెలిసికొని శుభాగమపంచకానుసరణంబగునట్టియుఁ బరిశుద్ధమగునట్టియు దక్షిణాచారము నాంధ్రదేశమునఁ బ్రవర్తింపఁజేసినవారలు. వీరలకుఁ గల్యాణానందనాథులని శ్రీవిద్యా దీక్షానామము. సాంఖ్యదర్శనమను గ్రంధమును రచించి శ్రీ పీఠాధీశ్వరులవలన "సాంఖ్యాచార్య" యను బిరుదమునుఁ బడసినవారలు. విజయనగర పురాధీశులగు

శ్రీయానందగజపతి మహారాజావారి యాస్థానవిద్వాంసులును. వీరలు ప్రస్థానత్రయ శాంతినిఁగూడఁజేసిన మహనీయులు. వీరలు విశ్వావసు సంవత్సర పుష్యమాసమున సంక్రాంతి దివసములలో (క్రీ. శె, 1906) విజయనగరపురంబున యథావిధి సన్న్యాసంబు సేకొని దండకమండల్వాదుల గ్రహించి విజయనగర సంస్థానాధీశులచే గౌరవింపఁబడుచుండిన శ్రీసచ్చిదానంద భారతీస్వాములవారికడ ప్రణవమహావాక్యోపదేశంబునుఁబొంది శ్రీబోధానంద భారతులను యోగపట్టముచే నభిషిక్తులై తమగురువుల యనుజ్ఞవడసి యథావిధి దండాదులఁ ద్యజించి సుఖంబున నుండెడివారలు. వీరలు శ్రీపీఠాధీశ్వరుల యాహ్వానమునుఁ జేకొనిన దత్క్షణమే పయనమై మఱునటి దివసమునకు రాజమహేంద్రవరము సేరిరి. పిమ్మట శ్రీ పీఠాధీశ్వరుల యాజ్ఞవడసి మహోపన్యాసముల గావించి పదునైదు దివసములలో రాజమహేంద్రవరపుఁగలకలము నుపశమింపఁజేసి ధర్మవిప్లవమురాకుండ గాపాడుటచే మూఁడవవాదు మరల జందెమును ద్రెంచుటలేదు. పిమ్మట బొంబాయి నగరమున జ్యేష్ఠశుద్ధ పాడ్యమికి పిమ్మట ద్వారకాపీఠస్థుల శాసనముపై యొకజ్యోతిశ్శాస్త్రసభ జరుపదలచియందులకై శ్రీపీఠాధీశ్వరులకు నాహ్వానమునంప శ్రీపీఠాధీశ్వరు లీబోధానంద భారతీస్వాములవారు జ్యోతిశ్శాస్త్రమున నసమాన పాండిత్యమునుఁగలిగి దైవజ్ఞ సార్వభౌములను మహాయశంబునుఁ బడసినవార లగుటచే వారలను శ్రీ పీఠాధీశ్వరులు దమకుఁ బ్రతినిధిగా నియమించి యందులకై శ్రీముఖము నొసంగి వైశాఖ శుక్లాష్టమీ సౌమ్యవాసరమున నంపించిరి. శ్రీ బోధానంద భారతులన్నో పూనాపట్టణమున నివసించియుండి సభాకాలములకు బొంబాయినగరమునకుఁ బోయి వచ్చుచుండెడివారలు. దానంజేసి పూనాపట్టము వాసస్థానముగనుండి యలరారుచుండెడివారలు.—

శ్రీ సచ్చిదానంద భారతీస్వాములవారు:—శ్రీ బోధానంద భారతీస్వాములవారు విజయనగరమునఁ దురీయాశ్రమంబు సేకొనినప్పుడు వారలకు శ్రీసచ్చిదానంద భారతు లుపదేశము నను గ్రహించిరని చెప్పఁబడెను. వారల గురుపారంపర్యమొకింత యిచ్చట నిరూపించుట యవసరము. ఈసచ్చిదానంద భారతులకు గార్హస్థ్యమున ఉపాధ్యాయుల సుబ్బారాయుడుగారను వ్యవహారము. వీరలు సాంగవేదాధ్యయన సంపన్నులు. వీరలు వైరాగ్యాతిశయముమీరఁ దురీయాశ్రమంబు సేకొని పూర్వాశ్రమంబున శ్రీరాజ్ఞీ అనంతరామ శాస్త్రిగారను వ్యవహారము గల్గిన

శ్రీబోధానంద భారతీస్వాములవారివలన నుపదేశమునుఁ గ్రహించిరి. ఈ అనంతరామశాస్త్రిగారు పై రాజ్ఞీచెన్నులుగారికి తండ్రియే. ఇయ్యనంతరామ శాస్త్రిగారును మహావిద్వాంసులు. వైరాగ్యాతిశయమువలనఁ దురీయాశ్రమము నేకొని పూర్వాశ్రమమున కోడమంచిలి కాపురస్థులైన రేగళ్ల రామయ్యగారు (అబ్బిశాస్త్రిగారు) అను వ్యవహారముగల్గిన శ్రీసచ్చిదానందభారతీ స్వాములవారికడ నుపదేశమును గ్రహించినవారలు. శ్రీసచ్చిదానంద భారతులన్ననో విజయనగరమున సిద్ధిపొందిన శ్రీపీఠాధీశ్వరులగు శ్రీమదభినవశంకర భారతీస్వాములవారివలన నుపదేశమును గ్రహించిరి. ఇయ్యభినవశంకర భారతీస్వాములవారికి ఆకొండి వెంకన్నశాస్త్రిగారని పూర్వాశ్రమనామము. ఇయ్యభినవశంకర భారతీ స్వాములవారి జ్యేష్ఠశిష్యులగు సచ్చిదానంద భారతీస్వాములవారి ప్రశిష్యులగు సచ్చిదానంద భారతీస్వాములవారికి శిష్యులీబోధానంద భారతీస్వాములవారు. దానంజేసి శ్రీపీఠాధీశ్వరులగు శ్రీవిద్యానృసింహశంకర భారతీస్వాములవారికి పారంపర్య మర్యాదననుసరించి శిష్యులేయగుచున్నారలు. దానంజేసి శ్రీవారిచే నొసంగబడిన శ్రీముఖమునందిట్లు నిర్వచింపఁబడియున్నది. "శ్రీవిద్యానరసింహశంకర భారతీజగద్గురు స్వామిభిః సర్వతంత్రస్వతంత్ర దైవజ్ఞసార్వభౌమసాంఖ్యాచార్య బిరుదాంకితాస్మత్ప్రియతమాంతేవాసి పరమహంస పరివ్రాడ్బోధ నంద భారతీస్వామినేకృతానేక నారాయణస్మరణ పూర్వకం ప్రదత్తేయం శ్రీముఖపత్రికా".

శ్రీబోధానంద భారతీస్వాములవారిని జ్యోతిశ్శాస్త్ర సభకు నంపినపిదప శ్రీపీఠాధీశ్వరులు చాతుర్మాస్యదీక్ష జరుపుటకుగాను రామచంద్రపురం తాలూకా మండపేట గ్రామముసేరి దీక్షజరపుచు శా॥ శ॥ 2415 పరాభవ సం॥ ర॥ ఆషాఢ బ॥ ౧౪ శుక్రవారమున (20-7-1906) సిద్ధినొందిరి. సిద్ధినొందుటకు ముందు వారిచే వ్రాయించబడిన విల్లు ననుసరించియు వాగ్దానము (Oral Will) ననుసరించియు మండపేట గ్రామస్థులచే నాలుగుస్థలములకు శ్రీబోధానంద భారతీస్వాములవారి నుద్దేశించి వర్తమానములంపఁబడినవి. అందొకతంతి విజయనగరమునుండి పూనాపట్టణమునకుఁ జేర వద్దానిపై శ్రీబోధానంద భారతీస్వాములవారు వెంటనేబయలుదేరి శ్రీపీఠాధీశ్వరులు సిద్ధినొందిన యేడవదివసమునకు మండపేట గ్రామమునకు విచ్చేసిరి. అప్పటికి శ్రీపీఠము గ్రామోద్యోగులగు మునసబు కరణముల యధీనమున నుంచఁబడి

సర్కారువారిచే సంరక్షింపఁబడుచుండెను. పిమ్మట సర్కారు ఉద్యోగస్థులు శ్రీ బోధానంద భారతీస్వాములవారి యధికారాదికమును లెస్సగ విచారించుటయేకాక లేటు స్వాములవారి విల్నామాన నుసరించి మండపేట గ్రామస్థుల యభిమతమునుఁ బడయుటయేకాక, విశాఖపట్నం, గోదావరి, కృష్ణ జిల్లాలలోని వారలఁ బెక్కులు విద్వజ్జన మహాజనుల ప్రార్థననుఁ గైకొనియు శ్రీపీఠమును 30-7-1906 వ తేదీని యప్పగించుటయేకాక దగ్గరనుండి సామ్రాజ్యాభిషేకమునుఁ జేయించిరి. ఈ బోధానంద భారతీస్వాములవారలీ శ్రీపీఠమున శ్రీవిద్యారణ్యులవారికి నలువది యొకటవ పురుషులుగ నలరారుచున్నారలు, శ్రీపీఠచారిత్రమునందు వీరికాలమున నెక్కుడు విశేషములు జరుగుటచే నట్టియతిశయములనొకింతనిరూపించెదము. వీరలు పీఠము నధిష్ఠించుటకుఁ బూర్వమే దండత్యాగమును యథావిధి విజయనగరమునఁ జేసిరి. అద్దాని నవకాశాభావముగఁ జేకొని యసూయాగ్రస్తులు గొందఱు గాకినాడపురవాసులు విదండికిఁ బీఠాధికారము గలదాయను ప్రశ్నంబును వైచుచుఁగొన్ని తావులకుఁ దమవిజ్ఞప్తులనంపికొనిరి. అవ్వానికిఁగొందఱు విదండికిఁ బీఠాధికారము లేదను పాడిమాటల నిష్ప్రమాణకముగఁ జిత్రించిపంపించిరి. అవ్వానిఁ జేకొని వారలచ్చటచ్చట శ్రీపీఠప్రచారమునకు నడ్డుదగులుచువచ్చిరి గాని యదియంతయు సర్వవిధముల నిష్ఫలమైనదని యెల్లరకునుఁ దెలిసినవిషయమే. ఇఁకనీ బోధానంద భారతీజగద్గురు స్వాములవారు శా॥ శ॥ 2416 (క్రీ. శె. 1907) వ వత్సరమున గోదావరిజిల్లా అమలాపురం గ్రామమునఁ జాతుర్మాస్య దీక్షనుఁ బ్రారంభించిరి. ప్రారంభించినదాదిగ శ్రీవారు వ్యాధ్యావిష్టులై యెక్కుడుబాధనుజెందియున్నవారలు. అట్టితరుణమున వాధూల గోత్రోద్భవులగు గంటి బాలకామేశ్వరశర్మయను యువకుడు వివిదిషాసన్యాసము నపేక్షింపుచు శ్రావణ శు ౧౦ మీా భానువారముసాయంకాలమున శ్రీపీఠసన్నిధిసేరెను. పిమ్మట నాయువకుడు శ్రీపీఠాధీశ్వరులకుఁ దన యభిప్రాయమును వెల్లడించుటయుఁ దదనంతరము శ్రీపీఠాధీశ్వరులకుఁ బ్రాణభీతి గలుగుటయుఁ దటస్థమయ్యెను. అంత త్రయోదశీ సౌమ్యవారము సాయంకాలమొక విద్వజ్జన మహాజనసభ సమావేశము సేయఁబడి యందు శ్రీపీఠాధీశ్వరులచేఁ నొక వీలు వ్రాయించఁబడి యందీయువకుడు శ్రీపీఠాధీశ్వరత్వమునకు నుదహరింపఁబడియె. అంతసభాసదులాయువకు లెవ్వరని యడుగ తత్సాన్నిధ్యమున నిలచియున్న యువ

కుని శ్రీపీఠాధీశ్వరులు చూపిరి. అంతనా సభాసదులా యువకునిఁ బలువిధములఁ బరీక్షింపనట్టి కాల మొక మూఁడుగంటలు పట్టెను. అంత నాలమూరు రామచంద్రరావు గారను సెకరటరీ సబు మేజస్ట్రేటు గారు సభ్యులతోఁ సంప్రతించి సభ్యులయనుమతి నిట్లు వక్కాణించిరి. "వీరలకు సన్యాసము సేకొనుటకుఁగాని, వీరిని పీఠాధిపతిగ మనమెన్నుకొనుటకుఁగాని యధికారము చాలదనుటకు సభ్యులకు నోరాడదు. కాని శ్రీవారొక వారమురోజులు గడచిన వెనుక వీరికి నాశ్రమమిప్పింపవలయునని సభవారి తలంపైయున్నయది"-అంత నా యువకుడు సభవారి నుద్దేశించి రామచంద్రరావు గారితో నిట్లనియె. "వారము రోజులనుటలో మీ యభిప్రాయ మేమై యుండును. నా కర్హత లేదనుటకాక మృదుమార్గమా? లేక మరియెద్దియైన యొకటియా? అధికారము లేదని సభ్యులనిన చో నేను సభ్యుల వేరువిధమునఁ దలంచువాఁడనుగాను. సభ్యులు నిష్పక్షపాతముగను నిస్సందియముగనుఁ బలుకవలసినదే". అందుపై నయ్యది యొక లౌకికమునుఁ గూర్చి పలికితిమిగాని మీకు నర్హత లేదనుటకు మాకు నెంతమాత్రము నోరాడదు. అయ్యది శ్రీపీఠాధీశ్వరులకు మేము ప్రత్యేకముగఁ జేసికొను విజ్ఞప్తి యని నుడివిరి. అంత సభ ముగిసెను. శ్రీపీఠాధీశ్వరులకుఁ బ్రాణభీతి మిక్కుటమయ్యె. అంతనటకు దరినున్న పేరూరు విద్వాంసులకు వర్తమానము సేయ వారలందరు వచ్చి యాయువకునికి యథావిధి యాశ్రమస్వీకారము సేయించి దండకమండల్వాదుల గ్రహింపఁ జేసి శ్రీపీఠాధీశ్వరులకడ నుపదేశముకొఱకు మంగళవాద్య పురస్సరంబుగ దోడ్కొనిపోయిరి. శ్రావణ శు॥ ౧౮ గురువారము మధ్యాహ్నము రెండుగంటలకు శ్రీపీఠాధీశ్వరులు ప్రణవ మహావాక్యోపదేశాదికమును గావించి శ్రీకల్యాణానంద భారతియను యోగపట్టాభిషిక్తుఁ జేసి శ్రీమహాకామేశ్వరీవర దేవతాపూజనంబు సేయించి మరల సాయంకాలమున విబుధలోక సమక్షమున యోగపట్టమును వ్రాయింపించిరి. పిమ్మట పరదేవతాకటాక్షముచే శ్రీపీఠాధీశ్వరులు స్వస్థతనొంద శ్రీవారి యనుజ్ఞవడసి శ్రీకల్యాణానందభారతులు ఆశ్వయుజ బహుళంబునుండి అమలాపురం తాలూకా పేరూరు గ్రామమున సుఖమున నిలచిరి.

1908 సం॥ రం॥ అసలు నెం 8 రు గోదావరిడిస్ట్రిక్టు కోర్టు—జగద్గురు శ్రీ బోధానంద భారతీ స్వాములవారిని వారి ప్రియతమాంతేవాసియగు శ్రీకల్యాణానంద భారతీ స్వాములవారిని ప్రతివాదులుగాఁ జేర్చి వకోడిస్వామియను సుప్రసిద్ధ వ్యవహార

ముగల శివానంద సరస్వతియను నాతడు శివానంద శంకరభారతియను పేరుపెట్టుకొని అభినవ విరూపాక్షమను హైకోర్టు 6 మద్రాసు వ్యవహారముగల శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠమున్ను అందుకు సంబంధించిన ఆస్తికిన్ని తనకు హక్కును స్థిరపరచి సదరు ఆస్తిని ఖర్చులతో తనపరం చేయవలయునని దావా తెచ్చెను. అందు వాదియొక్క వాదమేమనగా:- "శ్రీమదభినవ విద్యానృసింహ శంకరభారతీస్వామి దావా పీఠమునకు అధికారిగా ఉండేవారనిన్ని ఆస్వామి వాదికి విధ్యుక్తముగా 1916 సం॥ మార్చి 27 తేదీని సన్యాసం ఇప్పించి శ్రీశివానంద శంకర భారతీస్వాములవారుఅనే పేరుఇచ్చి తమ శిష్యులుగా ఏర్పాటుచేసికొనినారనిన్ని వారికి ఈవాదితప్ప ఇతరవారసులు లేరనిన్ని ఆస్వామి 1916 సం॥ జూలై 20 తేదీని మండపేట గ్రామములో గలరావల్ల హఠాత్తుగా చనిపోయినారనిన్ని 1వ ప్రతివాదిగారు ఈవాది గురువుగారు చనిపోగానే ఆగ్రామ కాపురస్థులను మోసముజేసి పీఠమునకు తమరే హక్కుదారులు వారసులు అనిన్ని చెప్పి పీఠము స్వాధీనపరచుకొనినారనిన్ని పీఠము పుట్టినప్పటినుంచి అప్పటిపీఠాధిపతులవల్ల విధ్యుక్తముగా శిష్యులుగా చెయ్యబడినవారే పీఠమునకు హక్కుదారులనిన్ని 1వ ప్రతివాదిగారి గురువుగారు సజీవులయి యున్నారనిన్ని దావాపీఠమునకు ప్రతివాదిగారికి హక్కు లేదనిన్ని దావాపీఠము 2వ ప్రతివాదిగారి కివ్వడపు ఉద్దేశముతో 1 ప్రతివాదిగారు సన్యాసము నిప్పించినారనిన్ని ప్రతివాదిగారికిగాని వారి గురువుగారికిగాని పీఠమునకు ఏమీ అధికారము లేదనిన్ని ఎన్నిసార్లు అడిగినను 1 ప్రతివాదిగారు పీఠము ఇవ్వలేదనిన్ని".

ప్రతివాదియొక్క ప్రత్యుత్తరము:- వాది దావాసంగతు లబద్ధమనిన్ని వాదిదావానిర్వహించ నేరదనిన్ని ఈవాదికి లేట్ శ్రీ విద్యానృసింహ శంకరభారతీ జగద్గురు స్వాములవారు సన్యాసము ఇప్పించినట్లున్ను ఈవాది వారి శిష్యులైనట్లున్ను చెప్పే సంగతి నిజముకాదనిన్ని, ఈవాది షుమారు 3 సం॥ 6 మాసములక్రిందట అనగా క్రోధిసం॥ ఆషాఢశుద్ధ పౌర్ణమాస్యరోజున సికిందరాబాదులో ముకుందానందసరస్వతీ స్వామిఅనే గాడసన్యాసివల్ల సన్యాసము పుచ్చుకొన్నాడనిన్ని, అందువల్లనే సరస్వతీ పేరుతో వ్యవహరించుచున్నాడనిన్ని దావాచేయుటకుగాని ఈపీఠమునకు వచ్చుటకుగాని ఈవాదికి ఏమీ హక్కు లేదనిన్ని ఇంతవరకు పీఠముఖాళీచేసిన పీఠాధికారి శిష్యునకుమాత్రమే పీఠం రావలసినదని చెప్పేసంగతి నిజముకాదనిన్ని లేటుస్వాములవారి

వల్లవ్రాయబడి 1906 జూలై 19 తేదీగల వీలులో తెలియజేసిన అధికారమును బట్టి మండపేట గ్రామకాపురస్థులు 1వ ప్రతివాదిగారికి పీఠాధిపత్యము ఇచ్చినారనిన్ని లేట్ స్వాములవారు ఆరోజుననే మూజువానీ వీలు 1 ప్రతివాదిగారికి పీఠము ఇవ్వవలసినదని చెప్పినారనిన్ని తమ అనంతర పీఠాధికారిని ఏర్పరచుటకు తమమతస్థులలో కొందరికి అధికారముబట్టి లేట్ స్వాములవారికి అధికారముగలదనిన్ని లేట్ స్వాములవారి వల్ల స్పెషల్ అధికారము ఇవ్వబడకపోయినప్పటికి వారు మండపేట గ్రామములో సిద్ధిపొందుటచే ఆగ్రామస్థులు చేసినఏర్పాటు శాస్త్రసమ్మతమయినదనిన్ని చెల్లదగుననిన్ని ఈవాది సికిందరాబాదులో సన్యాసము పుచ్చుకొన్న కొద్దిరోజులలోనే తన దండకమండలవులను పారవేసి జుట్టు పెంచుకొని జంధెము వేసికొని వంట బ్రాహ్మడిగా పనిచేసినవాడనిన్ని అందువల్ల అతనికి సన్యాసము చెడిపోవడమున్ను బహిష్కారుడు పతితుడు అయినాడనిన్ని కాబట్టి పీఠాధికారమునకు వాది అర్హుడుకాడనిన్ని తర్వాత కొంతకాలమునకు స్వయముగా సన్యాసివేషమువేసి సన్యాసివలె ప్రవర్తించినాడనిన్ని ఇతను కేవలము అనర్హుడనదగలవాడనిన్ని ప్రతివాది తెలియచేసిరి.

తీర్మానము:—ఈదావా మహారాజశ్రీ దివాన్ బహద్దరు యమ్ ఓ. పార్థసారథిఅయ్యంగారు అవర్గల్. యమ్. ఏ. యమ్. యల్. డిస్ట్రిక్టు జడ్జిగారివలన 1908 సం॥ నవంబరు నెలలో శుక్రవారము, సోమవారము, మంగళవారము, బుధవారము, గురువారము, శుక్రవారము అనగా 13, 23, 24, 25, 26, 27 తేదీలను విచారణకు రాబడి 1908 డిశంబరు 30 తేదీ బుధవారము వరకు ఘనమైన ఆలోచనలో ఉంచబడి వాది లేట్ స్వాములవారికి శిష్యుడంతమాత్రమును గాకపోవుటయేకాక ఆరూఢపతితుడగుటచేతనుకూడా వాది దావాఖర్చులతో కొట్టివేయుడమైనది. వాది గవర్నమెంటుకు స్టాంపుడ్యూటీ ఇచ్చుకొనవలసినది. అని తీర్మానము పబ్లికు కోర్టులో చెప్పబడినది. ఇందు జడ్జీగారొక చమత్కారమైన విషయమును గనిపెట్టినారు. అయ్యది లోకసంగ్రహమునకై యిందుదహరింపుచున్నారము—
"1వ ప్రతివాదిగారు విదండులయి పీఠాధిపత్యము చేయుట ఏ కారణముచేతనో చూచి సహించలేనివారై కొందరు ఈదురదృష్టవంతుడగు వాదిచేత పాపరుదావా తెప్పించి పీఠమునకు హక్కునిమిత్తమై బయలుదేరతీసిరి. అని- ఇక వాది పక్షమున విచారణ చేయబడిన సాక్షులు. 1 శివానందశంకర భారతీస్వాములవారు. 2 కొల్చినరామా

వధానులు. 3 కొండమహాంతి వేమసుందరం. 4 సచ్చిదానందశంకరభారతీస్వాములవారు. 5 సాగి రామశాస్త్రిగారు. 6 విశ్వనాథం విశ్వనాథం. 7 భీమెట్టు లక్ష్మీనరసింహం. 8 కప్పగంతుల కామయ్య. 9 బులుసు నరసింహం." ఈసాక్ష్యముల గూర్చి జడ్జీగారు ఇచ్చిన అభిప్రాయము "వాదితరపున వాదే ప్రథమసాక్షి. 2, 4 సాక్షులు సారాంశమునకు సంబంధించిన సాక్ష్యము ఇవ్వలేదు. 6 మొదలు 9 వరకు సాక్ష్యములు నాకు విశ్వాసార్హముగా తోచలేదు.7, 9 సాక్షులు యాచనవల్ల జీవనము చేయువారు. 8 వ సాక్షి సత్రములో వంటబ్రాహ్మణుడు" అని-

☞ పకోడీ స్వామియొక్క యనంతరకృత్యము.

పకోడీస్వామియొక్క యనంతరకృత్యము:—పైదావా త్రోసివేయఁబడి నైజస్థితి లోకమునకు వెల్లడియైనప్పటికిని పకోడీస్వామి యూరకొనక నైజాంరాష్ట్రమున హంపిపీఠమను ప్రసిద్ధితోఁ జరింపుచున్న పీఠాభాసముకడకుఁబోయి యందుండిన సచ్చిదానందాభినవోద్దండ విద్యారణ్య భారతీస్వామియనువానితోఁ దానభినవ విరూపాక్ష పీఠమునందుండి మండపేటలో సిద్ధిపొందిన స్వాములవారి శిష్యుడననియు, గురువుగారి యనంతరము పీఠమును శ్రీబోధానంద భారతీస్వాములవారు ఆక్రమించుకొనిరనియు నద్దానిపైఁ దాను తెచ్చినదావాలో జడ్జీగారన్యాయము చేసిరనియు నట్టి పీఠాధికారమునుఁ దనకిచ్చినచో సంవత్సరమున కారువందలరూపాయలచొప్పునఁ గప్పముగట్టెదననియు జెప్పనా హంపిస్వామి వల్లెయని జడ్జీగారి తీర్మానమును రద్దుసేయుచు నొకయధికారపత్రము నీపకోడీస్వామికిచ్చెను. ఇక్కడనుండియు హంపిపీఠపు ప్రస్తావన పరిపరివిధముల దటస్థమగుచుండుగావున నద్దానిగుఱించి యిచ్చట ప్రత్యేకముగ ముచ్చటింప నవసరములేదు. పకోడీస్వామి యా యధికారపత్రమునుఁ గొనివచ్చి తాను జగద్గురుత్వమును హంపిపీఠమువలన గొనివచ్చితిననియు సందులకై సుంకముల నీయవలయుననియు నజ్ఞులబెదరింపుచు నొకనిపై బహిష్కారపత్రికనుఁ బ్రయోగించెను. అంత నాతడు పెద్దాపురం డెప్యూటీకలక్టరుగారివద్ద నభియోగమును దెచ్చెను. కలక్టరుగారు పకోడీస్వామికి హంపిపీఠమిచ్చిన యధికారము కోర్టుతీర్మానమునకు విరుద్ధమగుటచే నన్యాయమనియు దానంజేసి బకోడీస్వామిచేసిన బహిష్కార మక్రమమనియుఁ దీర్మానింపుచుఁ పకోడీస్వామికి నూరురూపాయలు జరీమానాను విధింపుచు నద్దాని చెల్లించనిచో నొకమాసము శిక్షను విధించెదమనిరి.

అంత పకోడీస్వామి జరీమానానుఁజెల్లించి మిన్నకుండెను, ఇట్లుండ నీపకోడీస్వామి రాజమండ్రి డిస్ట్రిక్టుకోర్టులోఁదెచ్చినదావాలో నాలవసాక్షిగా నుదహరింపఁబడిన సచ్చిదానందశంకర భారతీస్వామి, కనకదండిస్వామి యను నాతఁడు పకోడీస్వామి కడకుఁబోయి నీకు సమర్థతచాలదు. నాకు పవర్ అఫ్ అటార్నీ యియ్యవలసినది. ఉభయులముఁగలసి పీఠాధిపత్యము నడుపుదమని చెప్పి యాతనివలన నొక పవర్ అఫ్అటార్నీ (Power of attorney) వ్రాయించిపుచ్చుకొని యుభయులునుఁ గొలది రోజులు గలసి తిరుగ నయ్యది కనకదండి స్వామికి ప్రయోజనమునుఁ గల్గింపలేదు. అంతనీ కనకదండిస్వామి హంపి పీఠము కడకుఁబోయి యాతనివలనఁ బకోడీస్వామికి చ్చిన యధికార పత్రికను రద్దుచేయించి విరోధికృత్ సం॥ర కార్తీకమాసమున (1912 A. D.) దానొక యధికార పత్రమును సంవత్సరమునకు వేయిరూపాయలు గప్పముగట్టుషరతుతోఁ గొనివచ్చెను. పిమ్మట పకోడీస్వామికొక రిజస్టర్డునోటీసునిచ్చి వెంటనే రాజమండ్రి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో శ్రీ పీఠాధీశ్వరులగు శ్రీ బోధానంద భారతీస్వాములవారి పైనను వారి శిష్యులగు శ్రీ కల్యాణానంద భారతీ స్వాములవారిపైనను నొక యభియోగమునుఁ దెచ్చెను. ఇయ్యది 127 నెం॥ రు హాసలు దావా॥- ఈదావావిషయమును వివరించుటకు ముందీ కనకదండిస్వామి చరిత్రమును వివరించెదము:—

కనకదండిస్వామి:— ఈత డేలూరు పురమునకు సమీపమున నుండు నొక పల్లెటూరు నందలి పైడిమర్రివారి పిల్లవాడట. ఉరట్ల గ్రామమునందలి కనకదండి వారికి దత్తుఁడు. పేరు వెంకటరమణయ్య. సర్వసిద్ధి గ్రామమునకు దగ్గరనుండు బసవపాడు గ్రామమునందలి దేవులపల్లివారి యల్లుడు. ఈతనికొక కొమరుడునుఁ గొమార్తెయును. ఈతడు భూతవైద్య రాజవైద్యములఁ జేయుచుండెడివాడట. దొంగ దస్తావేజులను సృజించుటయందు నెక్కుడు ప్రజ్ఞగలవాడట. అద్దానిచే నీతడు దనకుఁగల యావదాస్తినిఁ గోలుపోవుట యటుండ నప్పులదీరువలేక పోవుటచే తుసి గ్రామవు కాపురస్థుడగు నందవరపు అప్పన్న యను నాతనిచేఁ (ఈతనికి దావాలఅప్పన్న అని సుప్రసిద్ధవ్యవహారము) స్థలభాండ విసర్జనము సేయించఁ బడుటయేకాక సెర్చి వారంటు ద్వారా వెదకింపఁబడుచుండ నొకానొక రాత్రి కొరుపోలు గ్రామములో నొక పెరటియందలి యరటిచెట్లలో గూర్చుండి ముండనముసేయించికొని శిఖాయ

జ్ఞోపవీతముల ద్రెంచికొని కావిగుడ్డల గట్టికొని యురట్లమార్గమునఁ బరువిడుచుండ నెందేశమ్మ వాకలో సర్కారు భటులకుఁ జిక్కెనట. సర్కారుభటులీతని కోర్టు వారి యెదుటఁ నిలువబెట్ట నన్యాయము సన్యాసినిఁ బట్టుకొనిరని యలమించిరి కోర్టులో గల్లంతుఁ జేసెనట. అంతకోర్టువారు గరుణించి విడచిపెట్టిరట. లౌకిక ప్రతిబంధకములు దీరిన వెనుక నత్తవారి గ్రామమునకుఁ బోయి శిఱుగ గార్హస్థ్యము నభిలషింప నక్కడి సుప్రసిద్ధ విద్వాంసులగు నిండ్రకంటి పెదవెంకటావధానులు గారు తిరుగఁ బుటము వైచినను వలను పడదని చెప్పిరట. అంత తన దేవతార్చనను జేకొని దానిని రాజరాజేశ్వరీ పీఠమని చెప్పుకొనుచుఁ గొంతకాలము పసలపూడి జగద్గురు సంస్థానమనియునుఁ గొంతకాలము గొవ్వూరు జగద్గురు సంస్థానమనియునుఁ జెప్పుకొని తిరుగుచు పిమ్మట తనకుమారుడు సనిపోయిన పిమ్మట హంపి పీఠము కడకుఁజని యధికార పత్రికనొకదానిఁ దెచ్చికొని శ్రీ భోధానంద భారతీస్వాముల వారిపై యభియోగమునకు దిగెను.

కనకదండిస్వామి యొక్క స్వభావము:—ప్రకృతపు సందర్భమునఁ గనకదండి స్వామియొక్క స్వభావము నొకింత లోకము తెలిసికొనవలసి యున్నది. అందులకై యొకింత కార్యగౌరవమునుఁ బ్రదర్శింపు చున్నారము. బహిరంగమగు వ్రాతములలో శివానంద సరస్వతియని చేవ్రాలుసేసి క్రయ విక్రయ దస్తావేజులఁ బడసినట్టియు సికిందరాబాదులో సుప్రసిద్ధముగ ముకుందానంద సరస్వతి యను గొడసన్యాసి వలన నుపదేశాదికమును గ్రహించి పిమ్మట కొలదిదినములలో నచ్చటనే దండకమండలములను గురువుపై వారవైచి జందెము వేసికొని తెల్లగుడ్డలనుఁ గట్టికొని పెండ్యాల వెంకట్రామయ్య యను వ్యవహారముతోడనే కొన్నిరోజులు సబ్ అసిస్టెంటు ఇన్స్పెక్టరుగా నుండెడు కలపట సుదర్శనరావుగారివద్ద వంటపూటిపని చేసికొనుచునుఁ బకోడీల దుకాణముపెట్టి కొనచునుఁ గాలము వెళ్ళింపుచు మరల హఠాత్తుగ గనకదండి స్వామివలె జందెములఁ ద్రెంచికొని కావిగుడ్డలఁ గట్టిన భ్రష్టును శివానంద శంకరభారతిగ మార్చి మండపేటలో సిద్ధిపొందిన శ్రీ పీఠాధీశ్వరుల వలన నుపదేశము గ్రహించెనను సాక్ష్యమును గోదావరీ డిష్ట్రిక్టు కోర్టులో 1908 సం॥రం 6 వ నెంబరు హసలు దావాలో నప్రతిహతముగ సాక్ష్యమునిచ్చెను. పిమ్మట నావ కోడిస్వామి వలన పవర్ ఆఫ్ అటార్నీనిఁ గొని లోకమును వచింప గడంగెను.

అయ్యాది చాలక హంపి పీఠమునకు బోయి పశోడీస్వామినిఁ దప్పించినటులనుఁ దన్నునియమించి నటులను నొకపత్రిమునుఁ గొనివచ్చి యభియోగమునకు దిగెను. అందుఁ దానొక భారతీ సాంప్రదాయపు సన్యాసిననియు, పీఠ పరంపరలోని వాడిననియును భ్రమింపఁజేయు నొక వంశవృక్షమునుఁ దనకుఁ గల్పించికొనెను. ఏతద్విషయము ముస్ముందు వివరింపఁ బడును.

1912వ సం॥ ర౦॥ రాజమండ్రి మునసబుకోర్టు 127 నెంబరు హసలుదావా—

ఈదావాలో పైనుదహరింపఁబడిన కపకదండిస్వామి శ్రీసచ్చిదానంద శంకరభారతీ జగద్గురుస్వాములవారు పీఠాధికారి, అభినవ విరూపాక్ష సంస్థానము అను పేరుతో వాదిగ నిలచియున్నాడు. ప్రతివాదులు 1 శ్రీబోధానంద భారతిస్వామి 2 శ్రీకల్యానానంద భారతీస్వామి.

వాదియొక్క వాదము:–వాది అభినవవిరూపాక్ష పీఠమున కధికారియనియును ఏలూరు నుండి జగన్నాధమువరకునుండే స్మార్తు లందరకును మతగురువుగా ప్రకటింపబడవలయుననియు 1వ ప్రతివాది యట్టియధికారమును జేయకుండునటులను ప్రజలవలన భిక్షలను పాదపూజలను గ్రహింపకుండ శాశ్వతముగ నరికట్టుటకు నధికార మీయవలయుననియు ప్లెయింటుషెడ్యూలునం దుదహరింపఁబడిన ఆస్తిఖర్చులతో నిప్పింపవలయుననియు దావా. ఇంక ఏలూరునుండి జగన్నాధమువఱకును గల దేశమంతయు విద్యారణ్యస్వాములవారిచే స్థాపింపబడిన హంపివిరూపాక్ష పీఠపు టధికారమునకు లోబడినదనియు హంపివిరూపాక్ష పీఠాధికారియగు నభినవ శంకరభారతీస్వామి శాలివాహనశకము 1687వ సంవత్సరమున అభినవ విరూపాక్షమను క్రొత్తపీఠము నేర్పరచి తన శిష్యుడగు ఉద్దండభారతుల నధిపతిఁగఁ జేసి పైనుదహరింపఁబడిన దేశమున మతాధికారమునుఁ జేయునటులను పీఠమునకు దనశిష్యులలోనుండి యధికారి నేర్పరచుటకును అట్టి యధికారము శిష్యపరంపర్యక్రమమున నడపుచు ఎద్దియేని కారణముచేఁ గాళీయైనచో హంపిపీఠాధిపతియే క్రొత్తపీఠమునకు పీఠాధికారి నేర్పరుపవలయుననియు, అట్లుఉద్దండభారతులకు బిమ్మట బోధానందభారతులను నాతడును ఆతని వెనుక అభినవోద్దండ నృసింహభాగతులును పీఠాధిపతులుగాగ నభినవోద్దండ నృసింహభారతులు 1746 శాలివాహన శకమున శిష్యు నేర్పరుపకుండ దేశాంతర గతుడుగాగ హంపి పీఠాధిపతి శ్రీమదభినవోద్దండ బోధా

నంద శంకరభారతులను 1749వ సంవత్సరమునఁ బంపెననియు 1818వ శకమువరకు నాతని పరంపరచే నధిష్ఠింపఁబడినదనియు పిమ్మట శ్రీవిద్యానృసింహశంకర భారతి పీఠాధిపతియయ్యెననియు నీతడు 20—7—1906వ తేదీని తనకు వారసుని నియమిం చకుండ సిద్ధిపొందుటవలన పీఠము ఖాళీయైనదనియు నట్టి కారణముచే హంపిపీఠాధి పతి పూర్వపునియమము ననుసరించి క్రొత్తస్వామినిఁబంప నధికారము గల్గియున్నా డనియు నిట్టి పరిస్థితులలో నొకటవ ప్రతివాది మండపేటవెళ్ళి కొందరు గ్రామస్థుల సహాయముచే ప్లెయింటు షెడ్యూలులో నుదహరింపఁబడిన పీఠము జంగమతో సంబం ధించిన వస్తువుల దానే స్వార్థులకు గురువునని చెప్పుచు నాక్రమించుకొనెననియు ఒక టవ ప్రతివాది లేటు విద్యానృసింహ భారతులశిష్యుడు కాకపోవుట యటుండ వినం డియు నారూఢపతితుడునగుటచే పీఠము నధిష్ఠించుటకు నర్హుడుకాడనియును హంపి పీఠపు ప్రకృతపుటధికారి 28-11-1911వ సంవత్సరమున నధికారపత్రిమూలకముగ తగిన శిష్యుని దాను పంపువరకు స్వార్థులపై నధికారమును జరుపవాదిని నియమించు టచే వాది దావాసొత్తును ఒకటవ ప్రతివాదినుండి రాబట్టుకొనుటకును హక్కునుఁ గలిగియున్నాడనియు ఒకటవ ప్రతివాదిని శాశ్వతముగ నరికట్టుటకు నధికారమును బొంద నధికారమును గల్గియున్నటుల ప్లెయింటులో నుదహరింపబడియున్నది.

ఒకటవ ప్రతివాది యొక్క వాదము:—1 ప్లెంటులోని ప్రధానపు విషయము లెంతమాత్రమును నిజముగావు. గావున వాదియొక్క దావానిలువ నేరదు. 2 ప్లెంటు మూడవపేరాలో నుదహరింపఁబడినటుల హంపి విరూపాక్షపీఠమని నూతనపీఠ మెన్నడును వ్యవహరింపఁ బడలేదు. శ్రీ విద్యారణ్యులవారిచే స్థాపింపఁబడిన పీఠము విరూపాక్ష పీఠముగా దెలియఁబడుచుండెను. 3 నాలుగవ పేరాలో విషయములు నిజముకావు. జబ్బుపడినది అభినవ విద్యారణ్య స్వామిగాని యభినవ శంకర భారతీ స్వామి కాదు. జబ్బుపడి యస్థైర్యముచే బీఠము నుద్దండ భారతులను వ్యవహారము గల్గిన ఉద్దండ శంకభారతీ స్వాములకు శాలివాహన 1717 వసంవత్సరమున పుష్క లమగు మతాధికారముతోడను యాజమాన్యముతోడను విరూపాక్ష పీఠరాష్ట్రము నంతయు నప్పగించెను. విరూపాక్ష పీఠాధికారమునకు లోబడిన దేశము ప్లెంటు నాలుగవపేరాలో నుదహరింపఁబడిన దేశమునకు తోడుగ నైజాంరాష్ట్రము గూడ

గలదు. ఉద్దండశంకర భారతీస్వామి పుష్కలాధికారమును రాష్ట్రమునందంతటను సుమారెనిమిది సంవత్సరములు జరపెను. ప్లైంటు మూడవ పేరాలో నుదహరింపఁబడినట్లు అభినవశంకర భారతీస్వామి స్వల్పదేశమునకొక పీఠమును ఏర్పాటు చేసె నన్నమాట నిజముగాదు. 4 ప్లైంటు నాలవ పేరాలో నుదహరింపఁబడినట్లు ఉత్తర వారసుని నియమించు నధికారమును అభినవ శంకరభారతి, తనయందుంచుకొనెనను మాటయు నట్లు నిగ్రహమైనదను విషయము నిజముగాదు 5 ఉద్దండభారతికి యనంతరము పీఠమునకువచ్చిన పేర్లు ఐదవ పేరాలో నుదహరింపఁబడినవి నిజముగావు. ఉద్దండ నరసింహ భారతి అభినవోద్దండ నరసింహశంకరభారతి, అతని యనంతరము అభినవశంకరభారతియు విరూపాక్ష పీఠము నధిష్టించిరి. 6. విరూపాక్షపీఠము నభినవ విరూపాక్షమని పిలుచుట కొలదిసంవత్సరములనుండియుగలిగి వ్యవస్థకారకు క్రొత్తగా జేర్చఁబడినది. 7 ప్లైంటు ఆరవపేరాలో యుదహరింపఁబడిన అభినవోద్దండ నృసింహ భారతికి అభినవ శంకరభారతి యను వ్యవహారముగూడకలదు. ఆయన వెనుక బోధానంద విద్యాశంకర భారతిపీఠము నధిష్టించెను. హంపిపీఠపు అభినవశంకర భారతీస్వాములు దావాపీఠమునకు నధిపతినేర్పాటుచేసె నను విషయము నసత్యము 8 ప్లైంటు 8, 9 పేరాలలోని విషయము లసత్యములు. లేటు విద్యానరసింహ శంకరభారతీస్వాములవారు మండపేట బ్రాహ్మణులకు దగినవారిని పీఠమున కేర్పాటుచేయవలయునని 2[illegible]-7-1906న యొకపిలుపు వ్రాసిరి. దాని ననుసరించి మండపేట బ్రాహ్మణమహాజనులు సభగూడి ప్రతివాది నెన్నుకొని పీఠాధిపతిగ నభిషేకమునుఁ జేసిరి. అట్లుఁ జేయుటలో వారనేకగ్రామముల మహాజనులచేఁగూడ నభినందింపఁబడిరి. కావున ప్రతివాది లేటుస్వాములవారి పీఠము నధిష్టించుటకు హక్కును గల్గియున్నాడు. 9 అంతియుగాదు. లేటుస్వాములవారు వ్రాతపూర్వమైనపిలుపుచే ప్రతివాది కిచ్ఛగల్గినచో నాతని నేర్పాటుచేయవలయుననియుఁ జెప్పుటచే ప్రతివాది హక్కునుగల్గియున్నాడు. 10 తనకు సన్యాసి శిష్యులు లేనప్పుడు దన పీఠ సాంప్రదాయము వారలనుండియు నట్టివారలు లేనిచో భారతీ సాంప్రదాయపు సన్యాసుల నుండియు నుదహరింపుటకు లేటుస్వామి హక్కును గల్గియున్నారు. 11 న్యాయముచేతను ఆచారముచేతను లేటు స్వాములవారు దనకు వారసును నిర్ణయించుటకు దనసామాన్యపు శిష్యులకు నధి

కారము నిచ్చుటకుగూడ హక్కును గల్గియున్నారలు. 12 న్యాయముచేతను ఆచారముచేతను పీఠము ఖాళీయైనస్థలమునందలి మహాజనులకు పీఠాధిపతి యధికారమీయక పోయినను వారసునెన్నుటకు నధికారముండుటచేగూడ మండపేటవారు ప్రతివాది నెన్నుకొనుట న్యాయసమ్మతము. 13. ప్లైంటు పదియవపేరాలోని విషయము లసత్యములు. ప్రతివాది ఆరూఢపతితుడని చెప్పుట యసత్యము, నవమానకరమును. 14 ప్రతివాదికి యేకారణముచే పీఠాధికార యోగ్యతలేదని ప్లైంటు పదియవపేరాలో నుదహరింపఁబడెనో యాకారణములచేతనే వాదికి వ్యాజ్యస్థానమును జేకొననర్హత లేదు. 15 వాది భారతీసాంప్రదాయపు సన్యాసిగాడు. హంపివిరూపాక్షపీఠముయొక్కయుగాని దావాపీఠముయొక్కయుగాని సన్యాసిశిష్యుడునుగాడు. దానిచే నీయాధిపత్యమునకు నియమింపబడుటకుగాని యాధిపత్యమునుఁ జేయుటకుగాని యెంతమాత్రము నర్హుడుగాడు. 16 వాదిచే నాధారము చేసుకొనఁబడిన 28-11-1911 తేదీ దస్తావేజునకు న్యాయమగు యోగ్యతలేదు. ఆదస్తావేజుచే వాది దావాపీఠమునకు నధికారిగా నియమింపబడియుండలేదు. అందుదహరింపఁబడిన యధికారములు ప్లైంటులో నుంచుకొనబడినట్లుదహరింపఁబడిన యధికారములతో సంబంధించియుండలేదు. 17 ఏవిధమునఁ జూచినను ప్లైంటు 12వ పేరాలో వాది యుదహరించిన హక్కు లోకసంగ్రహము ననుసరించి సమంజసముకాకపోవుట యటుండ నన్యాయముఁ గూడ నగుచున్నది. హంపిపీఠమునకు దావాపీఠముపై నెట్టియధికారమును లేదు. గావున హంపిస్వామి పై యుద్యోగము నిచ్చుటకెంతమాత్రము నర్హత గలిగియుండలేదు. అట్లుండెనని యనుకొనినను అట్టిహక్కు శివానందశంకరభారతీస్వామిని నియమించుటచే నస్తమించెను. రెండవసారి యుద్యోగము నిచ్చుటకు నెంతమాత్రము నధికారములేదు. ఎట్లులైనను ప్రకృతపుదావానిమిత్తం మీవాదిని నియమించుటయు నట్టి యుద్యోగమొకింత కాలములో నస్తమించుటయు లోకసంగ్రహ విరోధమేకాక యాయుద్యోగపు టభిప్రాయమునకు భంగకరము. 18 వాది నీయుద్యోగమునకు నియమించుట యందలివ్యాపారము మతాధికారములగుటచే లోకసంగ్రహ విరోధము. 19 దావాపీఠమును రాబట్టుకొనిన వెంటనే యస్తమించునట్టి తాత్కా-

లికాధికారము నిచ్చుటకు హంపిపీఠమున కెట్టియధికారమును లేదు. 20 ప్లైంటు 13, 14 పేరాలలో నుదహరింపఁబడిన విషయము లసత్యములు. న్యాయముచే పీఠాధికారియగు ప్రతివాది నెట్టి విధముగ తకరరుచేయుట కెంతమాత్రము నధికారమును వాదిగలిగియుండలేదు. 21 ఇందుదహరింపఁబడిన విషయములు దక్క వేరొక విషయమును ప్లైంటులో నుదహరింపబడినదానిని ప్రతివాది యెంతమాత్ర మంగీకరింపకపోవుట యటుండ ఖచితమైన ఋజువునుగూర్చి వాదినితగాయిదా చేయుచున్నాడు. 22 వాది యెట్టివిధమైన ప్రతిఫలమునకు హక్కునెంతమాత్రమును గలిగియుండలేదు. కావున నతడు కోరిన ప్రతిబంధమునకు హక్కునెంతమాత్రమును గలిగియుండలేదు." అని ప్రతివాదుల వాదము.

తీర్మానము:— ఈవ్యాజ్యమున పదునొకండు సారాంశము లీయబడిసుమారు రెండుసంవత్సరములు తీవ్రమగు విచారణలోనుంచఁబడి వాదియొక్క దావాఖర్చులతోఁగూడ కొట్టివేయఁబడి ప్రతివాదులకు ఖర్చులిప్పింపఁ బడినవి.

వ్యాజ్యమువలన తేలిన సారాంశములు:— 1 ప్రకృతపు దావాపీఠము శ్రీవిద్యారణ్యులవారిచే విరూపాక్ష క్షేత్రమున సకలభువనైక పూజ్యముగఁ బ్రతిష్ఠింపఁబడిన శ్రీపీఠరాజమనియును హంపిపీఠము కృత్రిమపీఠమనియును, దానంజేసి హంపిపీఠమునకు దావాపీఠముపై నెట్టిహక్కులు లేకపోవుట యటుండ దావాపీఠమునకు సర్వవిధముల లోబడియుండవలసినదే యనియును. 2 విరూపాక్ష శాస్త్రిచే నవహరింపఁబడినట్లు ఋజువు కాలేదని విశాఖపట్టణమున తిరుగుడుకోర్టు డిక్రీలో యుదహరింపఁబడిన కాగితములు హంపిపీఠము వారిచే దాఖలుచేయబడి నిజము బయల్పడుటచే నీహంపిపీఠము మొట్టమొదటినుండియు దొంగపీఠమనియును నందు దుండగీడులు దక్క వేరొకరు నేటివఱకు లేరనియును. పీఠమును బ్రత్యక్షముగ నొకింత గన్నులు విచ్చిచూచినవారికి నిజము కరతలామలకముగ దెలియగలదు.

కనకదండిస్వామి కల్పనానైపుణ్యము (Forgery) :- హంపిపీఠ మందుండిన నభినవ శంకర భారతీస్వామి శాలివాహన శకము 1687వ సం॥రమున అభినవ విరూపాక్షమనుఁ గ్రొత్తపీఠము నేర్పరచి తనశిష్యుడగు నుద్దండ భారతుల నధిపతిగఁజేసి ఏలూరు మొదలుకొని శ్రీజగన్నాధము వరకు గల దేశమున సంచారము

చేయునట్లుగొన్ని నియమములతో నియమించెననియు నట్లు నుద్దండ భారతులకు బిమ్మట బోధానంద భారతులును ఆతని వెనుక నభినవోద్దండ నృశింహభారతులును పీఠాధిపతులుగాగ నభినవోద్దండ నృశింహభారతులు శా॥ శ॥ 1746 లో శిష్యునే ర్పరచకుండగనే దేశాంతర గతుడయ్యెననియు నప్పుడు హంపిస్వామి శ్రీమదభిన వోద్దండ బోధానందశంకర భారతులను 1749వ సం॥రమున బంపెననియు, దేశాంతర గతుడైనస్వామి 1748 వ సం॥రమున సిద్ధిపొందునపు డొకశిష్యునకు దేశాంతరమున నుపదేశముఁజేసెననియు నాతనిపరంపరయందు వచ్చిన యొకసన్యాసివలనఁ దానుప దేశమును గ్రహించెననియు దానంజేసి తానుగూడ భారతీ సాంప్రదాయపు సన్యాసి నేయనియు నొకయద్భుతకల్పనను గల్పించుకొనుట యటుండ పకోడీస్వామి మండ పేటలో సిద్ధిపొందిన స్వాములవారి శిష్యుడేయనుచుఁగూడ వంశవృక్షము నొకదాని ప్రదర్శించెను.

పైవిషయముల నిజస్థితి:—పకోడీస్వామి మండపేటలో సిద్ధిపొందిన స్వాముల వారి శిష్యుడుగాకపోవుట యటుండ నారూఢపతితుడనియు గూడ 1903 రాజమండ్రి డిస్ట్రిక్టు కోర్టుణా హసలుదావా! నెం 6 రులో నిర్ధారణ చేయబడినప్పటికిని 1912 లో తానుఁ దెచ్చినదావాలో మరల యాతనివిషయమై యాబద్ధమునే కనకదండిస్వామి లిఖించియున్నవాడు. శా॥ శ॥ 1746లో స్వాములవారు దేశాంతరగతులై 1748 లో సిద్ధిపొందిరని యుదహరించినాడు. ఆస్వాములవారెన్నడును దేశాంతరగతులు కాలేద నియును వారు 1746 లో విజయనగరమున సిద్ధిపొంద వారి శిష్యులు కొలదిమాస ములలోనే విశాఖపట్నం కలక్టరుగారి యుత్తరవును 7—4—1825 నపొంది విజయ నగర సంస్థానాధీశులచేఁ బట్టాభిషేకము జేయింపఁబడినట్లు లిఖితములున్నయవి. విజయనగరమున శా॥ శ॥ 1746 లో సిద్ధిపొందిన స్వాములవారు దేశాంత రమున 1784లో శిష్యునకుపదేశమే చేసినయెడల పిశాచరూపమునఁ జేయవలయును గాని వేరొకవిధమునఁ జేయునవకాశముండదు గావున నీకనకదండి స్వామియొక్క సన్యాసపరంపర, పిశాచపరంపర గావలయునుఁ గాని వేరొక పరంపరయగుటకు వీలు లేదు. అట్టివిషయమున నాతనిచేఁ బ్రకటింపఁబడిన యాతని పరంపరకల్పిత పిశాచ పరంపరయని బుధులు గ్రహింపగలరు. ఇంతియకాదు. తానుసన్యాసము నవధూ తగాఁదీసికొనెననియు, దానంజేసి దండకమండలముల గ్రహింపలేదనియు నవధూత

ఘుగుదనకు నవధూతయాగు గురువుపదేశముం జేసెననియుం గోటుజలో ప్రమాణ వాఙ్మూలము నిచ్చియున్నాడు. సన్యాసమును జేకొనుటలో దండగ్రహణముం జేయనిచోం నట్టివానికిం బ్రేతత్వము నివృత్తిజెందదనియు నట్టివాడు ప్రేతతుల్యుడు గాని సన్యాసి యెంతమాత్రమునుం గాడనియు బుధులు వ్యక్తీకరింపు చున్నారలు. ఈతని సన్యాసము శాస్త్రీయసన్యాసముగాదు గావున నీతడు పరివ్రాజకబ్రువుడు గాని పరివ్రాజకుడెంతమాత్రమునుం గాడని శ్రుతి స్మృతి సదాచారములు ఘోషింపు చున్నవి. ఇంతియకాదు. శ్రీబోధానంద భారతీ స్వాములవారు కనకదండి స్వామి భారతీ సాంప్రదాయపు సన్యాసి కాకపోటయుండ నారూఢపతితు డనియునుం గంఠోక్తిగం బలుకుటయుండ వ్యవహారములందు గూడ భారతి యను పల్లవమును దీసివేసియే యాతనిపేరును వ్రాయింపించుచుండెడి వారలు. అద్దానికాతడెన్నడును వగచినది లేదు. ఏలనన నీతనిసన్యాసము పైన వారిచే నుదహరింపంబడినట్లుం గదళీవన సన్యాసమో లేక ఎండేశమ్మవారి సన్యాసమోకాని వేరొండుగాదు. కొంతమంది కోడెవెలమవాళ్లసన్యాసి యనియు నపహాసముగాం జెప్పుటకలదు. ఇంతకుం దక్క వేరొండు సన్యాసవిశేష మీతనియందుం గానరాదు. ఇకనభినవ విరూపాక్షమను పేరిట నుద్దండభారతులకు నేలూరు మొదలు శ్రీజగన్నాథము వఱకు నధికారము నిచ్చిరను విషయము పిమ్మట శా. శ. 1746 లో పీఠస్థులు దేశాంతరగతులైరను విషయము, పిమ్మట శా. శ. 1749 లో హంపిపీఠస్థులు పీఠాధిపతినిం బంపిరను విషయములును స్వకపోలకల్పితములుగాని సత్యమెంతమాత్రమును గావు.

1. హంపిస్వామియొక్క పరిస్థితులు:—ప్రకృతపు వ్యవహారముతో సంబంధించిన హంపిస్వామియొక్క (సచ్చిదానందాభినవోద్దండ విద్యారణ్య భారతీస్వామియొక్క తత్త్వమునాకంతె లోకమునకు దెలియంగ వలసియున్నది. ఈతడు కృత్రిమసన్యాస పరంపరలో వచ్చుటయేయుండ నీతనికి నేఁటికిమిది వత్సరముల యీడుననే పూర్వపు హంపిసన్యాసి దానుచచ్చునపుడుసన్యాసముం జేయించి తలగొరిగించి జందెముత్రెంపించి కావిగుడ్డలం గట్టించి పీఠముపైం గూర్చుండంబెట్టిన విషయము లోకమునకొక వింతగాదు. దానంజేసి యీతడు పేరుపెద్ద యూరుదిబ్బ యనులోకోక్తికి వన్నెదెచ్చునట్లొక పరివ్రాజకబ్రువుడుగాని వేరొకండెంతమాత్రమునుగాడు. పరివ్రాజకబ్రువుడే కాక చక్కని పరివ్రాజకుడే యైనచో మహనీయులగు శ్రీబోధానంద భారతీస్వాముల

వారి యందు నసూయఁజెందుట యటుండ రాజమండ్రి డిస్ట్రిక్టుకోర్టులో నారూఢ పతితుడనియు భారతీసాంప్రదాయపు వాడుగాడనియును నిర్ధారణ సేయఁబడినట్టి పకోడీస్వామికిని, సర్వవిధముల దత్తుల్యుడునుఁ దదనుంగు చెలికాడునగు కనకదండి స్వామిని పరిగ్రహించి పట్టాల నిచ్చుటచేతను వారల సర్వవిధముల గౌరవము చేయుటచేతను, హంపిసన్యాసి యొక్క యోగ్యత యీసన్యాసుల యోగ్యతతోఁ దుల్యముగ నలరారునట్లు బుధులెల్లరును గ్రహింపఁగలరు. దానంజేసి హంపిపీఠపు సన్యాసియు నొక పరివ్రాజకబ్రువుడేయనుటకు సందియమించుకేనియు లేదు.

డిక్రీ:—ఈదావాలో డిస్ట్రిక్టుమునసబుగారి యొక్క డిక్రీలోని విషయము న్నది యున్నటుల నుదహరింపఁ బడుచున్నది.

" Suit to declare that the plaintiff is the head (అధికారి) of the Abhinava Virupaksha peetham and spiritual ruler of all the Smartas living in the country from Ellore to Sri Jagannadham and to obtain a perpetual injunction restraining the first defendant from exercising such authority and from recovering Bhikshas and presents from people and to recover the scheduled property with costs and other reliefs.— value of claim Rs. 310.

Decree:—The cause coming on Thursday 16—10—13................ and having stood over for consideration till this day, this court doth order and decree that plaintiff do pay defendants their costs of suit and bear his own costs. Plaint schedule is hereto attached. "............ ....

Given under my hand and seals of the court this 2nd. day of June 1914 (Sd) A. Narayana, District Munsiff.

రాజమండ్రి సొపరరిస బాడినేట్ జడ్జికోర్టులో అప్పీలు:—

A. S. NO. 5 of 1915 / A. S. NO. 234 of 1914 } పైదావాలో కనకదండిస్వామి పరాభవము చెందుటయటుండ నైజామురాష్ట్రపు టడవులలో నింతవఱకు మేకపోతు గాంభీర్యముతోఁ జరింపుచున్న హంపిపీఠపు బండారము బయల్పడినది. అయ్యది దొంగపీఠమనియు నందుండు సన్యాసులు కృత్రిమ వేషధారులనియు లోకమునకు వెల్లడియైనది. అందుపై వారలు దమపరపతికి భంగముగలుగునని తలచి కనకదండిస్వామికి దండిగ మదుపుబెట్టి యప్పీలునుఁ జేయించి తమశక్తివంచనలేకఁ బాటుపడిరి. ఏదియెట్టులై

నను "యథామూషిక మూషికః" అను న్యాయమున కనువుగ కనకదండిస్వామి కనకదండిస్వామియే. హంపిపీఠము హంపిపీఠమే. అప్పీలుపోవుట యటుండ నుభయ పక్షముల ఖర్చులునుఁ గనకదండిస్వామియే భరింపవలసి వచ్చెను. అట్టిడిక్రీయందలి ప్రధాన విషయములిందు పొందికపరచఁ బడుచున్నవి॥

Appeal from the decree of the Court of the District Munsiff of Rajahmandry, dated 2nd. day of June 1914 in original suit 127 of 1912...

Decree:—This Appeal coming for fiinal hearing on Wednesday ....the 2nd, 3rd and 4th days of August 1915 before M. R. Ry. T. Rajarama Roa Avl. B. A., B. L., Additional Temporary Subordinate Judge in the prsence of Messrs.................................. and having stood over till this day for consideration this court doth order and decree that the decree of the lower court be and the same hereby fs confirmed and this appeal dismissed with costs. The costs of this appeal amounting to Rs 76—6—5 are to be borne by the appellant who will pay the costs of the 1st. respondent amounting to Rs 20—8—0 and the costs of the 2nd. respondent amounting to Rs 0—8—0.......................

Given under my band and seal of the court this 6th day of September 1915.

(Sd.) T. Rajarama Roa,
Subordinate Judge.

ఫలితము:—ఇట్లు బోధానంద భారతీస్వాములవారిపై దొంగసన్యాసులెల్ల రచేఁ జేయబడిన నభియోగములన్నియునుఁ జల్లార నప్రతిహాతంబుగ శ్రీబోధానంద భారతీస్వాములవారు శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠము (అభినవ విరూపాక్షమఠము 6th Madras 1883) నందు జగద్గురుత్వ సాంమ్రాజ్యమునుఁ జేయుచు హంపిపీఠపు దుండగముల నడంప నైజాంరాష్ట్రమునకుఁ బోవుచు మధ్యను బెజవాడ గ్రామములో 1915వ వత్సరమున నిలచిరి, అచ్చటిభక్తులెల్లరును వారల నిరుపమానముగ సేవింపు చుండిరి. అట్టితరుణమున హంపిసన్యాసివిని సహింపఁజాలక బెజవాడగ్రామస్థులకు దాను పీఠాధిపతిననియు శ్రీబోధానంద భారతీస్వాములవారినిఁ బూజింపఁ గూడదనియు నొక శ్రీముఖాభాసమునుఁ బంపెను. అద్దానిపై వారలు శ్రీబోధానంద భారతీస్వాములవారికడనుండు పత్రములఁజూచి యథార్థమునుఁ దెలిసికొని వెంటనే యొక మహాజరును 146 సంతకములతో హంపిసన్యాసికిఁ బంపిరి. అద్దాని సారాంశము శ్రీబోధానంద భారతీస్వాములవారే తమకు గురువులును శాసకులనియు హంపిపీఠము

తోఁ దమకెట్టి సంబంధమును లేదనియును. అద్దానికి హంపిసన్యాసి దొంగకు తేలు కుట్టినట్లులుకు పలుకులేక మిన్నకుండెను. పిమ్మట శ్రీబోధానంద భారతీస్వాములవారు 1916 జనవరి నెలలో సికిందరాబాదు పురమునకు విజయంచేసిరి. అక్కడికి హంపిస్వామి తిరుగ నొక శ్రీముఖాభాసముతో నిద్దరు బ్రాహ్మణుల దనప్రచారముకొఱకంపెను. అంతసికిందరాబాదు పురమున గలవరముగల్గెను. అంతపురమందలి విద్వజ్జన మహాజనులందరు సమావేశమై యొకసభగావించిరి. ఆసభయందు సకల విషయములు చర్చింపఁబడి హంపిపీఠము కల్పిత పీఠమనియును శ్రీబోధానంద భారతీస్వాములవారే వాస్తవమగు విరూపాక్ష పీఠాధ్యక్షులనియును నిర్ధారణ సేయఁబడి సభ్యులయనుమతిపై లోకమునకు యథార్థము వెల్లడియగునటుల శ్రీశివపురపు వీరభద్రపాకయాజియును నాగం క్రిష్ణారాయశర్మయును శ్రీవీర సంగ్రహాచారిత్రమను పొత్తమునురచించి యచ్చొత్తింపించి ప్రకటించిరి. అద్దానిని హంపిసన్యాసి చూచి తన్మూలకముగఁ దనదొంగతనము లోకమునకు వెల్లడియగునని యెంచి మేకపోతుగాంభీర్యమును జూపుచు న్యాగ్రంధకర్తలపై యభియోగమునుఁ దెచ్చెదనని బెదరింపుచు నొకన్యాయవాదిద్వారా యొకపత్రిక నంపించిరి. అందుపై గ్రంధకర్తలిరువురును దాము వెల్లడించినదంతయు నిజమేయనియును లోకసంగ్రహమునకై వెల్లడించితిమనియు హంపిసన్యాసి యంతటితో నూరకుండిన దనమర్యాద యొకింతయైన దక్కుననియు లేనిచో నభియోగమున నింకను మర్యాద పోవుట యటుండ హంపిసన్యాసి సింగపుతోలుగప్పికొనిన యొకగాడిదతోఁ దూగు పరివ్రాజకప్రభువని లోకమునకింకను సుకరముగ దేటపడగలదనియునుఁ బ్రత్యుత్తరము నీయ హంపిసన్యాసియునుఁ దదనుచరులును నోరుమూసుకొని నేటివరకు నూరకుండుటయేకాక నైజామురాష్ట్రమున మూలమూలల గుప్పి గంతులు వైచుచు గాలక్షేపమునుఁ జేసికొనుచున్నారలు.

హంపిసన్యాసికి బహిష్కారము:— ఇట్లు హంపిసన్యాసి దుండగములఁ జేయుచుండ నట్టిదుండగముల వారించి యమాయకపు ప్రజల గాపాడుటకై జగద్గురు శ్రీబోధానంద భారతీస్వాములవారు 1916 వ సంవత్సరమున నొకబహిష్కారశాసనము గూడ నంపించి యున్నారలు. అద్దానికిఁగూడ హంపి సన్యాసిమౌనముద్ర ధరియించి మిన్నకుండెను.

జగద్గురు శ్రీబోధానంద భారతీమహాస్వాములవారి ప్రచారము:— ఇట్లు శ్రీబోధానంద భారతీస్వాముల వారప్రతిహతంబుగ తుల్జాపురము పంఢరాపురము

మొదలగు మహారాష్ట్రప్రదేశములను బళ్ళారి, కర్నూలు మదరాసు మున్నగు ప్రదేశములందు యాత్రఁ జేయుచు దమ విద్యావైభవాతిశయములచే భక్తవర్యులకు ధర్మోపదేశంబులు సలుపుచు శృంగేరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠాధిపత్యము నప్రతిహతంబుగ 1923 డిశంబరు 23వ తేదీవఱకు జరపి యాదివసమున దమప్రియాంతేవాసియగు శ్రీకల్యాణానంద భారతీస్వాములవారికి గుంటూరుపురమున నశేషవిద్వజ్జన సమక్షమున సకల శాస్త్రీయ మర్యాదలతో సాంమ్రాజ్యాభిషేక పురస్సరంబుగ నప్పగించి విశ్రాంతి జెందిరి. ఇయ్యది శాంకర శకము 2432 వ వత్సరము మార్గశీర్ష పూర్ణిమా భానువాసరము.

జగద్గురు శ్రీకల్యాణానంద భారతీమహాంతాచార్య స్వాములవారు:—శాంకర శకము 2432వ వత్సరము మార్గశీర్ష పూర్ణిమా భానువారమునకు సరియైన 1923 డిశంబరు 23వ తేదీ నుండియు జగద్గురు శ్రీకల్యాణానంద భారతీమహాంతాచార్య స్వాములవార ప్రతిహతంబుగ శ్రీపీఠాధీశ్వరత్వమునుఁ జేకొని వైదికధర్మ సంగ్రహమునకై పలువిధములగు సన్మార్గముల నుపదేశించుచు నవ్వాని నాచరణంబునకు దెచ్చుటకై చాతుర్వర్ణ్య శిష్యబృందములకునుఁ బలువిధంబులఁ బలుతావులఁ బ్రబోధమును గల్గించుచున్నారలు. ఇయ్యది భారతీసాంప్రదాయమునకుఁ బ్రధాన నిలయమగు శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠ ప్రస్తావము.

శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠపు రాష్ట్రము:—శ్రీవిరూపాక్ష శ్రీపీఠమున గడచిన నూటయిరువది వత్సరముల చారిత్రమునుబట్టి యియ్యది యుత్తర సర్కారులలోనే యుండిపోవుటచేతను విరూపాక్షశాస్త్రీయను బ్రాహ్మణాధముడు సేసిన దుర్మార్గముచేతను లోకులేమి పీఠమునధిష్ఠించిన పీఠాధిపతులేమి క్రమక్రమముగా నైజస్థితిని మరచుటచేతను నియ్యదియొక యొకక్రొత్త పీఠమనియును దీనికి నభినవ విరూపాక్షమఠమని నామమనియును నుత్తరసర్కారులందుఁ దక్క వేరొక ప్రదేశమున నధికారమీపీఠమునకు లేదనియు నొకప్రవాద మధ్యారోపము సేయబడి యుండెను. ఇదియంతయును భ్రాంతిమూలకము. ఈపీఠపు పరిస్థితుల నామూలాగ్ర మొకింత యోజించిన నీపీఠపు అధికారము సుస్పష్టముగఁ దెలియఁగలదు. ఈ పీఠము జగదేకగురువులగు శ్రీవిద్యాశంకర విద్యారణ్యులవారి పవిత్రస్థానము. శ్రీ విద్యారణ్యులవారన్నో యలంకముగ నేకచ్ఛత్రాధిపత్యము గావించినటుల నెల్లరకును దెలియవచ్చిన విషయమేకద! వారియనంతర మీపీఠము వారిశిష్యులగు నృసింహ భారతులచే నలంకరింపఁబడెను. వారలట్టి మహాదధికారమును బడసి యున్నటులఁ

చెక్కులు నిదర్శనములు గలవు. వేయేల విద్యానగరము తురకలచే నిర్మూలము సేయఁబడువరకు నాపుర మెంతటి రాజధానిగ నొప్పెనో యంతకంటె నెక్కుడతిశయముతో శ్రీపీఠాధీశ్వరులతిశయమును గాంచిరనుటకు సందియ మెంతమాత్రమును లేదు. ఇఁక శాంకరశకము 2303 (క్రీ॥ వె. 1794) మొదలు నుద్దండ తేజముతో నొప్పిన యుద్దండభారతుల కాలమున వారిచే శాసనాధికార ప్రయుక్తముగ సంచరించిన దేశమునుఁ బరిశీలించినచో నీపీఠాధీశ్వరు లప్పటివఱకు నాసేతు శీతనగము ప్రతిహతమగు నధికారమును నెరపినట్లు సుస్పష్టము. ఇఁక నుద్దండ భారతుల నిర్యాణముతో నీపీఠపు రాష్ట్రిమభిభవము జెంది క్రమక్రమముగ శా. శ. 2392 (1883 క్రీ. వె.) సంవత్సరమున మదరాసు హైకోర్టువారిచే నానుషంగికముగ నుదహరింపఁబడిన యుత్తర సర్కారులు రాష్ట్రిముగా గల్గియున్నటుల సకలలోక విదితము. ఏది యెట్లులైన నియ్యది యొక శాసనాధికార ప్రయుక్తమగు జగద్గురు పీఠముగా గౌరవమును మాత్రము బడయుచున్నది. దైవవశముచే నిట్టిపరిచ్ఛిన్న భావము దొలగి పుష్కలమగు యశంబు వడయుకాలముగల్గి జగద్గురు శ్రీబోధానంద భారతీస్వాములవారు మండపేటయందు శ్రీపీఠము నధిష్ఠించిరి. పిమ్మట నద్దానికి నసూయఁ జెందిన దుష్టపరివ్రాజకుల దుండగములచే నేమి పరమేశ్వరానుగ్రహముచే నేమి యుద్దండభారతుల యనంతరము విరూపాక్ష శాస్త్రిచే నపహరింపఁబడిన కాగితములు దొరకుట చేతను శ్రీపీఠసన్నిధియందు నిలచియున్న ప్రాచీనపు పత్రముల విచారించుటచేతను వ్యాధకులసంవర్ధితరాజకుమార న్యాయమున నీయుత్తరసర్కారులు ప్రధానరాష్ట్రిముగాఁ దలంచఁబడుచుండెడి శ్రీపీఠరాజమే శ్రీవిద్యాశంకర విద్యారణ్యులవారిచే శ్రీవిద్యానగరమున బ్రతిష్ఠింపఁబడిన పీఠరాజమని వెల్లడిగాగ జగద్గురు శ్రీబోధానంద భారతీస్వాములవార ప్రతిహతముగ శ్రీవిద్యాశంకర పదమావేశ ప్రకాశిత జగద్గురువులనియును ఆసేతు శీతనగవ్యాప్తమగు రాష్ట్రిమీ పీఠరాజపు రాష్ట్రమనియునుఁ దదితర పీఠములన్నియు నీపీఠరాజమునకు శిష్యపీఠములనియు నయ్యవి నియమితస్థలములందు మాత్రమే యధికారము గల్గియున్నవనియు, సుప్రసిద్ధముగఁ దెలియవచ్చుచున్నయది. ఇంతియకాదు. ఈపీఠరాజమునందు మాత్రమే జగద్విఖ్యాత యశంబువడసిన భారతీ సాంప్రదాయ మింతవరకు నవిచ్ఛిన్న పారంపర్య క్రమమున నలరారుచున్నయది.

ఇతి నారాయణ స్మృతిః॥

—: హంపి పీఠము :—

శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠపు ప్రస్తావమున హంపిపీఠపు ప్రస్తావము విపులముగ నుదహరింపఁబడుచు వచ్చెను. అద్దాని తత్త్వము పుష్కలముగఁ దెలియఁబడిన గాని శ్రీపీఠరాజపు మహిమాతిశయంబులు పుష్కలముగఁ దెలియఁబడుట దుర్ఘటము గావున నద్దాని స్వరూపము సంక్షేపంబుగ నుదహరింపఁ బడుచున్నది. హంపిపీఠము హంపివిరూపాక్ష పీఠమను వ్యవహారమునఁ గాలక్రమంబునఁ జెందుటచే నిది యొకవిరూపాక్ష పీఠమనియు నిత్యాదియు విద్యారణ్య ప్రతిష్ఠితంబగు విరూపాక్ష పీఠముతో సంబంధించిన దేయనియు, నొకభ్రమకు గారణము గలుగుచుండును. ఇంతియె కాదు. ఇత్యాదియే విద్యారణ్య ప్రతిష్ఠితంబనియు, నాపీఠమును ద్రిప్పుచుండు దుండగీడులు పలుకుటయును, నద్దాని పామరులు విశ్వసించుటయును గలుగుచున్నయది. దానం జేసి యనర్థము వాటిల్లుచుండు నట్టియనర్థము మీఁదిగువ నుదహరింపఁబడు విషయంబులచే సుకరముగ దొలఁగి యాథార్థము దెలియఁగలదు. శ్రీవిద్యారణ్య ప్రతిష్ఠితంబైనది విరూపాక్షపీఠ మొక్కటియే కాని, వేరొకటి తెలియరాదు. హంపియనునామమే శ్రీముఖములందును, విద్యారణ్యులవారితో సంబంధించినంత వరకు దెలియరాదు. హంపియను స్థలమున నేమహనీయులు నెట్టిపీఠమును స్థాపించినటుల నెక్కడను నేరికిని దెలియవచ్చుటలేదు. శృంగేరీ శ్రీవిరూపాక్షపీఠమునుచో శృంగేరీ శబ్దమునకుఁ గల సరసతవంటె సరసతనీ హంపిశబ్దమెచ్చటను బడయనేఱక పోవుట యటుండ నాపీఠమును రొంపిలో ముంచునంతటి యపార్థమునుఁ గూడ గలుగఁ జేయుచున్నది. రఘోబా పీష్వాగారి కాలమునుండియు నీపీఠముహంపిపీఠమనియే పిలువబడుచున్నది. కాని విరూపాక్షముతో నెంతమాత్రము సంబంధమును గల్గియున్నట్లు దెలియరాదు. ఇఁక విరూపాక్షపీఠముతో నీపీఠమునకు గలసంబంధము తెలియవచ్చినంతవఱకు నీహంపిపీఠ మొక కృత్రిమ పీఠమై బహిష్కృత పీఠముగాఁ దెలియవచ్చుచున్నయది. ఇట్టిపరిస్థితు లీక్రిందివిషయములవలన స్పష్టమగును.

౧. శ్రీవిద్యాశంకర విద్యారణ్యులవారిచే విరూపాక్షక్షేత్రమునఁ బ్రతిష్ఠింపఁబడినట్లు రేణుకాతంత్రమున నుదహరింపఁ బడిన యష్టనాగేభ పీఠయుతంబగు శ్రీచక్రరాజముగాని చంద్రమౌళీశ్వరుండుగాని హంపిపీఠమునఁ గానరావు. అచ్చటనెం

తమాత్రిమును లేవు.

౨. విద్యారణ్యపీఠమునకు ముఖ్యపత్రిములగు బుక్కభూపాలుని బహుమానపత్రిము, పుష్పగిరి మఠస్థులు వ్రాసియిచ్చిన యొడంబడిక మొదలుగాగల యధికారపత్రిములు సర్వవిధముల దమహక్కులో నుండగనే యవ్వాని నేరికిఁ జూపకయు, జూపించినను బ్రయోజనము నెంతమాత్రమునుగనకయు నైజాంరాష్ట్రపు టడవులలోని యమాయకపు ప్రజల మోసబుచ్చుచుఁ గాలము వెళ్ళించుకొనుట.

౩. పుష్పగిరి మఠమువారు శృంగేరీ శ్రీవిరూపాక్షపీఠమునకు వ్రాసియిచ్చిన యొడంబడికనుఁ జేకొని పుష్పగిరి వారిని గప్పమునకై తకరరుసేయ వారివలనఁ దమదొంగతనములోకమునకు వెల్లడిగాఁగ నద్దాని సమర్థించుకొనలేక నచ్చటచ్చట ద్రవ్యామిషలో భంజన చేసిన పరిమాణంబులు, వ్రాసిన ప్రమాణపత్రికలును.

౪. పుష్పగిరి వారితో వివాదమునకుఁ గడంగి ప్రతిజ్ఞాపత్రమును వ్రాసియిచ్చి యద్దాని నిర్వహించుకొనలేక పోవుటయటుండ వారలనుఁ బ్రతిమాలుకొన యత్నించి పరాభూతులగుట.

౫. తుల్జాపూరు పంఢరాపురము మొదలగు స్థలంబుల పరాభవముఁజెంది దేవళంబుల స్వాధీనము సేసికొనలేకపోవుట.

౬. శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠాధీశ్వరులు తుల్జాపూరు మొదలగు స్థలములకు వ్రాయించి యంపించిన శ్రీముఖములు,

౭. 1912 వ సంగరపు రాజమండ్రిడిస్ట్రిక్టు మునసబుకోర్టు హాసలుదావా నెం 127 రు యొక్క తీర్పు

౮. 1915 సం॥ రమున రాజమండ్రి సబార్డినేటు జడ్జిగారు త్రోసివేసిన అప్పీలు.

౯. 1916 సం॥రమున బెజవాడ విద్వజ్జన మహాజనులు హంపి పీఠమునకుఁ బంపించిన మహజరు.

౧౦. సికందరాబాదు నివాసులగు శివపురపు వీరభద్రపాక యాజి నాగం క్రిష్ణారాయ శర్మగార్లు ప్రకటించిన శ్రీ పీఠసంగ్రహ చారిత్రము,

౧౧. శ్రీ పీఠసంగ్రహ చారిత్రమునుఁ బ్రకటించినందులకై గ్రంథకర్తలపై మానహానికి నభియోగము దెచ్చెదమని బెదరింపుచు నిప్పించిన వకీలు నోటీసుపైని

గ్రంథకర్తలిచ్చిన ప్రత్యుత్తరమునకుఁబుష్కల మౌనభావము (Estoppel)

౧౨. జగద్గురు శ్రీ బోధానంద భారతీ మహాస్వాములవారు నైజాం రాష్ట్రమున సంచారముఁ జేయునప్పుడు గంగ వెఱ్ఱులచే నెత్తిన పరుగులు,

౧౩. జగద్గురు శ్రీ బోధానంద భారతీ మహాస్వాములవారిచేఁ జేయఁబడిన బహిష్కారశాసనమునకు మూకీభావము. (Estoppel)

౧౪. జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ మహంతాచార్య స్వాములవారు శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీ పీఠాధిరోహణము సేసినదిమొదలు నేటివఱకును హంపి పీఠముపైఁ జేసినయధిక్షేపములకు హంపిసన్యాసి దాల్చిన నమ్రభావము. (Estoppel)

ఇట్లుఁ బలువిధములగు కారణములచేఁ బ్రకృతమున నైజాము రాష్ట్రమున నట్టహాసముతోఁ జరింపుచున్న హంపి విరూపాక్ష పీఠమను నది పీఠాభాసమగు కృత్రిమ పీఠముగాని వాస్తవపీఠ మెంతమాత్రమునుఁగాదు. అందుండు సన్యాసులు దొంగసన్యాసులుగాని శ్రుతిస్మృతి సదాచార సాంప్రదాయముచే నలరారు భారతీసాంప్రదాయపు సన్యాసు లెంతమాత్రమునుగారు. ఈ పీఠాభాసమునకు సనదొంగ పీఠమునకు మూలపురుషుఁడు క్రీ. శ. 1792ప్రాంతమున విరూపాక్షక్షేత్రమున నుద్దండ భారతులు లేని కాలమున సనుద్దండ భారతులయొక్క గురువులు శ్రీవిద్యారణ్య భారతులు సిద్ధిపొందిన పిదప నచ్చట చేరి యుండిన శావదగ్ధ బ్రాహ్మణాధములచే సన్యాసివేషము వేయింపఁబడిన ఘోటకబ్రహ్మచారి. అట్టి దొంగ సన్యాసికి నభినవశంకర భారతియను నామ మిడిరి. ఉద్దండ భారతులా సన్యాసిని వెడలగొట్టి పీష్వా రఘోబా బాజీరావుగారి మనవిపై తెలాంగానాయందు పీఠప్రయుక్తాధికారములేకుండ బిచ్చమెత్తుకొని జీవింపననుజ్ఞ నిచ్చిరి. ఆదొంగ సన్యాసిని తలనెత్తిన బ్రాహ్మణాధములు ఆదొంగ సన్యాసికి ననంతరము మఱియొక దొంగసన్యాసిని తదనంతరము మఱియొకని నిట్లు క్రమక్రమముగ నొక కృత్రిమభారతీ పరంపరనుఁ బెంచుచు నేటివఱకు నొక పీఠాభాసమును నైజాంరాష్ట్రపుటడవులలో నభివృద్ధి సేయుచున్నారలు ఇట్టి దొంగ పీఠమున జరుగుచుండెడి దుర్న్యయము లడవులలో దాగి యుండుటచే సర్వజన విదితములు గాక పోవుట యటుండ దూరపు కొండలు నునుపనులోకోక్తి వన్నె మీరనీ దొంగ పీఠమును పీఠమని జనులు పరిగణించుట తటస్థమై పెక్కులు ధర్మవిప్లవ కారణములకు నీ దొంగపీఠము నిలయమగు చున్నయది. జగద్గురు శ్రీ బోధానంద భారతీ మహా

స్వాములవారు శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీపీఠము నధిష్ఠించియున్న కాలమున నీహంపి పీఠముననుండిన సచ్చిదానందాభినవోద్దండ విద్యారణ్య భారతియను దొంగ సన్యాసి పకోడీస్వామిని కనకదండిస్వామిని లేవనెత్తి ధర్మవిప్లవము గావింపదలచె, అట్టి ధర్మవిప్లవమును సహింపఁజాలక నాపరమేశ్వరి హంపి పీఠపుగృత్రిమస్థితిని శ్రీ పీఠపుటతిశయమును లోకమునకు వెల్లడి జేయునభియోగముల దెప్పించెనాయనునటుల నభియోగములన్నియును శ్రీ పీఠపుటభ్యుచ్ఛ్రయమునకుఁ గారణములయ్యె. ఇది యిట్లుండ పైనుదహరింపఁబడిన సచ్చిదానందాభినవోద్దండ విద్యారణ్యభారతియనుదొంగసన్యాసి 1924 వ సం॥ రం ఆగష్టు నెలలో గాలధర్మము నొందుచు దనకు సోదరుడును దివానుగా నటింపుచుండిన పామిడి లక్ష్మీనరసప్పయను నాతని కుమారుడగు చిన సుబ్బప్పయను పండ్రెండు సంవత్సరముల వయస్సుగల బాలునకప్పటి కప్పుడు సన్యాసముఁ జేయించి వెంటనే తలగొరిగించి జందెము ద్రెంపించి కాషాయాంబరముల గట్టించి హంపి పీఠమున నిలపి కాలధర్మము నొందెనట, ఇదియంతయు మూడురోజులలో ముగిసెనట. ఇట్టి పిల్ల సన్యాసి వేషధారుడగు దొంగ సన్యాసి యితః పూర్వపు హంపి సన్యాసుల మర్యాదను లోకమునకు వెల్లడిచేయుచు నైజాంరాష్ట్రమున శాపదగ్ధ బ్రాహ్మణాధములచే సింగపుతోలు గప్పబడిన గాడిదవలె త్రిప్పబడుచు నచ్చటి బ్రాహ్మణాధముల జీవికకుపచరింపుచున్నాడు, ఇయ్యాదిహంపి పీఠపుతత్త్వము ఈ హంపి పీఠపు పిల్ల సన్యాసి శ్రుతిస్మృతి సదాచారసిద్ధమగు భారతి యెంతమాత్రము గాక దొంగ సన్యాసియని బుధులు గుర్తెరింగి వ్యవహరింపవలయును, ఇతి నారాయణ స్మృతిః

శృంగగిరి పీఠము.

శ్రీవిద్యాశంకర విద్యారణ్యులవారు శాంకరశకము 1840 (క్రీ. శ. 1331)వ వత్సరమున శృంగగిరిపీఠము నధిష్ఠించిరనియుఁ బిమ్మట 1845 (క్రీ. శ. 1336) వ వత్సరమున శ్రీవిద్యానగరమును శ్రీపీఠరాజమునుఁ బ్రతిష్ఠించి తాము శ్రీవిద్యానగరముననివసించియుండుటచేఁ దమశిష్యులగుఁ జంద్రశేఖరభారతుల శృంగగిరి పీఠమునం దమకుఁ బ్రతినిధిగ నియమించిరనియు నిదివఱకు నుదహరింపఁబడియె. దానంజేసి

శృంగగిరి యొక్కయుపపీఠముగా బరగుటయు నచ్చటగూడ భారతీసాంప్రదాయ మభివృద్ధిసెందుటకుగూడ నవకాశముండుటంజేసి యచ్చటి భారతీసాంప్రదాయపు పరిస్థితుల నొకింత నిరూపించుచున్నారము. విద్యారణ్యులవారిచేఁ బ్రతినిధిగ నియమింపఁబడినఁ జంద్రశేఖర భారతులు శా॥ శకము 1898 (క్రీ. వె. 1389 వత్సరమున సిద్ధినొందెను. అప్పటికి విరూపాక్షపీఠమున నున్న శ్రీవిద్యానగరమున నృసింహభారతుల ఖండపీఠాధిపత్యమునుఁ జేయుచుండెను. చంద్రశేఖర భారతులు సిద్ధిపొందినపిదప 17 సంవత్సరములు ప్రతినిధి శృంగగిరియందున్నట్లు దెలియరాదు. పిమ్మట నృశింహభారతులు విరూపాక్షమున సురేంద్రభారతుల నుభయ పీఠాధ్యక్షులుగను, పురుషోత్తమ భారతులను శృంగగిరి యందుఁ బ్రతినిధిగను శాం॥ శ॥ 1917 (క్రీ. వె. 1408) వత్సరమున నియమించియు పరపతిజెందెను. ఇతఃపరము విరూపాక్షపీఠమున సురేంద్రభారతుల పరంపర శృంగేరీ శ్రీవిరూపాక్ష జగద్గురు పరంపరగను, పురుషోత్తమ భారతుల పరంపర శృంగగిరియందు ప్రతినిధి పరంపరగను నభివృద్ధి నొందుచున్నటులఁ గొంతవరకు నూహింపవచ్చును. ఇంతియకాదు. విరూపాక్షమునుండి శృంగగిరికి ప్రతినిధులఁ బంపుచుండినటులఁ బెక్కులు నిదర్శనములు గానవచ్చెడిని. ఇట్లువచ్చుచుండ విరూపాక్షపీఠస్థులు సుమారు నూటయేబది వత్సరములకుఁ బూర్వము శృంగగిరికి నియమిత దేశమున సంచారముచేయుచు పీఠపరిపాలనము సేసికొనునటుల నధికారము నొసంగిరి. నాటంగోలె శృంగగిరి పీఠమత్యద్భుతమగు వికారములకు లోనై క్రమక్రమముగ నేటికి భారతీసాంప్రదాయ శూన్యమై హంపిపీఠమునకు బోలె నొక కృత్రిమ భారతితో నలంకరింపఁబడి యున్నదని వ్రాయుటకు నెంతయు విచారము గలుగుచున్నయది. క్రీ. వె. 1868 సం॥ రమున నొక తొమ్మిది వత్సరముల బాలుడుపనయనము సేయఁబడిన కొలదిదినములలోనే సన్న్యాసమిప్పింపఁ బడినప్పటికిని సన్న్యాసము నిప్పించిన స్వాములవారు స్వస్థతఁ జెందుటంజేసి యాబాల సన్న్యాసి క్రీ. వె. 1879 వ వత్సరమున పీఠమునకు నభిషిక్తము సేయఁబడెను. ఈతనిపేరు సచ్చిదానంద శివాభినవనృసింహభారతులు. ఈతను క్రీ. వె. 1912 వ వత్సరమునఁ జైత్రమాసమున గాలధర్మము నొందెను. వీరుగాలధర్మము నొందువఱకు వీరికడను నెవ్వరును శిష్యులులేరు. పిమ్మట నచ్చటనుండు బ్రాహ్మణులు సుమారు 19 వత్సరముల ప్రాయముగల మురికినాటి యజుర్వేద బ్రహ్మచారి నొకనిదెచ్చి సన్న్యాస

మిప్పించి సన్న్యాస ప్రయుక్తోపదేశము మొదలుగాగల సాంప్రదాయ సంస్కారములు లేకుండగనే చంద్రశేఖర భారతియను నామాలాకృతుని జేసి శృంగేరీ పీఠము నధిష్ఠింపఁ జేసిరి. ఈసాంప్రదాయ రహితుడగు కృత్రిమభారతి నేడు శృంగగిరి పీఠమునఁ దెలియవచ్చుచున్నాడు.

ఇఁక నీపీఠమునందలి విశేషవిషయము లొకింత సంక్షేపంబుగఁ బ్రదర్శింపఁ బడుచున్నవి.

విరూపాక్ష పీఠాధీశ్వరులచే శృంగగిరిపీఠమునకు దేశవిభాగము సేయఁబడు వరకును శృంగగిరియందలి భారతులు విరూపాక్ష పీఠాధీశ్వరులకుఁ బ్రతినిధులుగనే వ్యవహరింపుచుండిరి. పిమ్మట శృంగగిరియందలి పరిస్థితులు పుష్కలముగ మారినవి. పీఠమునకు భారతీసాంప్రదాయపు పరమహంస పరివ్రాజకులకుమారుగ గొందరు శాపదగ్ధబ్రాహ్మణులు సర్వాధికారులైరి. దానం జేసి యచ్చట భారతీ సాంప్రదాయము సర్వవిధముల దుడిచి వేయబడినది. అట్టి దుర్మార్గములు విబుధలోకమున కెట్టులభాసింపుచున్నను వానితత్త్వ మాబ్రాహ్మణాధములచే గప్పివేయబడినది. అద్దానియొక్క పర్యవసానమే ప్రకృతము శృంగగిరిపీఠమునఁ దెలియవచ్చెడి చంద్రశేఖరభారతియొక్క కృత్రిమభారతీత్వము. ఈతడు కృత్రిమభారతియని యుల్లోకవిదిత మేకద! ఇంతియ కాదు. శృంగగిరిపీఠాధిపత్యమున కధికారిగ మురికినాటి యజుర్వేదశాఖీయ బ్రహ్మచారివ్యక్తి వేరొక రెంతమాత్రము నధికారులుగారట. అట్టిమురికినాటి బ్రహ్మచారికితరుణమును బట్టి ముండనము సేయించి జందెమును ద్రెంపించి కాషాయాంబరములగట్టించి దండధరుని జేసి నంతమాత్రముననె శృంగగిరిపీఠమున భారతీసాంప్రదాయపు సన్న్యాసియగుటయే కాక నఖిలభారతభూమికిని నద్వైతమతప్రవర్తకాచార్యుడగు జగద్గురువగునట. ఇట్లు జగద్గురువులుగ బ్రకటింపఁబడు పరివ్రాజకప్రభువులు ఆయాయిమఠములందలి సర్వాధికారులగు బ్రాహ్మణాధముల చేతులలోకీలుబొమ్మలట్లు జరింపుచుండుటదక్క వేరొకవిధమునఁ బరగకునికి భారతీయు లెంతవిచారము నొందవలయునో భగవంతుడెరుంగుగాక! ఉదుంబరఫలోపమంబుగ భాసింపు శృంగగిరిపరిస్థితుల నచ్చటి సర్వాధికారులు గప్పిపుచ్చి లోకమును వంచింపుచున్నారలు. శృంగగిరిపీఠము భారతీసాంప్రదాయశూన్యమైనదని వేర జెప్పనక్కఱలేదు. వేయేల శృంగగిరియందునే సాంప్రదాయపు సన్న్యాసి తెలియరాకుండుట యటుండ సింగపుతోలు గప్పిన గాడిదవలె నొప్పు

కృత్రిమభారతి యొక్కడుమాత్రము దెలియవచ్చుచున్నాడు.

ప్రాజ్ఞు లిట్టి ధర్మవిప్లవమునుండి వైదికధర్మమునుగాపాడ చక్కనియత్నములు సేయకపోయినచో వైదికధర్మ మచిరకాలములో నడుగంటుననుటకు సందియము లేదు. కావున ప్రాజ్ఞులీశృంగగిరిపీఠమున శ్రుతిస్మృతి సదాచారసిద్ధమగు భారతీసాంప్రదాయమును నెలకొలుపుదురుగాక! ఇయ్యది శృంగగిరిపీఠపు భారతీ సాంప్రదాయపు ప్రస్తావము. ఇతి నారాయణస్మృతిః

పుష్పగిరి మఠము.

పుష్పగిరి మఠము మొట్ట మొదటినుండియు శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీ పీఠమునకుఁగప్పమునుఁ జెల్లించుచుండిన మఠమని యిదివఱకుఁజెప్పంబడియె. అక్కడకు నప్పటప్పట విరూపాక్షాధీశ్వరులచే సన్యాసులు నియమింపఁబడి పంపించఁబడుచుండెడి వారలు. క్రీ వె. 1565 వ సం॥రమున విరూపాక్షమునకుఁగల్గిన దుర్దశచే 1566 నుండి యొక ప్రత్యేకమఠముగ వ్యవస్థచేయఁబడి నిర్ణీతస్థలములందు సంచారముచేయుచు నిర్ణీతమగు గప్పము గట్టినట్లు శ్రీపీఠాధీశ్వరులచే యేర్పాటు చేయఁబడెను. నాటంగోలె పుష్పగిరి మఠముగూడ భారతీ సాంప్రదాయమునకు బ్రత్యేకపు నిలయమై క్రమక్రమముగా క్రీ వె. 1800 సంవత్సరమునకు శృంగగిరి పీఠమట్లు మురికినాటి శాఖకుఁ జెందిన శాపదగ్ధ బ్రాహ్మణాధములఁబాల్పడినది. విరూపాక్షపీఠతాధీశ్వరులగు నుద్దండభారతుల యనంతరము శ్రీ పీఠపు పత్రములు విరూపాక్షశాస్త్రిచే నపహరింపఁబడుటచేతనుఁ బిమ్మట శ్రీ పీఠాధీశ్వరులకు పుష్పగిరిమఠపు వ్యవహారము దెలియకుండుటచేతనుఁదెలిసినను వ్యవహరించుటకుఁ దగునాధారములు లేకపోవుటచేతను అట్టి తరుణమును గన్పెట్టి పుష్పగిరి మఠమును శాపదగ్ధ బ్రాహ్మణాధములు పుష్కలముగ నాక్రమించుకొని దుర్మార్గములకు గడంగిరి. విరూపాక్షశాస్త్రిచే దొంగిలింపఁబడిన పత్రములఁజేకొనిన హంపి పీఠపు బ్రాహ్మణాధములు పుష్పగిరిని కప్పముగట్టమని వేధింప వారలను పుష్పగిరి వారనర్హులుగ బ్రకటింపుచు వచ్చిరిగాని తమ గురుపీఠమునందు శ్రద్ధాభక్తులఁ గల్గియుండుటకు మారుగ గురుద్రోహులుగఁబరిణమించిరి. వీరలుఁగూడ శృంగగిరి బ్రాహ్మణాధములట్లు పుష్పగిరి మఠమునకు మురికి

నాటి యజుర్వేదీయ బాల బ్రహ్మచారియే యధిపతిగ నుండవలయునను సిద్ధాంతము
నకు దిగిరి. వాస్తవముచేఁ బుష్పగిరి నాక్రమించుకొనినవారలు సర్వవిధముల శృంగ
గిరి నాక్రమించుకొనినవారలకు సమానులును సోదరులునని యుల్లోకము లెరింగిన
విషయమే. దానంజేసి వీరలుభయులునుఁ బీఠములఁ బ్రధానముగఁ జేసికొని కలహించు
వాడుకయునుఁ గలదు. వారలలో వారికి శత్రుత్వమిత్రత్వము లెట్టు లుండినను భారతీ
సాంప్రదాయమునకును వైదిక ధర్మమునకును శృంగగిరి పుష్పగిరి పీఠములవారలు
సర్వవిధముల శత్రువులుగను వంచకులుగనుఁ బరిణమించిరి. ఇట్లే మురికినాటి బాలబ్రహ్మ
చారినియమ మప్రతిహతముగ 1922 వ సం॥రము మేయి 7 వ తేదీవరకు పుష్పగిరి
మఠమున నడచినది. కాని యిచ్చటనొక యద్భుతము జరిగినది. క్రీ వె 1906, 7
ప్రాంతమున పుష్పగిరి పీఠమున నొక మురికినాటి బాల బ్రహ్మచారి సుమారు స
ప్రెండు సం॥రముల ప్రాయమువాడు సన్న్యాసివేషము వేయింపఁబడి విద్యాశంకర భారతుల
నుపేరఁ గూర్చుండ బెట్టబడెను. ఆతనికి పల్లురాళ్ళపల్లి కాపురస్థులగు చప్పల్లి పెదవెంకటసు
బ్బయ్య చినవెంకటసుబ్బయ్యనువారలు సర్వాధికారులుగ వ్యవహరించుచుండెడివారలు.
ఈ పిల్లసన్న్యాసితోఁ బాటుగ దాగిడివిల్లి కాపురస్థుడగు బోయలగుంట సుబ్బనరసయ్య
యనునాతడు పీఠముకడ నొకయుద్యోగిగా జేరెను. ఈ సుబ్బనరసయ్య పీఠము
నతి నైపుణ్యముతో నడపుటను జూచి సర్వాధికారుల లసతఁ జెంది యాత
నధర్మాధిగారిగా నియమించి యింటియందు సుఖంబున నిద్రింపనారంభించిరి. ఎట్టి
పరిస్థితులు ప్రసరించెనో భగవంతుడెరుగుగాక! విద్యాశంకర భారతులను మురికి
నాటి సన్న్యాసి 1922వ సం॥రము మేయి 6వ తేది శనివారము రాత్రి 72 బాకుపోటులు
పొడువఁబడి ఘోరహత్య గావింపఁబడి కాలధర్మము నొందెను. పల్లురాళ్ళపల్లివారి
నియమము ననుసరించి మురికినాటి బ్రహ్మచారియే సన్న్యాసిగఁ జేయఁబడినచో
సుబ్బనరసయ్య యధర్మాధికారిగనే యుండవలసివచ్చునో లేక మానుకొనవలసి
వచ్చునో దైవమెరుగును. అట్టితరుణమున నీసుబ్బనరసయ్య ఆదివారమునాడు ఉద
యము తొమ్మిదిగంటలకు నొక వెల్నాటిఘోటక బ్రహ్మచారికి ముండనము సేయించి
జందెము త్రెంపించి కాషాయముగట్టించి పోలీసు ఉద్యోగస్థులు వచ్చువరకు నచ్చట
గూర్చుండబెట్టెను. ఈ బ్రహ్మచారి గింజుపల్లి చక్రయ్యయను వాడు పుష్పగిరిపీఠముకడ
వంటలవండువాడును. ఈతనికి సుబ్బనరసయ్యచే నృసింహభారతియను నామకరణము

గూడఁ జేయఁబడి వ్యవహారమునుఁ గనుచున్నది. నాటంగోలె నేటివఱకును సుబ్బనరసయ్య సర్వాధికారిగ వ్యవహరింపుచు నీసన్యాసిని గంగిరెద్దువలె దేశములందు ద్రిప్పుచుఁ జమత్కృతుల సలుపుచున్నవాడు. పుష్పగిరి మఠమిట్టి దుస్థితిలో నుండుటనుఁజూచి శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠాధీశ్వరులగు జగద్గురు శ్రీకల్యాణానందభారతీమాంతాచార్య స్వాములవారు అచటి దుర్మార్గముల సౌమ్యముగ వారింప యత్నింప నయ్యది విఫలమయ్యె దానంజేసి పుష్పగిరిసొత్తుల నాక్రమించుకొని నిజేచ్ఛ జరించుచున్న దుర్మార్గుల నార్గురను 1—9—24 తేదీని బహిష్కరింపుచు బహిష్కార శాసనమునుఁ జాతుర్వర్ణ్య శిష్యబృందములకు నంపించి యున్నారలు. ఇట్టి దుస్థితిని దొలగించి పుష్పగిరి మఠమును సన్మార్గముననుంచ శ్రుతిస్మృతి సదాచారబద్ధులు సర్వవిధముల యత్నింపుదురుగాక! ఇయ్యది పుష్పగిరి మఠమునందలి భారతీ సాంప్రదాయ ప్రస్తావము. ఇతి నారాయణ స్మృతిః

—: ఆమని మఠము :—

మైసూరు రాష్ట్రమున కోలారు జిల్లాలో ఆమని మఠమొకటి యున్నదట. అందలి పరిస్థితులంతగా లోకమునకుఁ దెలియరావుగాని యొక విషయము సుప్రసిద్ధము అమని మఠస్థులగు విద్యాశంకర భారతులను నాతడు మైసూరు రాష్ట్రమును విడచి సంచారము సేయుచు గ్రమక్రమంబుగ నైజాము రాష్ట్రము ప్రవేశించి యందు మానుకోట (మహబూబాద్) యను గ్రామమున 1925 వ సం॥రము ఏప్రిల్ 11 వ తేదీని నిరాధారముగగాల ధర్మము నొందెను. వారికి సన్యాసి శిష్యులెవ్వరు లేకపోవుటచే వారిసొత్తు నైజామువారిచే జాగ్రత్త పెట్టబడి మైసూరువారికి వప్పగింత పెట్టబడినది, ఈ నడుమ మైసూరు ముజ్రాయిడిపార్టుమెంటువారిచే నొక వెల్నాటి బ్రహ్మచారి సన్యాస మిప్పింపఁబడి యుపదేశరహితముగ పీఠాధిపతిగఁ జేయబడినట్లుఁ దెలియవచ్చినది ఇట్టి యేర్పాటు ఈ 1927 వ సంవత్సరము నందాశ్వయుజమాన ప్రాంతమున జరిగినట్లు విన వచ్చెడిని

—: కూడలి మఠము :—

మైసూరు రాష్ట్రమున కూడలి మఠమనునది యొకటి భారతీ సాంప్రదాయము నకు నిలయముగా వినవచ్చెడిని అయ్యదిగూడ స్వరూపస్వభావములకు పైనుదహ

రింపబడిన శృంగగిరి మొదలగు పీఠములకు సమానమగు మర్యాదలతోఁదుల దూఁగుచునే యున్నట్లు దెలియవచ్చుటచే నద్దాని గూర్చి ప్రత్యేకముగ వర్ణింప నవసరములేదు.

—:శివగంగమఠము:—

ఆమని, కూడలి పీఠమర్యాదలతోఁ దులదుదూఁగు శివగంగ మఠమొకటి కూడగలదట ఇయ్యది కూడ పైమఠములట్లు కృత్రిమ భారతులకు నిలయమని వేరఁ జెప్ప నక్కరలేదు

☞ ఆమని, కూడలి, శివగంగమఠములు శృంగగిరియొక్క దుర్నయము వలన బయలు వెడలినట్లు దెలియవచ్చెడిని వీటియొక్క నామరూపములంతగా లోకమునకు దెలియరావు వలనన నియ్యవి యించుమించుగా మూటయేబది సంవత్సరముల లోపున శౌపదగ్ధబ్రాహ్మణులచే లేవనెత్తబడిన కృత్రిమ పీఠములుగాని యధికార పీఠములుగావు ఈపీఠము లందలి భారతులు కృత్రిమ భారతులుగాని శ్రుతిస్మృతిసదాచారసిద్ధమగు భారతీ సాంప్రదాయమువార లెంత మాత్రమునుగారు.

—:సారాంశము:—

శృంగగిరి పుష్పగిరి మఠముల నాక్రమించుకొనిన శౌపదగ్ధబ్రాహ్మణులునుఁ దత్తుల్యులగు శౌపదగ్ధ బ్రాహ్మణులునుఁ బ్రసరించినంతకు భారతీసాంప్రదాయము సర్వవిధముల నంతరించి కృత్రిమ భారతులు బయలువెడలుచున్నారని నిస్సందియముగఁ జెప్పనగును. వీరలనుజూచి యింకనుఁ గ్రొత్త భారతులునుఁ గ్రొత్తపీఠములును కుక్కగొడుగులట్లు బయలుదేరుచున్నవి. బయలుదేరనున్నవి. ఇట్టిపరిస్థితులందు గొప్పవిశేష మొక్కటిమాత్రము గలదు. పై శౌపదగ్ధబ్రాహ్మణాధముల దృష్టి ప్రసారముత్తర సర్కారులందు మాత్రము నేటివరకు బ్రసరించలేదు. బ్రసరించినను బ్రయోజనమును గనలేదు. దానంజేసి యుద్దండభారతులు దత్తమండలమునుండి యాస విరూపాక్షమునుండి వెలువడి యుత్తరసర్కారులందు మచిలీబందరున సిద్ధిపొందినది మొదలు శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠముత్తర సర్కారులలోన దైవవశమునఁ జిక్కియుండుటంజేసి నేటివఱకును శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠమునందు మాత్రము స్రులి

స్మృతి సదాచారసిద్ధమగు భారతీసాంప్రదాయము సకలమర్యాదలతో నలరారుచుఁ బ్రకృతమున శ్రీవిద్యాశంకర పదమూవేశ ప్రకాశిత జగద్గురు శ్రీకల్యాణానంద భారతీ మహాంతాచార్యస్వాములవారియందుమూర్తీభవించియున్నదని ప్రకటించుటకు నెంతయు బరమానందము బొందుచున్నారము, ఇదియును దైవచిత్రమే! కావున భారతీయు లెల్లరునుఁ బరమానందమునఁ బ్రయోజనమునుఁ గనియెదరుగాక!

" ఉత్తిష్ఠత ! జాగ్రత ! ప్రాప్యవరాన్నిబోధత॥ "

ఇతి నారాయణ స్మృతిః॥

జగద్గురు శ్రీకల్యాణానంద భారతీ
మహాంతాచార్యస్వాములు

శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీ పీఠాధీశ్వరుల బిరుదావళీ:—

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య పదవాక్యప్రమాణ పారావార పారీణయమని యమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధారణాధ్యాన సమాధ్యష్టాంగ యోగానుష్ఠాన నిష్ఠాగరిష్ఠ తపశ్చక్రవర్త్యనాద్యవిచ్ఛిన్న గురుపరంపరా ప్రాప్తసాంప్రదాయిక షడ్దర్శన స్థాపనాచార్య వ్యాఖ్యాన సింహాసనాధీశ్వర సకలవేదార్థ ప్రకాశక సాంఖ్యత్రయీ ప్రతిపాదక సకలనిగామాగమ సారహృదయ వైదికమార్గ ప్రవర్తక సర్వతంత్ర స్వతంత్ర విద్యానగరాది మహారాజధానీ కర్నాటకసింహాసన ప్రతిష్ఠాపనాచార్య తుంగభద్రాతీరవాస ఋష్య శృంగగిరి పురవరాధీశ్వర శ్రీవిరూపాక్షాధీశ్వర శ్రీమదాచార్యాన్వయ పరివృఢ శ్రీమద్రాజాధిరాజమహారాజ గురు భూమండలాచార్యాద్యన్వర్థ సకలబిరుదావళీ విరాజమాన శ్రీవిద్యాశంకరపదమూవేశ ప్రకాశిత శృంగగిరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠాధీశ్వర భారతీసంప్రదాయ సార్వభౌమ జగద్గురు శ్రీబోధానంద భారతీమహాంతాచార్య మహాస్వామి కరకమల సంజాత జగద్గురు శ్రీకల్యాణానంద భారతీమహాంతాచార్య స్వాములవారు.